1336. శత్రువు: అభిఘాతకుడు, అభి ఘాతి, అభియాతి, అమిత్రుడు, అరాతి, అరి, అసహనుడు, అహితుడు, ఋతి, ఎదిరి, ఎదిరివాడు, ఒంటనివాడు, ఒప్పు(వ్వ)నివాడు, కంటకుడు, కంటు, కల్లోలుడు, కానివాడు, కేతువు, గళగ్రాహి, గొంగ, గొట్టు, తొల గుబావ, దస్యుడు, దాయ, దుర్మిత్రుడు, ద్రుహుడు, ద్విషత్తు, ద్విషుడు, ద్వేషణుడు, ద్వేషి, ద్వేష్ట, ద్వేష్యుడు, నిరనురోధుడు, పగ(వ)తుడు, పగదాయ, పగదారి, పగఱ, పగవాడు, పరిపంథకుడు, పరిపంథి, పరిపం థుడు, పరుడు, పర్యవస్థాత, పారక్యుడు, పెఱ, ప్రతికంచుకుడు, ప్రతికర్త, ప్రతికూ లుడు, ప్రతిఘుడు, ప్రతిద్వంద్వి, ప్రతిపక్షి ప్రతిపక్షుడు, ప్రతిబలుడు, ప్రతిబాధి, ప్రతిభ టుడు, ప్రతిమల్లుడు, ప్రతియోగి, ప్రతివాది, ప్రతిసవ్యుడు, ప్రతీపుడు, ప్రత్యనీకుడు, ప్రత్య మిత్రుడు, ప్రత్యర్థకుడు, ప్రత్యర్థి, ప్రత్యవస్థాత, ప్రత్యవస్థానుడు, ప్రద్విషుడు, ప్లవుడు, బరి, మండ్రాటకాడు, మచ్చరి, మచ్చరీడు, మార్తుడు, మాఱుతడు, యాతవ్యుడు, రిపువు, వారకి,

విద్విషుడు, విద్వేషణుడు, విద్వేషి, విపక్షుడు, విమతుడు, విరోధి, వృత్రుడు, వెట్టము, వైరి, శాత్రవుడు, సపత్నుడు, సాపత్న్యుడు, సూడు, సూడుకాడు, స్పృణి, స్పర్థి, హిండీరుడు, హింసకుడు.

1337. **అభిమానము:** అభిమతి, ఆత్మగౌరవము, ఇష్టము, దండము, ప్రీతి, మమత్వము.

1338. **అభిమాని:** ఆత్మాభిమాని, సుభగమన్యుడు, స్వాభిమాని.

1339. **దురభిమానము:** రజ్జు.

1340. **అహంకారము:** అస్మిత, అహంకృతి, అహంత, అహంత్వము, అహంభావము, అహమహమిక, అహమిక, ఆవేశము, ఉద్ధతి, పొగ(వ)రు, బీరము, హంకారము.

1341. **మదము:** అంగజము, అమి, అమిక, అము, ఉక్కటు, ఉక్కు, కావర(ల)ము, క్రొవ్వు, గుజ్జు, గబ్బు, చుప్పరము, నమురు, దిమ్ము, పించము, పీచము, పోతరము, పోసరము, మదురువు, మస్తు, మాదము, మేలు, హోమిక.

1342. **మదించు (అ.క్రి):** అముకవియు, కావరించు, క్రొవ్వు, క్రొవ్వుగొను, క్రొవ్వెక్కు, గజ్జురేగు, తేలగిలబడు, నీరుపోయు, పులియు, పొగరెక్కు, పోతరించు, పోసరించు, బిరుదెక్కు, మత్తగిల్లు, మత్తాగొను, మదముమీఱు, మదమెత్తు, మసరిడు, మసరుకొను.

1343. **పొగరు:** ఉదుటు, గోవతనము.

1344. **మిడిసిపాటు:** గంతు, త్రుళ్ళు, మిట్టిపాటు, మిడిమేలము, రంతు.

1345. **మిడిసిపడు (అ.క్రి):** అడిచిపడు, ఆదర్పించు, కొట్టుమిట్టుపడు, త్రుళ్ళిపడు, త్రుళ్లు.

1346. **ఎగిసిపడు (అ.క్రి):** ఎగిరిపడు, క్రేళ్ళుదాటు, క్రేళ్ళుసను, చిటిలిపడు, త్రుళ్ళిపడు, త్రుళ్ళియాడు, త్రుళ్లు, దుసరులువాఱు, మిటిమిటిపడు, మిట్టిపడు, మిట్టిమిట్టిపడు, మిడిసిపడు.

1347. **నిక్కు (అ.క్రి):** మిటారించు, వీగారు, వీగు.

1348. **స్వార్థపరుడు:** స్వకర్మి, స్వకామి.

1349. **గర్వము:** అంతర్మదము, ఆదటు, అవలేపనము, అవశ్యాయము, అవస్తంభము, అసము, అహంకారము, అహంభావము, అహము, అమి, అమిక, అము, ఉత్సేకము, ఉదుటు(రు), ఉద్ధతి, ఉద్ధృతి, ఉద్వృత్తి, ఉబ్బు, ఎగపు, ఎమ్మె, ఏతు, ఏపు, ఔద్ధత్యము, కండకావరము, కచ్చు, కావరము, క్రొవ్వు, క్షేపము, ఖరువు, గండము, గండు, గంధము, గజ్జు, గబ్బు, గరువము, గీటు, గీర, గీర్వాణము, గోము, టంకము, టెక్కు, డంబు, తిమురు, తేకువ, త్రుక్కు, త్రుళ్ళింత, త్రుళ్ళు, దండము, దర్పము, దాడి, దిమాకు, దుందుడుకు, దుడుకు, ధ్వజము, నాసీరము, నెగపు, పగటుదనము, పర్వరీణము, పించము, పీచము, పెల్లు, పొంకము, పొంగు, పొగరు, పోతరము, ప్రల్లదనము, ప్రౌఢి, బింకము, బిగువు, బిట్టు, బిరుసు, బిఱ్ఱు, బీరము, బెట్టిదము, మందెమేలము, మదము, మల్లరము, మసరు, మిటారము, మిడి, మిడిసిపాటు, ముఱి, మురువు ముఱికము, మెండు, మెకమెకపాటు, మొక్కలము, ఱాగతనము, విచలనము, వీక(కు), శౌటీర్యము, సంక్షోభము, సంరంభము, సమున్నతి, సము, స్మయము, హోమిక, హోసము, హృష్టి, హొసు.

1350. **గర్వించు (అ.క్రి):** అహంక(కా)రించు, అహమించు, ఉద్ధతినొందు, ఎగసిపడు, గరివించు, గర్వపడు, త్రుళ్ళు, దర్పించు, నిక్కు, నిలుగు, నీలుగు, నెగడు, పులియు, పొగరెక్కు, పొదలు, పోతరమెత్తు, బింకమెక్కు, మదమెత్తు, మదించు, ముఱియు, మెకమెకపడు, విక్కు, విగుర్వించు, విఱుగబడు, విఱ్ఱవీగు, వెన్నెక్కు, హంకరించు.

1351. **గర్వి:** ఉద్గ్రీవుడు, ఉద్ధతుడు, ఉన్నదుడు, ఉలిపిక(గొ)ట్టెపితరి, కావలుడు, గజ్జులాడు, గద్దఱి, గబ్బి, గర్వితుడు, గర్విష్ఠుడు, టెక్కులాడు, తెక్కులకాడు, త్రుళ్ళుపోతు, దిట్టడు, దుర్విదగ్ధుడు, పులసరి, పొగరుబోతు, పోతరీడు, బిరుసు, బెట్టిదుడు, మిడికాడు, ముఱికాడు, విచలుడు, శౌండీరుడు, సౌటీరుడు, శ్రియంమన్యుడు, సమున్నద్ధుడు, సుమాళి.

1352. **బాధ:** అంతర్జ్వలనము, అంతర్వేగము, అపమర్దము, అలజడి, అవస్థ, అద,

ఆదీనవము, ఆపసోపాలు, ఆభీలము, ఆరా(ర)టము, ఆర్తి(రితి), ఆస్రవము, ఇడుగడ, ఈంద్రము, ఉపతాపము, ఉపద్రవము, ఎరివు, ఏర్పు, ఒత్తు, ఒఱపు, కక్కసము, కఱకటి, కారిసము, కారాకూరము, కాఱియ, కింక, కిసమస, కుతిల, కుతిలపాటు, కుసిలింత, కుసిలింపు, కృచ్ఛ్రము, కొందలము, క్లిష్టి, క్లేశనము, క్లేశము, క్వాథము, క్షోభ, ఖేదనము, గాసి, గోజు, గోడు, చీదఱ, చుమ్మ, చేడ్పాటు, జడ్డ, తవతవ, తట్టము, తల్లడము, తాపము, తదీపు, తీపు, తుందుడుకు, తుట్టు, తొందర, తొగ, తొడుసు, త్రిక్కు, దవథువు, దునుకు, దూకలి, దొసగు, నలక, నలకువ, నుక్కట, నెగు(వు)లు, నొప్పి, నొవ్వు, నోవి, నోవు, పరదాహము, పాటు, పిమ్మట, పీడ, పెంట, పొక్కడ, పోటు, ప్రమథనము, ప్రసూతిజము, ప్రాణగొడ్డము, బాద, బిరుసు, బెడద, మంద్రాటము, మనస్తాపము, మాలిన్యము, మెరమెర, యాతన, రాయ(యి)డి, రుక్కు, వంత, విక్షోభము, విధానకము, విధానము, వియ(యా)మము, వెత, వెసనము, వేత, వేదన, వ్యథ, వ్యళీకము, శ్వయీచి, సంతాపనము, సంతాపము, సంరుజనము, సటలు, సణుగు, సళుపరింత, సళుపు, సాతి.

1353. బాధపడు (అ.క్రి): అగడుపడు, అటమటించు, అట్టిట్టుపడు, అలుగులపడు, అవస్థ పడు, అవియు, ఉడ్డగుడుచు, ఎరియు, కంటగిల్లు, కక్కసపడు, కటకటపడు, కాఱియపడు, కుందుపడు, కుతిలగొను, కుతిలపడు, కుములు, కుసిలించు, కొట్టాడు, కోడాడు, క్షోభపడు, గాసిపడు, గిలగిలలాడు, చేడ్పడు, తట్టువడు, తత్తఱించు, తపించు, తలకు, తల్లడిల్లు, తహపడు, తికమకలాడు, తిప్పలుపడు, తెరలు, దిగాలుపడు, దిమ్మువట్టు, నలగు, నలుగుడుపడు, నెగులుకొను, నొప్పిపడు, నోయు, పరితప్తించు, పిమ్మటగొను, పిరువీకగు, పుతపుతమను, పురపురమను, పుల్లసిల్లు, పొగయు, పొగు(వు)లు, ప్రేముడించు, బడలు, బడలువడు, బడల్ప(లుప)డు, బెండగిల్లు, బెగడు, మలయు, మాడు, ముసిముట్టు, మెరమెరలాడు, మ్రందు, యాతనపడు, విక్షోభించు, వెగడుపడు, వేగు, వేసరు, సంకటపడు, సందడిపడు, సుడిగొను, సురుగు.

1354. బాధించు (స.క్రి): అంకిలిపెట్టు, అంచు, అఱుము, అల్లాకలబెట్టు, అల్లాగు, అల్రాచు, అల్లటపెట్టు, అవస్థపెట్టు, అరటపఱచు, అరటపెట్టు, అరాటపెట్టు, ఉడ్డాడించు, ఏచు, ఏపు, కక్కసపెట్టు, కక్కసించు, కర్కశపెట్టు, కసుగు, కష్టపెట్టు, కారించు, కాఱియపెట్టు, కుతిలపఱచు, కుతిలపెట్టు, కెరలించు, కొందలపెట్టు, గాసించు, గాసిబెట్టు, చుల్లరవెట్టు, చొఱపుచ్చు, జరిపెట్టు, తల్లడపఱచు, తల్లడపెట్టు, తాగడించు, తికమకలుసేయు, తిప్పలుపె(వె)ట్టు, తూరుపెత్తు, తెరలుచు, తొందరచేయు, తొగలుపెట్టు, నఱుము, నలపు, నలిపెట్టు, నాడు, నొంచు, నొగలించు, నొగుల్చు, నొప్పించు, నొవ్వజేయు, పంచలుపాటించు, పరివేధించు, పఱుచు, పల్లటపెట్టు, పిరివీకులువెట్టు, పిరివీకులుసేయు, పీడించు, పొరిపుచ్చు, బడలచేయు, బడలించు, బడల్చు, బడలుప(వ)ఱుచు, బాధపెట్టు, బారిగొను, బారిసమరు, మట్టు, మడియబెట్టు, మ్రుక్కడు, రచ్చసేయు, లూటిసేయు, వేచు, వేధించు, సంకటపెట్టు, సటలంబెట్టు, సతాయించు, సాధించు, సుడుకొల్పు, హింసించు.

1355. బాధకుడు: కినుకుట్టు, క్లేశకుడు, ఘాతకుడు, చిట్లుకొలది, తాపకారి, నచ్చుకాడు, నచ్చుగొట్టు, నృశంసుడు, నొంచువాడు, పరతాపకుడు, పీడకుడు, ప్రదర్షకుడు, బెడిదకాడు, బొమ్మించువాడు, ముక్కుముల్లు, రాయిడికాడు, వేసరి, శాకుణుడు, హంత, హింసకుడు.

1356. బాధితుడు: ఆర్తుడు, కర్శితుడు, పీడితుడు, మల్లామడి.

1357. అవమానము: అపకర్షము, అపమానము, అభిభూతి, అభిషంగము, అవజ్ఞ, అవమతి, ఎల్లిదము, ఒచ్చ(చ్చె)ము, కొఱత, చులుకదనము, తలవంపు, నాన, నికారము, పరాభవము, పరాభూతి, పరిభవము, పొచ్చెము, బందు, బన్నము, భంగపాటు, భంగము, మొక్కపాటు, రీఢ, హేడము, హేల.

1358. అవమానపడు (అ.క్రి): ఓటవడు, గుల్లపడు, చిన్నబోవు, తలవంచు, తూలిపోవు, బన్పడు, బన్నముపడు, బుచ్చివాఱు, బైసిచెడు, భంగపడు, మొక్కచెడు, మొక్కపడు.

1359. అవమానించు (స.క్రి): అగడు

చేయు, అధఃకరించు, అపచరించు, అవమానపెట్టు, ఉడివుచ్చు, ఎగ్గుచేయు, ఏటుచేయు, కొంచపఱచు, కొంచె(చియ)ముచేయు, కొదువచేయు, క్రిందుపఱచు, గుల్లపఱచు, చిన్నబుచ్చు, చెఱుచు, తూలపుచ్చు, నవ్వుపఱచు, నవ్వులపాలుచేయు, పరాభవించు, పరిభవించు, పఱు(ఱు)చు, పిన్నజేయు, బజీతిసేయు, బన్నపఱచు, బొమ్మకట్టు, బొమ్మలగట్టు, భంగపఱుచు, భంగపెట్టు, భంగించు, ముక్కపఱచు, మూలకొత్తు, మెక్కపఱ(ఱు)చు, మొక్కపుచ్చు, లంకించు, విన్నబుచ్చు.

1360. అవమానితుడు: పరాభూతుడు, పరిభూతుడు, బలిష్ణువు.

1361. పశ్చాత్తాపము: అంబరీషము, అనుతాపము, అనుశయము, అనుశోకము, అనుశోచనము, అన్వాసనము, కాకృత్యము, పరిదేవనము, సంతాపము.

1362. దయ: అక్కటిక, అక్కటికము, అక్కసము, అనుకంప, అనుక్రోశము, అనుకంపనము, అనుగ్రహణము, అనుగ్రహము, అనుద్యానము, అనుషంగము, అభ్యుపపత్తి, అదరణ, ఎక్కటికము, ఎలమి, కటాక్షము, కనికరము, కరుణ, కారుణ్యము, కార్పణ్యము, కృప, కృపణత్వము, ఘృణ, చిత్తము, చేపట్టు, జనత, జాలి, దాక్షిణ్యము, నిబ్బరికము, నెనరు, నెమ్మి, పక్షము, ప్రసాదము ప్రీతి, బయిసి, మన్నన, మొగమాట, శూకము, సంప్రసాదము, సంబెరము, సాకతము, సానుభూతి, సామ్ముఖ్యము, సౌజన్యము, సౌభాగ్యము, సౌహిత్యము, హార్దము, హ్రాణీయ.

1363. దయచూచు (స.క్రి): అనుగ్రహించు, కటాక్షించు, కనికరించు, కరుణించు.కృపసేయు, దయచేయు, దయచూపు నిబ్బరికించు, ప్రసన్నమగు, మన్నించు, మొగమోడు, మోమోడు, సవదరించు.

1364. దయాళువు: అనుకంపకుడు, అభిపన్నుడు, కరుణామయుడు, కారుణికుడు, కృపాళుడు(వు), ఘృణాళువు, దయాకరుడు, దయామయుడు, దయాళువు, సురతుడు.

1365. నిర్దయుడు: అకృపుడు, ధృష్టుడు, నిరనుక్రోశుడు, నిర్ఘృణుడు, నిర్దటుడు, పరుస.

1366. ఉదారము: ఔదార్యము, దయాదాక్షిణ్యము, బలిమి, బారి, వీక, సుహితము, సౌజన్యము, సౌమనసము, సౌమ్యత.

1367. ఆశ్చర్యము: అక్కజము, అచ్చరువు, అచ్చెరియము, అచ్చెరుపా(వా)టు, అచ్చెర్వు(రువ), అద్భుతము, అపూర్వము, అబ్బురపాటు, అబ్బురము, అబ్రము, అరుదు, ఇంగము, చిట్ట, చిట్టలు, చిత్తరము, చిత్రము, చోద్యము, టంకారము, దిగ్భ్రమము, నివ్వెఱ, ప్రాతిహార్యము, వింత, విచిత్రము, విసుమానము, విస్మయము, విస్మితి, వీక్ష్యము, వెఱ, వెఱగు, వ్యళీకము, సొజ్జెము, సోదెము, సోద్యము, స్మయము.

1368. ఆశ్చర్యపడిన వ్యక్తి: విస్మితుడు.

1369. ఆశ్చర్యపడు (అ.క్రి): అక్కజపడు, అచ్చెరుప(వ)డు, అబ్బురపడు, అబ్రపడు, అరుదుపడు. ఉబ్బరపోవు, చోద్యపడు, దిగ్భ్రమచెందు, నివ్వెఱపడు, బమ్మరపడు, బమ్మ(మ్మె)రవోవు, బమ్మరిల్లు, విదిక్కుపడు, విలక్షించు, విస్మయపడు, విస్మయముపడు, వెఱగందు, వెఱగుపడు, వెఱగొందు.

1370. అమాయికత్వము: అవ్యాజము, ఋజుత, గోలతనము, నిక్కవుడు, నిష్కపటము, నిష్కాపట్యము, బేలతనము.

1371. అమాయికుడు: అంబేద, గోల, దమ్మడు, నిష్కపటి, బేల, బేలరి, బోళా, ముగుదుడు, ముగ్ధుడు, ముద్దుడు, మేదకుడు, మొద్దడు, వెట్టిబాగులవాడు.

1372. అమాయికురాలు: గోల, బేల, ముగ్ధ.

1373. ఉద్వేగము: ఉద్వేజనము, త్రసనము, రణరణకము, వ్యాకులచిత్తత.

1374. ఆవేశము: అదటు, అసము, ఉద్రేకము, ఒడికారము, పెల్లు, మసరు, సివము, సురాళము.

1375. సౌమ్యము: తిన్న, సేద, బడి, మైవడి.

1376. సౌమ్యుడు: అక్రూరుడు, ఉదారుడు, విరజస్తమశుడు, సముడు, సహృదయుడు, సాధు, సాధువు, సాత్త్వికుడు, సుజనుడు, సుబుధుడు.

1377. నెమ్మది: కుదురు, నింపాది, నిమ్మళము, మదిమది, మెత్తన, స్వస్థత, స్వాస్థ్యము.

1378. మందుడు: అతీక్ష్ణుడు, బచనికాడు, బయ్యడు, మెతు(దు)క.
1379. ఆత్రగాడు: ఆతురుడు, అత్రగొట్టు, పరవాది, వేగిరకాడు, వ్యగ్రుడు.

12. రూపం, గుణం...

1380. ఆకారము: అడపొడ, ఆకృతి, చందము, జోక, నిర్మాణము, నిలుపు, పేశస్సు, పొడ, పోడిమి, రూపము, రూపు, వర్ణము, శిల్పము, సంస్థితము, స్వరూపము.
1381. వికారము: దిమ్మ, మాఱుపాటు, వికృతి, విక్రియ.
1382. వికృతము: ఎబ్బెట్టు, కొకిబికి, వికటము, విగడము, వెక్కురు, వెడ, వెడగు.
1383. ఋజుత్వము: అంజస్సు, అర్జవము.
1384. సద్గుణము: నెఱి, సద్భావము, సుశీలత్వము, సుశీలము, సౌరభ్యము, సౌశీల్యము.
1385. దుర్గుణము: అవగుణము.
1386. బలము: అంజస్సు, అదటు, అలవి, అలవు, ఆనిక, ఊట, ఊర్జము, ఓపిక, కడిమి, కొమ్ము, కోపు, ఖద్ది, గండు, చేవ(గ), తరస్సు, త్రాణ, దండితము, దార్ఢ్యము, దిట, దిటము, ద్యుమ్నము, దిష్ణ్యము, పాజము, పింజము, పుష్టి, పౌంస్యము, ప్రాణధారణము, ప్రాణము, ప్రాభల్యము, బలుపు(వు), బలువిడి, బల్మి(లిమి)బజన, రహి, రుటము, లాగు(వు), వడి, వాజినము, విక్రమము, విభూతి, శక్తి, శర్ధము, శాకము, శుష్మము, శౌర్యము, సంపత్తు, సంవృత్తి, సంహతి, సత్త, సత్తు, సత్తువ, సత్త్వము, సత్వము, సారము, స్థామము, స్థామము, స్థేమము, స్థారము.
1387. బలియు (అ.క్రి): ఒళ్ళుపెట్టు, క్రొవ్వారు, పొదలు, పొదలుకొను, బలితమగు, బలుపుచూపు, మెయివెట్టు, లావగు, స్థూలమగు, స్థూలించు.
1388. బలిష్ఠము: తోరము, పుష్టము, బలితము, బలీయము, శక్తిమంతము, సాత్త్వికము, స్థవిష్ఠము.
1389. బలవంతుడు: అండీరుడు, అంసలుడు, అక్కజుడు, ఉద్బలుడు, ఉరియుడు, కుండరీడు, క్షముడు, తరస్వి, దండివాడు, దోశాలి, నిర్దిగ్ధుడు, పెంబోతు, బలశాలి, బలాఢ్యుడు, బలాధికుడు, బలి, బలిమికాడు, బలియుడు, బలుడు, బలువుడు, బలూలుడు, బల్లిదుడు, మాంసలుడు, మొక్కడు, లావరి, శక్తిమంతుడు, శక్తుడు, సారుడు, స్థూలుడు.
1390. బలహీనము: అలిపిరి, అవసాదము, అశక్తి, ఊనాపి, డిల్లము, డీలు, దీలు, దీలిపోటు, దౌర్బల్యము, నిస్సత్తువ, నిస్త్రాణము, నీరసము, పీల, బడుగు, మ్లానము, సత్వహీనము.
1391. బలహీనమగు (అ.క్రి) ఈచప(వ)డు, ఓటఱు, డిల్లపడు, డిల్లపోవు, డీలుపడు, తీలగు, దిల్లవ(వ)డు, దీలపోవు, దీలుపడు, దుర్బలమగు, నిస్సత్త్వమగు, నీరసించు, పొడవడు, పొనువడు, ప్రోపఱు, బీఱువాఱు, బీఱువోవు, బెండగు, బెండుకొను, బెండువడు, సుడివడు.
1392. బలహీనుడు: అతగుడు, అనద, అన్నువ, అమాంసుడు, అలిపిరి, కృశుడు, దుర్బలుడు, నిర్వీర్యుడు, పినుగు, బక్క, బక్కవాడు, బడుగు, బెండుమానిసి, మడిమంచము, యష్టిప్రాణుడు, వక్కికట్టె, వగ్గు, శక్తిహీనుడు.
1393. బలహీనుడగు (అ.క్రి): వంజువాఱు.
1394. బలాత్కారము: కట్టా(డ్డా)యము, ఖష్పము, జబరుదస్తీ, జోరావరి, దౌర్జన్యము, నిర్బంధము, ప్రసభము, బలవంతము, బలిమి, బలిమికోలు, బలువిడి, బోము, వాలాయనము, వాలాయము, హాఠము.
1395. బలాత్కరించు (స.క్రి): తఱుము, నిర్బంధించు, బలవంతపెట్టు, బలాత్కారము, బలిమికొను, బలిమిచేయు.
1396. లాగు (స.క్రి): ఇగ్గు, ఈగు, ఈడ్చు, గుంజు, గుంజుకొను, చేదు, తివియు, తివ్వు, తీయు, తెమలిచతు, దూయు, నిష్కర్షించు, పట్టు, పెర్కు, పెఱుకు, మెఱుకు.
1397. తెగువ: చేతాకు, చొరవ, తీండ్ర, తెంపు, తెగింపు, తెగుదెంపు, నిబ్బరము, రట్టు, ఱీక, సాహసము.
1398. సాహసించు (అ.క్రి): అంగవించు, అఱుము, కడ(ణ)గు, తెంపుసేయు, తెగబడు, తెగబాఱు, తెగించు.

1399. తెగువరి: కొలుతనులుకు, తెంపరి, తెంపుంబడి, తెగుదారి, సాహసి, సాహసికుడు.

1400. శక్తి: అలవి, కొలవి, నిర్వాహము, పర్యాప్తము, పస, బిరుదు, బిసాతు, వలను, సత్తు, సత్తువ.

1401. శౌర్యము: ఉపక్రమము, ఉరవడి, ఎడ్డెఱ, ఒఱపు, కడ్మి(డిమి), కలుకు, కలిత నము, గండు, గోహరి, డాక, తేజము, తేజు, దండి, దండితనము, ధామము, నెఱి, పంతము, పరాక్రమము, పరాక్రాంతి, పూపు, పొంపు, పొనుపు, పోటు, పోడిమి, పౌరుషము, ప్రతా పము, ప్రభవము, ప్రభావము, ప్రల్లదనము, ప్రాయి, బంటుతనము, బంట్రౌతుతనము, బలిమి, బలువిడి, బింకము, బిరుదు, బిఱుసు, బీరము, మగటిమి, మగతనము, మగపంతము, మగపాడి, మొక్కా ర(ల)ము, వడి, వాడి, వాడిమి, వాసి, విక్రమము, విక్రాంతము, విక్రాంతి, వీక, వీకు, వీర్యము, శుటీర్యము, శోటీర్యము, శౌటీర్యము, సువీర్యము, సోమ, సోమము, హళాహళి.

1402. పరాక్రమించు (స.క్రి): ఉరువణించు, ప్రతాపించు, విక్రమించు, శౌర్యముచూపు, సోమించు.

1403. శూరుడు: అగ్రగుడు, అరింద ముడు, ఆరభటుడు, ఉక్కడీడు, ఉక్కరి, ఉక్కలు(ళు)డు, ఉరసిలుడు, ఉరసుడు, ఉల్ల అపుబిరుదు, ఎక్కటి, ఎక్కటీడు, కట్టుప కాసి(సు), కలి, గండ, గండడు, గండర గండుడు, గండరీడు, గండుడు, గాళకుడు, గుండా, గెంటరి, చాలుమానిసి, చేకలవాడు, జెట్టి, జోదు, తరస్వి, తెంపరి, దండి, దమనుడు, దావరి, దావరీడు, దునె(నే) దారి, ధీరుడు, పరాక్రమవంతుడు, పోటరి, పోటుకాడు, పోటుదొర, పోటుబంటు, పోటుమ గడు, పోటుమానిసి, పౌరుషవంతుడు, ప్రజవి, ప్రవీరుడు, బంటరి, బంటు, బలియుడు, బలువిడి, బల్లిదుడు, బిరుదు, బిరుదులాడు, బీరగాడు, బెట్టిదుడు, భాసురుడు, భాస్క రుడు, భాస్వంతుడు, మగడు, మగలమగడు, మల్లుడు, మాసటి, మాస్టీ(సటీ)డు, మేగలి, మైగలి, మొక్కలి, మొక్కలీడు, మొక్కలుడు, మొనగాడు, వజీరుడు, వజ్రీడు, వడికాడు, వాగరుడు, వాడిమగడు, వాలుమగడు, విక్రాం తుడు, విచిస్వకుడు, వీరుడు, శుటీరుడు, సుగ్రీవుడు.

1404. పట్టుదల: అచలము, అభినివేశము, ఒడ్డారము, కనుకని, కరకరి, చలపకారము, చలము, దీక్ష, నిలుకడు, నౌకబిక, పంగెన, పంతము, పటికిరింత, పట్టింపు, పట్టు, పట్టుడు, పట్టుపటాంగము, పద్దు, పన్ని దము, పరి, పూనిక, పెలుచ, ప్రతిన, బందాటము, బరవసము, బింకము, మొగి, మచ్చరము, మోడి, వెగ్గము, సంప్రతిష్ఠ, సమాధి, హఠము.

1405. పట్టుదలగలవాడు: చలపకారి, చల పాది, మచ్చరి, మొండి.

1406. మోసము: అటమటము, అతిసం ధానము, అనార్జవము, అభిసంధి, అఱ, అఱ గొఱ, అగడము, ఉక్కివము, ఉపధి, ఉపాధి, కపటము, కల్కము, కల్లతనము, కవుడు, కాకరూకము, కికురింత, కికు(క్కు)రు, కుదుక నగోలు, కుదుప, కువా(వ్వా)ళము, కూటము, కేనము, కైలాటకము, కైలాటము, కోడిగము, కౌటిల్యము, కౌడు, క్రుక్కు, గచ్చు, గజినిమీ లనము, గబుసు, గద్బి, గాయకము, గుట్టు, గోలుమాలు, గౌరు, చిట్టకము, ఛద్మము, జజ్జర, జాజర, జాలకము, జాలము, జిత్తు, జిడుగు, జూటుదనము, టకటం(టొం)కు, టక్కరితనము, టక్కు, టక్కుబాజీతనము, టాటోటు, ఠవళి, డంబకము, డంబము, డంబు, తంట, తక్కిడి, తక్కిడితనము, తక్కు, తచ్చు, తచ్చన, తటము(వ)ట, తాలు, తాటోటు, తాలుకతనము, తెక్కలి, దందన, దంభవము, దంభము, దగా, దల్బము, దుత్తూరము, ద్వైధ్యము, ధౌర్తిక, ధౌర్త్యము, నక్కజిత్తులు (సి.బ), నాళి, నికారము, నికృతి, నిమీల, నిహ్నవము, నేమము, పదము, పార్క్వము, పిత లాటకము, పితలాటము, పితూరి, పొచ్చెము, పొర, పొరపొచ్చెము, పొలసు, పోక, ప్రతా రణ, ప్రతారము, ప్రతిభాసము, ప్రలంభనము, ప్రలంభము, బచ్చెన, బవంతము, బూట కము, బూమె, బెల్లింపు, బేడిజము, బేలు, బేలుతనము, భేషజము, మటుమాయము, మతకము, మాయ, మొఱగు, మొఱగుడు, లూలామాలము, వంచన, వలుము, వాలకత నము, విడంబన, విడంబనము, విప్రలంభనము,

వెద్దు, వేడబము, వైశికము, వైసిక, వ్యపదేశము, వ్యాకూతి, వ్యాజము, శాఠ్యము, సట, సటపట, సటము, సత్త్రిము, సూక్ష్మము, సూచనము, స్ఖలితము, స్ఖాలిత్యము, హార్చనము, హేతువాదము.

1407. మోసపోవు (అ.క్రి) ఓటుపడు, తేలు, బేల్ప(లుప)డు, బేలుపోవు, బ్రమయు.

1408. మోసగించు (స.క్రి): అటమటించు, అడకించు, అఱచేయు, ఊటించు, ఒట్రించు, కనుబ్రాము, కనుమూయు, కనుమొఱగు, కపటించు, కల్లసేయు, కికు(క్కు)రించు, కికు(క్కు)రువెట్టు, కిక్కురువొడుచు, కొంతెము చేయు, గినుమాడు, గిలుబాడు, చొక్కడు, జడు(ఱు)గు, జూటాడు, డాగురించు, తక్కించు, తక్కులబెట్టు, తటమటించు, తటవటచేయు, తేలించు, దందనసేయు, దాగురించు, దుద్దువెట్టు, పండించు, పిక్కు, పులుము, ప్రతారించు, ప్రమోషించు, ప్రలోభించు, బమయించు, బమ్మెరగొల్పు, బూమెచేయు, బెల్లించు, బేలుపఱచు, బేలువెట్టు, బొంకించు, మభ్యపెట్టు, మాయచేయు, మేడ్పఱచు, మేడ్పెట్టు, మోసపుచ్చు, ప్రముచి(చ్చి)లు, విడంబించు, వెద్దుపె(వె)ట్టు, సున్నపెట్టు.

1409. మోసగాడు: అటమటకాడు, అటమటీడు, అన్నఱుడు, అపదేశి, అషాడభూతి, ఉక్కివుడు, ఏడమూకుడు, ఒడుపరి, ఔషధికుడు, కత్తెరగాడు, కపటి, కపటుడు, కఱటి, కల్లరి, కాపటికుడు, కువాడి(ళి), కూటవృత్తు, కైలాటకాడు, కౌక్కుటికుడు, కౌస్తృతికుడు, ఖర్పరుడు, చక్రాటుడు, చాటుడు, చుంబకుడు, చెరికి, ఛలకుడు, ఛలి, ఛిత్వరుడు, జగలుడు, జజ్జరకాడు, జాజరకాడు, జాలికుడు, జిత్తులమారి, జిత్తులవాడు, టంకు, టకట(టొ)ంకు, టక్కరి, టక్కరికాడు, టక్కులాడు, టాటోటు, టాటోటుకాడు, ఠక్కుడు, ఠవలికాడు, డాంబికుడు, తకిలుడు, తక్కరి, తక్కరీడు, తక్కిడి, తక్కిడికాడు, తచ్చనగొండి, తసుకరి, తాటకుడు, దందనకాడు, దంభకుడు, దగాకోరు, దబ్బఱ, దాపరి, దాపరీడు, దిచ్చు, ద్రావకుడు, ద్రోహాటుడు, దవుడు, ధూర్తుడు, నారకీటుడు, నైకృతికుడు, పలుగు, పాత్రేబహుళుడు, పాత్రేసమితుడు, పోకలాడు, ప్రతారకుడు, ప్రపంచబుద్ధి, ఫటము, బకచరుడు, బకవేషి, బూటకుడు, బూమెకాడు, బూమెలాడు, బేలరి, భంగసార్థుడు, మటుమాయలాడు, మతకిర, మాయకాడు, మాయదారి, మాయపోతు, మాయలమారి, మాయలాడు, మాయావి, మోసకాడు, ప్రముచ్చు, లటకుడు, లయకాడు, లయకారి, వంచకుడు. వంచథుడు, వివంచిషువు, వెద్దరి, వ్యంసకుడు, వ్యపదేష్ట, శరుడు, శైలిక్యుడు, శైలూషుడు, శ్రావణుడు, సాంపాకుడు, సకైతవుడు, సరండము, సర్వలింగి, సూచకుడు, స్థగుడు, హారకుడు, హారితుడు, హింసీరుడు.

1410. మోసగత్తె: గచ్చులాడి, జంత్రబొమ్మ, జజ్జరకత్తె, జిత్తులకత్తె, టంకు, టక్కులాడు, టాటోటుకత్తె, తక్కులాడి, తచ్చనగొండి, తసుకులాడి, తాటకత్తె, దిచ్చరి, ధూర్తురాలు, బూమెకత్తె(త్తియ), బూమెలాడి, వంచకురాలు, వంచక, వెద్దరి.

1411. కుత్సితము: కుచ్చితము, కుటిలము, కుపూయము, చెన(న్న)టి, జిహ్మము, టకటొంకు, నాలి, బేరజము, వంక.

1412. కుత్సితుడు: అహ్వారకుడు, కిష్కువు, కుటిలుడు, కుపూయుడు, కువాదుడు, గొంటరి, చిట్లుకట్టె, చిలుమువాలు, జుహురాణుడు, దోతుడు, నాలిహాబూతము, నాలిముచ్చు, పరాకుడు, బేరజము, లండి, లండు, లండుబోతు.

1413. కుత్సితురాలు: నాలిబూతము, బేరజము, వక్కరాలు.

1414. కలకలము: అలబలము, కాలకీలము, కోలాహలము, గోల, జడి, ప్రఘోషము, ప్రవిదారణము, రంతు, రంపు, రచ్చ, రొద, సందడి, హాళాహాళి.

1415. అల్లరి: అబాసు, అగడము, అరుదూఱు, గడబిడ, గలబ(బా), గొడవ, జగజోలి, రద్ది, రద్దు, రభసము, వైక్లవ(బ)ము, వైక్లవ్య(బ్య)ము.

1416. కలహము: అర్వే(రివే)రము, కందళము, కచ్చె, కయ్యము, కయ్యాటము, కాట్లాట, కొండాట, కొండాటము, కొట్టులాట, కొట్లాట, గీజా, గ్రుద్దులాట, చక్కటి, చిల్లంగి, జగడము, తంటా, తగవు, తగాద, దావా, దెబ్బలాట, పందె(దియ)ము, పాటి,

పితూరీ, పెనకువ, పెనపు, పేచి, పోట్లాట, పోరాటము, పోరు, పోరుకట్టు, ప్రతిరవము, మందట, మల్లగుల్లము, మాట, మాటా టము, రంతు, రచ్చ, అట్టడి, ల డాయి, వలు(ళు)కు, వాకాటు, వాగ్వాదము, వాగ్వి వాదము, వాదు, వాదులాట, షష్ఠాష్టకము, సంఘట్టము, సంవాదము, సంయుగ, గోష్ప దము, సిగపట్లు, హలము, హేతువాదము.

1417. కలహించు (స.క్రి): వీటులాడు, కాటులాడు, కీచట్లాడు, కీచులాడు, కొండాడు, కొట్టు లాడు, కొట్లాడు, క్రుమ్ములాడు, గ్రుద్దు లాడు, చండించు, చలపోరు, జగడమాడు, జగడించు, తగవాడు, దెబ్బలాడు, పరిభా ళించు, పోటాడు, పోట్లాడు, పోరాడు, పోరు, మొత్త(త్తు)లాడు, మోదులాడు, రచ్చసేయు, రవరవలు నెఱపు, అంపటెల్లు, వాటులాడు, విగ్రహించు, వేట్లాడు, వ్రేటులాడు, సంప్రా పించు.

1418. పెనుగులాడు (అ.క్రి): చిఱ్ఱు ముఱ్ఱాడు, తిరితీపులాడు, త్రోఁద్రోపులాడు, త్రోపాడు, దొమ్ములాడు, పిరువీకులాడు, పీకు లాడు, పెనగాడు, పెనగులాడు, పెనలుగొను, పెన్గొ(నగొ)ను, పోరాడు, మలయు, మల్లాడు.

1419. కలహశీలుడు: అగడుకాకి, కచ్చె పోతు, కయ్యాలక్రచ్చ, కలపనగంగ, కలహకారి, చిక్కులమారి, చిల్లగొండి, జగడగొండి, తగవు లమారి, తలకొట్లమారి, పెనపరి, పేచీకోరు, వాట్లీడు, సక్తవైరుడు, సాంగ్రామికుడు.

1420. కలహశీలురాలు: చివ్వలాడి, జగడ గొండి, జగడాలమారి, రెచ్చెల, అంపులాడి.

1421. దెబ్బ: అడుపు, అదరువ్రేత, అప్పళింత, అభిఘాతము, అభిహతి, అవఘా తము, అఘాతము, అస్ఫాలనము, అస్ఫోటనము, ఆహతి, ఆహననము, ఉద్ఘాతము, ఉపహతి, గాత, ఘాతము, చఱపు, చేపెట్టు, తాకు, తాడము, నిఘాతము, నిర్ఘాతము, పత్సలము, పరాహతము, పెట్టు, పోటు, ప్రస్ఫోటనము, ప్రహారము, మొత్తు, లత్త, వాటు, విఘాతము, విసరు, వ్యాఘాతము, వ్రేటు, సంఘాతము, సెలవు, హతి, హథము.

1422. చెంపదెబ్బ: చపేటము, చెంపకాయ, ప్రహస్తము, లెంపకాయ.

1423. మాఱుదెబ్బ: ప్రతిఘము, ప్రతిఘా తము.

1424. కొట్టు (స.క్రి): అడుచు, అప్పళించు, ఉత్తాడించు, చమరు, చఱుచు, చాగఁటకొను, చెనకియాడు, జవురు, జాడించు, జౌరు, తాచు, తాటనపుచ్చు, తాటి(డి)ంచు, తాపించు, దండ పెట్టు, పంపుచేయు, పరిఘట్టించు, పెట్టు, ప్రహరించు, బాదు, మొట్టు, మొత్తు, మోదు, రాకించు, రుత్తు, విఘా(భా)ళించు, వెరజు, వేయు, వైచు, వ్రేటుకొను, వ్రేయు.

1425. తన్ను: పార్ష్ణిఘాతము.

1426. తన్ను (స.క్రి): తాచు, తాటింపు, తాపు, దొత్తు.

1427. పరిచయము: ఎఱుక, పరిచితి, మాలిమి, వాసన, విభావము.

1428. పరిచితుడు: అబాహ్యుడు, నెలవరి.

1429. చనువు: అసము, నెనరు, నెల(ళ)వు, మందెమేలము, మచ్చిక, విస్రంభము.

1430. సాహచర్యము: సంగడి, సంగతము, సంగతి, సాంగత్యము.

1431. స్నేహము: అంటు, అచ్చికబుచ్చిక, అనుగుదనము, అపహ్నవము, ఆయత్తి, ఎఱుక, ఒద్దిక, ఒరిమ, కలుపుగోలుతనము, కూర్మి, చనుమానము, చెలికారము, చెలితనము, చెలిమి, చైల్య, జోడు, తోడు, నంటు, నెత్తురు పొత్తు, నెమ్మి, నెయ్యమి, నెయ్యము, నేస్తము, పరిచయము, పర్యుపాసనము, పాగెము, పొంత నము, పొంతము, పొంతువ, పొందు, పొత్తు, పోరామి, ప్రియత, ప్రియత్వము, ప్రియము, ప్రేమ, ప్రేముడి, ప్రైయము, బాంధవము, మందెమేలము, మిత్రత, మైత్రము, మైత్రి, మైత్ర్యము, లెయ్యంబు, వాత్సల్యము, విస్త రము, సంగడము, సంగడి, సంగడీనితనము, సంగా(గా)తము, సంబంధము, సంవాసము, సంసక్తి, సంసర్గము, సఖిత్వము, సఖ్యము, సగోష్ఠి, సమాగమము, సహచరము, సహవసతి, సహవాసము, సాంగత్యము, సౌఖ్యము, సాగ తము, సాచివ్యము, సాధనము, సాప్తపదము, సాప్తపదీనము, సామరస్యము, సావాసము, సాహచర్యము, సౌరభము, సాహిత్యము, సౌహా ర్దము, సౌహృదము, సౌహృద్యము, స్నైగ్ధ్యము, హార్దము, హార్దిక్యము, హోళి.

1432. స్నేహించు: నెయ్యమాడు, పరిచయించు, పొత్తుచేయు, పొత్తుసేయు, మరగు, స్నేహముచేయు.

1433. స్నేహితుడు: అంటు, అనుకూలుడు, అనుగులము, అనుసరుడు, అనుసారకుడు, ఆక్రందుడు, ఆప్తుడు, ఇతవరి, ఇష్టసఖుడు, ఇష్టుడు, ఉద్దికాడు, ఉద్దీడు, చనవరి, చెలికాడు, చెలిమరి, చెలిమికాడు, తోడు, దోస్తు, నంటుకాడు, నందంతుడు. నందివర్ధనుడు, నిజుడు, నెచ్చెలి, నెత్తురుబొత్తు, నెయ్యరి, నెయ్యుడు, నేస్తకాడు, నేస్తము, నేస్తి, పక్కము, పక్షము, పరేతరుడు, పొందు, పొందుకాడు, పొత్తుకాడు, పోటిగాడు, బాసట, బోడిక, భరణ్యువు, మనుకునంటు, మిత్త, మిత్తరుడు. మిత్రము, మిత్రుడు, మైత్రుడు, వయస్యుడు, విధేయజ్ఞుడు, విహితుడు, శ్రేయోభిలాషి, సంగడి, సంగడికాడు, సంగడీడు, సంగాతకాడు, సంగాతి, సకుడు, సఖుడు, సగంధుడు, సచి, సచివుడు, సజుఘుడు, సమ్మోదికుడు, సవయస్కుడు, సహచరుడు, సహభావి, సహవాసి, సహాయుడు, సుహృత్తు, సుహృదయుడు, సుహృదుడు, స్నిగ్ధుడు, స్నేహి, స్నేహువు, స్వకుడు, హితవరి, హితుడు.

1434. బాల్యమిత్రుడు: హోసనికుడు.

1435. స్నేహితులు: పరస్పరజ్ఞులు.

1436. స్నేహితురాలు: అంటుకత్తె, కూరిమికత్తె, చెలి, చెలిమరి, చెలిమికత్తె, చెలిమి, చెలువ, చొరవకత్తె, నంటుకత్తె, నిజ, నెచ్చెలి, నెచ్చెలికత్తె, నెయ్యరి, నెయ్యురాలు, నేస్తకెత్తె, నేస్తి, నేస్తురాలు, పొత్తుకత్తె, ప్రణయిని, మిత్రురాలు, వయస్య, సంగాతకత్తె, సంగాతి, సకి, సకియ, సఖి, సధ్రీచి, సహచరి, సహచరురాలు.

1437. అనుచరుడు: అనుగామి, అనుగుడు, అనుపురుషుడు, అనుప్లవుడు, అనుయాత్రికుడు, అనుయాయి, అనుసారి, అన్వక్కు, అభిసరుడు, అభిసారి, అభిసారుడు, పదానుగుడు, పరిషదుడు, పార్శ్వచరుడు, పార్శ్వస్థుడు, పార్షదుడు, ప్రణీధి, సధ్రీచీనుడు, సపక్షుడు, సిసువుడు, సేవి, సౌమ్యుడు.

1438. సహాయము: అనుగలము, చేదోడు, జంట, జోక, తోడు, తోడుసీడ, తోడ్పాటు, నెరవు, ప్రాపు, బలుపు, బాసట, మద్దత్తు, సంప్రతిపత్తి, సంప్రయోగము, సహకారము, సహ్యము, సాయము, సాహాయ్యము.

1439. సహాయపడు (స.క్రి): చేదోడుపడు, చొప్పడు, తోడ్ప(డుప)డు, తోడువచ్చు, తోడువోవు, తోడుసూపు, సాయపడు.

1440. సహాయుడు: అభిచరుడు, చేదోడు, చేదోడువాడు, చేయిదోడు, తోడుదొన, తోడునీడ, పక్కము, పక్షము, సహకారి, సహకృత్తు, సహాయకారి.

1441. రక్షణ: అనుపాలన, అభయము, అభిగుప్తి, ఊతి, కాపు, కాపుగడ, కాపుదల, కావలి, కూయి, త్రాణము, దరి, దాపు, దిక్కు, దెస, పరిత్రాణము, పరిరక్షణ, పరిరక్షణము, పరిస్రావము, పీఠము, ప్రతిపాలనము, ప్రపత్తి, ప్రపదనము, ప్రాపు, మనుపు, యంత్రణము, రక్ష, రక్షము, రచ్చ, వలన, శరణము, శరణాగతి, శరణు, శరణ్యము, సంత్రాణము, సంరక్షణము, సంశ్రయము, సమాశ్రయము, సిధ్రము, సుమ్నము.

1442. రక్షించు (స.క్రి): అరయు, ఆదుకొను, అరయు, ఓము, కడచేరుచు, కడతేర్చు, కాపాడు, కాపించు, కాయు, తడవు, తలగాచు, నిలుపు, పరిరక్షించు, పాలించు, ప్రతిపాలించు, ప్రోచు, యంత్రించు, సంరక్షించు.

1443. శరణుచొచ్చు (స.క్రి): తలదాచుకొను, మరుగు(వు)జొచ్చు, వెన్నుసొచ్చు, శరణువేడు, శరణొందు.

1444. ఆశ్రయించు (స.క్రి): అంటు, అండగొను, అవలంబించు, అను, ఉపసర్పించు, ఉపాశ్రయించు, దాపుకొను, నమ్ము, మరుగు, శరణుచొచ్చు, సంశ్రయించు, సమాశ్రయించు, సముపాశ్రయించు, సవదరించు.

1445. రక్షకుడు: ఉత్తారకుడు, ఉద్ధర్త, ఉద్ధారకుడు, ఏడుగడ, గుధేరుడు, గుహేరుడు, గోధేరుడు, గోప్తుడు, త్రాత, దిక్కు, నియంత, పోషకుడు, ప్రతిపాలకుడు, ప్రతిపాలకుడు, మనుపరి, మాటు, రక్షి సంరక్షకుడు.

1446. పోషణము: అనుపాలనము, దోహదము, దానము, పరిపోషణము, పెట్టిపోతలు, ప్రాకు, ప్రోది, భరిమ.

1447. పోషించు (స.క్రి): ఏదు, నడపు, నడపుకొను, పరిపోషించు, పెంచు, పెంపు, పెట్టిపోయు, పెనుచు, ప్రగుణీకరించు, ప్రపో

షించు, ప్రోచు, ప్రోదిగొను, ప్రోదివెట్టు, ప్రోదిసేయు, భరించు, భరియించు, మనుచు, మనుపు, సంతరించు, సాకు, సాదు.

1448. **పోషకుడు:** పరిపోషకుడు, పోషియిత్నువు, పోష్ట, ప్రోపరి, భోజనుడు, సంప్రణేత.

1449. **ఉపకారము:** ఉపకృతి, ఉపక్రియ, మేలు, హితము.

1450. **ఉపకారి:** అరిష్టతాతి, ఉపకర్త, ఉపకుర్వాణుడు, క్షేమంకరుడు, హితుడు.

1451. **హితము:** ఇతము(వు), చందు, సుబోధము, హితవు.

1452. **అహితము:** అపత్యము, కనరు.

1453. **హితుడు:** అప్తుడు, ఇతవరి, ఇతవుడు, ఉపకర్త, కలవాడు, క్షముడు, పల్లాయనంబు వాడు, ప్రతీతుడు, ప్రత్యయితుడు.

1454. **అపకారము:** అనర్థము, అనిష్టము, అపకృతము, అపకృతి, అపక్రియ, అపచారము, అపచితి, అపనయము, అపహారము, అపాయము, అభిద్రోహము, అఱ(ఱ్ఱ), అశ్మంతము, ఉపఘాతము, ఏగ్గు, ఒప్పమి, ఓగు, కూడు, కీడ్పాటు, కోలుపాటు, ఖలీకారము, ఖలీకృతి, గాఱు, ఘాతము, చెట్ట, చెడ్డ, చెడుపు, చెఱుపు, చేటు, చేతటికము, జ్యాని, డగరము, తలమాటు, దగరము, దుండగము, దొసగు, దోషము, దోసము, ద్రోహము, నికారము, నెగులు, పరిలోపము, విప్రకారము, సెబ్బర, సేగి, హాని, హేఠము.

1455. **చెడు (అ.క్రి):** అఱుమూడుగు, ఎడలు, ఎత్తిపోవు, ఎత్తుప(వ)డు, ఎత్తువోవు, ఒవ్వు, కడివోవు, కుంటుపడు, కుళ్ళు, కోలుపోవు, క్రుళ్ళు, ఖలీభవించు, గుచ్చువిచ్చగు, చెడిపోవు, చెదరు, నలగు, పరియు, పసదప్పు, పాకముదప్పు, పాడఱు, పాడువాఱు, పాయు, పుచ్చు, పొట్లు, పొడవడగు, పొదిచెడు, పొలియు, ప్రుచ్చు, బుసివోవు, మగ్గు, మడియు, మాడు, మాలు, ముక్కు, ముఱియు, మురుగు, మ్రందిపోవు, వికలమగు, వీటివోవు, సడలు, సేగిబోవు.

1456. **చెఱుచు (స.క్రి):** చెడగొట్టు, త్రెక్కొను, పదటిపాలుచేయు, పరుముచేయు, పలాములుచేయు, పలా(ల్లా)ర్చు, పాడుచేయు, పాడువఱుచు, మ్రందించు, రాచు, విఘాతించు, వీటిబుచ్చు.

1457. **అపకారి:** ద్రోహి, ధ్రుట్టు, పంగెనవాడు.

1458. **ఒంటరి:** ఎక్కటి, ఏకాకి, ఒంటరిగాడు, ఒంటి, ఒకరుడు, నిర్గ్రంథకుడు.

1459. **ఒంటరితనము:** ఒక్కటి, ఒంటరిపాటు, ఒంటి, విడివాటు.

1460. **ఏకాంతము:** ఉపాంశువు, ఎగ్గతము, ఏకతము, ఒంటిపాటు, కందువ, కాండము, ఛన్నము, మంతనము, రహస్యము, వివిక్తము.

1461. **ఏకాంతప్రదేశము:** నిశ్శలాకము, విజనము.

1462. **అనాథుడు:** అదప, అనద, అనాథ, అనపాశ్రయుడు.

1463. **ఐకమత్యము:** అల్లి బిల్లి, ఏకమతత్త్వము, ఐకకంఠ్యము, ఒందిక, ఒద్దిక, ఒరిమ, పొందిక, పొత్తు, బంధము, సమేలము, సరాగము, సహకారము.

1464. **పక్షపాతము:** ఏకపక్షము, ఏటవాలు, బలపక్షము.

1465. **పక్షపాతి:** పక్షధరుడు.

1466. **స్వేచ్ఛ:** అలవోక, అవసర్గము, ఛత్రభంగము, యదృచ్ఛ, విచ్చలవిడి, విచ్చలు, వ్యుత్థానము, స్వచ్ఛందము, స్వతంత్రత, స్వాతంత్ర్యము, స్వైరము, స్వైరిత.

1467. **స్వతంత్రుడు:** అనధీనుడు, అనన్యశాసనుడు, అనన్యాశ్రితుడు, అనీశుడు, అనీశ్వరుడు, ఉనుపరి, నిరవగ్రహుడు, భుజిష్యుడు.

1468. **స్వేచ్ఛావర్తనుడు:** అనుకామీనుడు, యథాకామి, సంప్రయోగి, స్వేచ్ఛావిహారి, స్వైరి, స్వైరుడు.

1469. **స్వతంత్రురాలు:** స్వవశ.

1470. **అస్వతంత్రుడు:** చాలుమాసి, నాథవంతుడు, పరతంత్రుడు, పరవంతుడు, పరవశుడు, పరాధీనుడు, బానిస.

1471. **క్రూరత్వము:** కక్కసము, కటికితనము, కరకరి, కసుమూలము, క్రౌర్యము, ఖలము, ఘాతుకము, చెడుగు, చెనటి, తెంపరి, దారుణము, పరుస, పిస, ప్రామిడి, బెడుసు, వాడి, శరారువు, శారుకము.

1472. **క్రూరుడు:** అభీకుడు, ఇత్వరుడు,

ఉక్కివుడు, ఉక్కీడు, ఉగ్రంపశ్యుడు, కటుకు, కట్టిడి, కూళ, ఖలుడు, చెడుగడు, చెడుగరము, జాల్ముడు, డుండుకుడు, నరకడు, నిష్ఠురుడు, నృశంసుడు, పథివాహకుడు, ప్రామిడి, బెరసు, బీభత్సుడు, మొఅకు, సొరిదోకి.

1473. హింస: అట్టము, అతిసర్జనము, ఉపస్కీర్ణి, కొల, క్రాథము, క్షితము, చుల్లరము, ద్రోహము, పరిమార్పు, పిలుకుమార్పు, బారి, వర్జనము, వెంపర, హింసనము.

1474. హింసించు (స.క్రి): బారిసమరు, వెంపరచేయు, వెంపరలాడు, వ్రచ్చు.

1475. హింసకుడు: హింస్రుడు.

1476. అహింస: భూతదయ.

1477. హింసింపనివాడు: అహింసకుడు.

1478. పీడనము: ఆపీడనము, ఈంద్రము, ఒత్తుడు, దండము, నలపుడు, పీడ, ప్రపీజనము, ప్రమాథము, ప్రేషము.

1479. పీడించు (స.క్రి): అగడుప అచు, ఈంద్రించు, నఅుము, నలగుడు పెట్టు, పల్లార్చు, పసగరగొను, పాలార్చు(రుచు), పీకు, ప్రాము, వెంపరలాడు, వెడ్డుకొలుపు, సంకట పఅచు, సంకటపెట్టు, సదమదముచేయు.

1480. అదుము (స.క్రి): అద్దు, ఆను, ఊదు, ఒత్తు, క్రుక్కు, తాచు, త్రొక్కు, నొక్కు, బిగించు.

1481. శుభము: అంజి, అభ్యుదయము, అయము, అవ్యయము, ఋతి, కల్యాణము, క్షేమము, తోటి, పోడిమి, బాగు, భందిలము, భద్రము, భవికము, భవితవ్యము, భవిష్యము, భవ్యము, భావుకము, మంగళము, మేలిమి, మేలు, లెస్స, శస్త్రము, శివతాతి, శివము, శోభనము, శ్రేయము(స్సు), శ్వశ్శ్రేయసము, ష్ఠధుమము, సూనృతము, సేమము, సోబ నము, సోవసీయము, స్వస్తి.

1482. శుభకరుడు: శివంకరుడు, శివతాతి.

1483. అశుభము: అమంగళము, చెడిది.

1484. మంచితనము: సత్యము, సద్భావము, సన్ని సర్గము, సాధిమ, సాధుత, సుగుడితనము, సుగుణము, సుజనత, సౌజన్యము.

1485. సన్మార్గము: సత్పథము, సుపథము, స్థితి పథము.

1486. మంచిచెడ్డలు: ఔగాములు, పోలుం బోలములు, మేలుగీళ్ళు, యుక్తాయుక్తతలు.

1487. మంచివాడు: అనవద్యశీలుడు, ఉత్త ముడు, ఉత్తరుడు, ఉదాత్తుడు, ఉన్నతుడు, గుణవంతుడు, గుణి, నెట్టికసీల, మనస్వి, వరీ యుడు, సజ్జనుడు, సత్తముడు; సత్ప్రవర్తకుడు, సదాత్ముడు, సన్మార్గి, సహృదయుడు, సాధీ యసుడు, సాధువు, సామాజికుడు, సుగుణి, సుజనుడు, సౌమనస్వి, హసదు, హృదయాళువు.

1488. గుణవతి: ఉత్తమురాలు, ధనువు, శీలవతి, సుగుణ, సుగుణవతి, సుశీల.

1489. దుండగము: అఅగొడ్డైతనము, అఅగొడ్డె(డ్డి)యము, అవగడము, అగడము, కల్లతనము, కాకుదనము, కొంటెతనము, కొయ్యతనము, క్రొవ్విదము, ఖుల్లము, గామిడి, గొట్టు, గోరతనము, చిల్లర, జులుము, తీపు రము, తొట్ట, దుండటికము, దుడుకు, దుర్మార్గత, దౌష్ట్యము, పలువడి, పాపము, పొరతెరవు, పౌరోభాగ్యము, మొఅకడము, విచ్చికము, వ్యధ్వము.

1490. దుష్టము: గామిడి, చెడుగరము, చేరుగొండి, నికారము, నీలితనము, పిశునము.

1491. దుష్టుడు: అకార్యకారి, అకార్యశీలుడు, అగచాట్లపోతు, అన్నెకాడు, అన్యాయకారి, అబాసి, అమతి, అఅజాలి, అవదగాడి, అక తాయి, అగడకాడు, అగడీడు, అతతాయి, అలరకి, ఉక్కివుడు, ఉక్కీడు, ఉలిపి, ఉలిపి కట్టె, ఉలిపిగొట్టు, ఏతరి, ఓగు, ఓగులవాడు, ఓచవాడు, కఅటి, కఅతలాడు, కల్ముచ్చు, కల్లరి, కల్లరీడు, కాపురుషుడు, కావరి, కూళ్ళ మారి, కూళుడు, కేడ, కొంటె, కొంటెవాడు, కొండె, కొంపచెఱుపు, క్రించు, క్రూరదృక్కు, ఖరాబు, ఖలుడు, గట్టివా, గడుగాయ, గడెకారి, గద్దఱి, గబ్బివాడు, గరాసు, గుంటమారి, గుండగొయ్య, గొంటు, గొంటుగాడు, గోవు, చేడిగేరియ, జఅభుడు, తిప్పకాయ, తుంటరి, తుటారి, తుటారికాడు, తులువ, తూటరి, తొట్టరి, త్రిమ్మరి, దగుల్బాజీ, దుండగీడు, దుడుకడు, దురాచారుడు, దురాత్ముడు, దుర్జ నుడు, దుర్జాతి, దుర్నయుడు, దుర్నీతిపరుడు, దుర్బుద్ధి, దుర్మతి, దుర్మార్గుడు, దుర్మేధుడు, దుర్లక్షణుడు, దుర్వర్తనుడు, దర్పృదుడు, దుశ్శీ లుడు, దుష్టబుద్ధి, దుష్టశీలుడు, దుష్టుడు,

దుష్పూరుషుడు, దూబఅదిండి, దూషకుడు, దోసకారి, ద్రుణుడు, ధూకుడు, నక్కచిక్కులమారి, నరకడు, నీచు, పంచుడు, పంద, పడిసె, పఅచు, పల్గా(లుగా)కి, పలుగు, పలువ, పాంసనుడు, పాటవికుడు, పాట్లని, పాడువడు, పాలసుడు, పెంకె, పెఱగాయ, పొగరుబోతు, పొడువ, పొలువ, పోకిరి, పోకిరీడు, పోకిళ్లమారి, పోలెవాడు, ప్రల్లదకాడు, ప్రల్లదుడు, ప్రాచీనవిత్తు, ఫేరవుడు, బండగుడు, బండడు, బందెలమారి, బజగె(గే)డి, బజారి, బటాని, బరికాయ, బికారి, బిగాది, బెరికి, బోటు, భండుడు, భగదేవుడు, ముళ్ళమారి, రండుడు, రట్టడి, రాలుగాయ, రోసు, లట్టుడు, వచరుడు, వట(ఠ)రుడు, విశ్వకద్రువు, విసపరి, వృజినుడు, వెంబర, వ్యాధుడు, సంప్రయోగి, సంభిన్నవృత్తుడు, సకటుడు, సర్వంకషుడు, సాలెనగొట్టు, సుడియ, స్వచ్ఛందజుడు, హరాల్ కోరు, హారీతుడు.

1492. గయ్యాళి: గట్టివా, గట్టివాయి, గయాళి, గామిడి, గామిడికత్తె, జంత, జఱభి, దీప్తజిహ్వా, దుర్భగ, పార్ష్ణి, పోకలాడి, ప్రల్లదురాలు, రక్కెస, రాయిడికత్తె.

1493. దుష్టురాలు: అన్నెకారి, కంటకురాలు, గచ్చులాడి, గట్టివా, గామిడికత్తె, గొంటి, చెడుగు, చెఱపనచేట, జానెత, దుడ్డె, దూబఅదిండి, దోసకారి, ధూర్తురాలు, నాశకురాలు, నీలి, పఅచు, పాంసుల, ప్రామిడి, బజిగె(గే)డి, బిటికి, బెరికి, ముండ, రంపెలాడి, రక్కెస, రజ్జులాడి, రాగ, అవ్వలాడి, విసపరి, సూచి.

1494. దురాచారుడు: అవినీతుడు, కృష్ణకర్ముడు, దుర్వినీతుడు, నీతిబాహ్యుడు, శిశ్విదానుడు, సుగ్గడి.

1495. కొండెము: చాడీ, చాళి, తంట.

1496. కొండెకాడు: అంగుడుదుడిపి, ఇల్లామల్లి, ఒరుదలకాడు, కొండియుడు, కొండీడు, కొండేలమారి, చాడికాడు, చాడీకోరు, చాడీగొట్టు, తంటాలమారి, ద్విజిహ్వుడు, పాదచత్వరుడు, పిశునుడు, పృష్ఠమాంసాదుడు.

1497. కొండెకత్తె: చాడీకత్తె.

1498. నీచము: అంత్యము, అగడు, అణకము, అధమము, అపకృష్టము, అర్వము, అల్పము, అపద్యము, అవమము, ఏవము, కించు, కీటము, కుచ్ఛితము, క్రించు, క్షుద్రము, ఖర్వము, ఖలము, చిలువాయనము, చులుక, చెన(న్న)టి, జీంద్రము, తుచ్ఛము, తుట్టె, తొచ్చెము, నికృష్టము, నిగరము, నిమ్నము, న్యక్షము, న్యూనము, పంజె(జియ), పాపము, పిచ్చపట్టు, పిచ్చి, పిలుపిచ్చ, పిశునము, పులుకా(గా)సి, ప్రతికృష్టము, బిక్క, మటుమాయ, రేఫము, వెడ, హీనము, హేయము.

1499. హీనమగు (అ.క్రి): కీడ్ప(డుప)డు, కొంచపడు, కొదలుపడు, కొదవడు, కొఱతవడు, కొఱతవోవు, చౌకపడు, డిగ్గుపడు, తక్కువపడు, తేలికయగు, పలుచనగు, లోకువగు, లోగు, లులివడు.

1500. హీనపఱచు (స.క్రి): అతకరించు, అలిగొను, కొఱతపఱచు, క్రిందపరచు, క్రిందుసేయు, చిన్నబుచ్చు, చులకజేయు, చుల్కనచేయు, చౌకచేయు, డీలుపఱచు, డీల్పఱుచు, తక్కువపఱచు, తఱుపు, పట్టుపఱచు, పలుచజేయు.

1501. నీచుడు: అణకుడు, అతగుడు, అధముడు, అపశదుడు, ఉటంకి, ఏవకాడు, ఓగులవాడు, కుండకీలుడు, కుట్టుతేలు, క్షుద్రుడు, ఖలుడు, గర్హ్యుడు, గొఱకు, చెనటి, చేటకుడు, జంబుకుడు, తట్టు(ట్టు), తుచ్ఛుడు, దొడవ, ద్రాబ, నిహీనుడు, పన్న, పాదలి(లి), పినుగు, పిలుగు, పుక్కసుడు, పుల్కనుడు, పృథగ్జనుడు, ప్రత్యవరుడు, బర్బరుడు, బుడుగు, బైసికాడు, భ్రష్టుడు, మొటగిడి, లుచ్ఛా, లుబ్ధకుడు, లుల్లిగాడు, వివర్ణుడు, హీనుడు.

1502. నీచురాలు: తుంటరి, తుచ్ఛురాలు.

1503. అల్పుడు: ఎల్లిదుడు, కించు, కొంచుడు, కొంచెగాడు, కొద్దికాడు, క్రించు, క్రించుడు, డుండుకుడు, బడుగు, సంపాకుడు, సడ్డ, సన్నగాడు, సన్నపువాడు.

1504. అల్పురాలు: కొంచెకత్తె.

1505. విశ్వాసము: నచ్చిక, నమ్మకము, నమ్మిక, ప్రత్యయము, భావనము, విసువాసము, విస్రంభము, సంప్రసాదము, సమాశ్వాసము, సౌరత్యము.

1506. నమ్ము (స.క్రి): నచ్చు, పట్టు, విశ్వ(శ్వా)సించు.

1507. **విశ్వాసముగలవాడు:** విశ్వాసి, విసువాసి.

1508. **విశ్వసనీయుడు:** ప్రత్యాయితుడు, విస్వాసపాత్రుడు, విశ్వాస్యుడు.

1509. **అవిశ్వాసము:** అపనమ్మకము, అపనమ్మిక, పొచ్చెము, బెదరు.

1510. **విశ్వాసఘాతకుడు:** విశ్వాసఘాతి.

1511. **సహనము:** ఉపశాంతి, ఓపిక, ఓపు, ఓరిమి, ఓరువు, క్షమ, క్షాంతి, తాల్మి, తాలిక, తితిక్ష, తేకువ, ప్రత్యవమర్షము, మర్షము, సంవరము, సమ్మర్షము, సహనము, సయిపుడు, సాహసము, సైపు, సైరణ, స్థైర్యము.

1512. **సహించు (స.క్రి):** క్షమించు, క్షమియించు, తాలిమిడు, మన్నించు, లోగొను, సైపు, సైరించు.

1513. **దుస్సహము:** అసహ్యము, బరువు, విసిమాలు, విసుగు, వెక్కసపాటు, వెక్కసము.

1514. **ఓర్పరి:** ఓరుపరి, క్షంత, క్షమావంతుడు, క్షమి, క్షమిత, తాలిమికాడు, తితుక్షువు, తైతిక్షుడు, సహనశీలి, సహనుడు, సహిష్ణువు.

1515. **వినయము:** అడ(ణ)కువ, అనతి, కుఱుమట్టము, తానకము, నమ్రత, నిభృతము, మందట, మేవడి, విధేయత, వినతి, వినమ్రత, వియ్యము, సంప్రశ్రయము, సుమాళము.

1516. **వినయవంతుడు:** అనుబంధుడు, ఆశ్రవుడు, నమ్రుడు, విధేయుడు, వినయగ్రాహి, వినయభాజుడు.

1517. **వినయవతి:** వినతాంగి.

1518. **అందము:** అంగము, అంగు, అమరిక, అవుసు, ఒడికము, ఒప్పిదము, ఒప్పు, ఒమ్మిక, ఒఱపు, ఒసపరితనము, ఔసు, కపురు, కామనీయకము, కైపు, కొమరు, కోపు, కోమలికము, గరగరిక, గొనబు, చంగము, చందము, చందు, చక్కదనము, చక్కదము, చక్కన, చారిమము, చెన్ను, చెలువము, చెలువు, చొకారము, చొక్కటము, జాను, జిలుగు, తీవి, తిన్నదనము, తెఱగు, త్రెవ్వన, నునువు, నలుపు, నిక్కు, నెయ్యము, నెఱి, పగటు, పస, పసిమి, పాటన, పురులు, పొంకము, పొతవు, పొన్నారి, పొలుపు, పోడిమి, ప్రసన్నదనము, బయిసి, బెడంగు, బెళుకు, బైసి, భానువు, భ్రాజాథువు, మట్టు, మవ్వము, మురిపెము, మురువు, మెలపు, రంగు, రతము, రమణ, రహి, రాణ, రూపము, రూపు, వన్నె(నియ), వాసి, విన్నాణము, విలాసము, శీలము, శుభ, శోభ, శోభనము, సంచు, సంస్థానము, సరవి, సవరదనము, సవరన, సవురు, సిస్తు, సుందరము, సొంపు, సొగసు, సొబగు, సోయగము, సౌందర్యము, సౌభాగ్యము, సౌరు, సౌష్ఠవము, స్వరూపము, స్వాదువు, హరువు, హవణిక, హవణు, హవుసు, హొయలు, హొరంగు, హొసు.

1519. **అందగాడు:** ఇంపగువాడు, ఎమ్మెకాడు, ఒఱపరి, ఒఱపులాడు, ఒసపరి, ఒసపరికాడు, ఔసుకాడు, కమనుడు, కామనుడు, కామరూపి, కామరూపుడు, గొనబుకాడు, చంగుడు, చక్కనయ్య, చక్కనివాడు, చూపరి, చెన్నుడు, చెలువుడు, పుణ్యవంతుడు, ప్రాప్తరూపుడు, బాగరి, మనోజ్ఞుడు, మనోహరుడు, ముద్దులాడు, రూపరి, రూపసి, వామిలుడు, వితనువు, శుభాంగుడు, శ్రీలుడు, సకరుణుడు, సింహసంహననుడు, సుందరుడు, సురూపుడు, సూటుకాడు, సొగసుకాడు, సొబగుడు, సౌందర్యవంతుడు, హొయలుకాడు, హొసుకాడు.

1520. **అనాకారి:** అందవికారి, ఇబాసొరి, ఎబ్బె, కురూపి.

1521. **అందకత్తె:** అందకత్తె, ఎమ్మెలాడి, ఒప్పులకుప్ప, ఒప్పులాడి, ఒఱపులాడి, ఒసపరి, నిగ్గులాడి, నాణెకత్తె, రూపరి, రూపసి, సింగారి, సొగసుకత్తె, సొగసులాడి, సొబగులాడి, హొసుకత్తె.

1522. **శోభ:** అన్ను, ఓజు, కకుప్పు, చికిలి, ఛవి, చాయ, తేవ, బయిసి, బైసి, మెఱవడి(ణి), శ్రీ, సుషమ.

1523. **శోభిల్లు (అ.క్రి):** ఒప్పు, ఇంపెసలారు, డాలించు, నలువందు, నలువమరు, పరిఢవిల్లు, పొంకించు, పొనరారు, బెడగొందు, మెఱయు, రమణకెక్కు, రమణించు, శోభించు, సొబగుమించు.

1524. **మనోహరము:** అన్నువ, అభిజాతము, అభిరామము, అభిరూపము, ఆరజము, ఇంపు(ంబు), ఇమ్ము, ఎమ్మె, ఎసకము, ఒనరిక, ఒయ్యరము, ఓయారము, కమనీయము, క్రమము, కలికి, కూబరము, కొమరు, గమకము, చారువు, చికిలి,* చిటి,

చిత్రము, చిన్నా(న్న)రి, చిన్నారి పొన్నారి, చిని(న్ని), చూపుడు, చొక(క్క), చొక్కటము, చొక(క్క)ము, చొకా, తిన్న, తిన్నన, తేలిక, దీను, దేసి, నయగారము, నాణెము, నిగవు, నిద్దము, నిద్దా, నినుపు, పరువము, పసందు, పూసకట్టుము, పొతవు, పొత్తువు, పొన్నారి, పోడి(డి), పోడిమి, ప్రసన్న, బందురము, బిత్తరము, బృందారము, బృందిష్టము, మంజులము, మంజువు, మనోజ్ఞకము, మనోజ్ఞము, మనోరంజనము, మనోరమము, మాను, మాసరము, మిటారము, రమణీయము, రమ్యము, రాణ, రుచిరము, రుచ్యము, లలితము, వణికము, వయా(య్యా)రము, విచిత్రము, విదగ్ధము, విన్నాణము, విమలము, వేడబము, సజ్జకము, సలలితము, సావి, సుషమ, సౌమ్యము, హరువు, హవణిక, హవణు, హొరి, హృదయంగమము, హొన్ను, హొంప.

1525. విలసిల్లు (స.క్రి): ఒప్పు, చెలగు, చవుకలించు, చౌకలించు, తవణిల్లు, తవణించు, నివ్వటిల్లు, పొలుపొందు, పొల్చె(లుపె)సలారు, రవణించు, రహించు, రాణించు, రాణిల్లు, హవళించు.

1526. సుకుమారము: కోమలత, కోమలము, గోము, నయము, నవకము, పేశలము, బాలేయము,ముప్వము, మృదువు, శూకకము, శూకము, సోమాలము,

1527. శ్రేష్ఠము: అగుర్వు, అగ్ర్యము, అవదాతము, ఉత్తమము, ఉత్తాలము, ఉత్కృష్టము, ఉదాత్తము, జతనము, జాత్యము, తలమిన్న, నాడికము, నాణె(డె)ము, నాణ్యము, నికరము, నిగ(గా) రము, నిద్దా, పంతు, పరము, పారమ్యము, పెద్ద, పేరు, ప్రకృష్టము, ప్రవరము, ప్రశస్తము, ప్రాగహారము, ప్రాగ్ర్యము, భద్రము, మానికము, మిక్కిలి, మిన్న, మిహి, మీసరము, మేటి, మేలిమి, మేలు, మేలుబంతి, యోగ్యము, రకము, లగ్గు, లెస్స, వరము, వరిష్ఠము, వావిరి, వాసి, విప్పు, శస్తము, శ్రేయము, సత్తు.

1528. శ్రేష్ఠార్థవాచకాలు: తల్లజము, ప్రకాండము, మచర్చిక, మతల్లి, మతల్లిక, మత్తల్లి, రాజము, లలామ, లలామము.

1529. శ్రేష్ఠార్థసూచకాలు: అవతంసము, ఋషభము, కుంజరము, నాగము, పుంగవము, మణి, మదహస్తి, రత్నము, వ్యాఘ్రము, శార్దూలము, సింహము.

1530. శ్రేష్ఠుడు: అగ్రయాయి, అగ్రసరుడు, అగ్రిముడు, ఒడయడు, కేతువు, గ్రామణి, దిట్ట, దేవర, దొర, దురంధరుడు, ధురీణుడు, ధుర్యుడు, ధృష్టువు, ధౌరేయుడు, ద్విజుడు, నృగవుడు, నృపుంగవుడు, పరాత్పరుడు, పవరుడు, ప్రష్ఠుడు, ప్రాగ్రసరుడు, మాసటి, మాసటీడు, మేటరి, మేటి, మేలుబంతి, యువ, వరీయుడు, వరుడు, విభుడు(వు), వృషభుడు, శిష్టుడు.

1531. ఔన్నత్యము: అతిశయము, అరూఢి, ఉచ్ఛ్రాయము, ఉన్నతి, ఎత్తరము(వు), ఎత్తు, ఒలవి, ఔన్నతి, తుంగత, నిక్కు, నిక్కుడు, పాటి, పెంపు, పెక్కువ, పొడవు, ప్రవృద్ధి, వాసి, వీక, శేవము, సముత్కర్షము, సముత్సేధము, సమున్నతి.

1532. ఉన్నతము: ఉచ్చము, ఉరాణి, ఊర్ధ్వము, ప్రాంశువు, మిడి.

1533. ఉచ్చస్థితి: ఉన్నతస్థితి, ఉన్నతి, పదవి, విభవము, సంప్రతిష్ఠ.

1534. దుస్థితి: దుస్థ, పాటు.

1535. గొప్ప/గొప్పతనము: గరిమ, గారవము, ఘనత, తలుసంటి, దొడ్డతనము, పెంపు, పెనుపు, పెమ్మె, పెరిమె, పొడవు, ప్రభావము, మంతు, మహత్వము, మహాత్మ్యము, మహిమ, మేటి, మోతుబరు, రపణము, లంబు, వాసి, విభూతి, సంగ్రహము.

1536. గొప్పది: అఖర్వము, అలఘువు అస్తోకము, ఉక్కడము, ఉదీర్ణము, ఉరవు ఊర్జితము, ఘనము, జగ(గా), దొడ్డ, నిగరము నెఱ, పొంకము, బటారము, బడా, బ్రాతి మహత్తు, హొర్ము(రుము)త్తు.

1537. గొప్పవాడు: ఉచ్చిరస్కుడు, ఉచ్ఛిరుడు, ఉన్నతుడు, గబ్బి, గఱువ, ఘనుడు దొర, పందెకాడు, పెంపరి, పేరిమికాడు ప్రోడ, మహత్తరుడు, మహనీయుడు, మిక్కిలివాడు, విభుడు(వు), విశేషుడు, వెగ్గలీడు హేమాహేమీలు (ని.బ).

1538. గౌరవము: అభిగ్రహము, అభ్యుత్థనము, ఉగ్గడు, ఉపచారము, గరువము, గార

వము, గోము, డంబు, తేకువ, పంక్తి, పరువు, పురస్కారము, పురస్కృతి, పురస్క్రియ, పురుడు, పురులు, పెంపు, పెద్దఱికము, పేర్మి, పోడిమి, ప్రతిపత్తి, ప్రతిష్ఠ, బవిసి, బెట్టు, బెత్తు, బైసి, మన్నన, మన్నిక, మర్యాద, మానము, మిన్నతి, మెఱవడి, లాగు, వన్నె, వలను, వ్రేకదనము, సంభావన, సంభ్రమము, సత్కర్మము, సత్కారము, సత్కృతము, సత్కృతి, సత్క్రియ, సన్మానము, సపర్య, సమ్మానము, హల్లోహలము.

1539. గౌరవించు (స.క్రి): అనునయించు, అభిమానించు, ఆదరించు, ఆరాధించు, గౌరవించు, పూజించు, పెద్దసేయు, బహూమానించు, మంచు, మన్నించు, మెచ్చు, సంభావించు. సత్కరించు, సన్మా(మ్మా)నించు.

1540. అగౌరవము: అనాదరము, ఎల్లిదము, ఒల్లబోక, చిన్నతనము, తలవంపు, స్తోభము.

1541. గౌరవహీనుడు: పరువిడి, బాడుగోలు, బైసిగాడు, మన్నంగొఱడు, మానహీనుడు, విజిహ్మడు.

1542. పూజ్యుడు: ఆర్యకుడు, ఆర్యమిశ్రుడు, ఆర్యుడు, కుల్యుడు, గౌరవనీయుడు, గౌరవార్హుడు, తీరుపరి, పూజనీయుడు, పూజితవ్యుడు, పెద్ద, ప్రతీక్ష్యుడు, ప్రముఖుడు, భట్టారకుడు, భదంతుడు, మాన్యుడు, మేరమానిసి.

1543. పూజితుడు: అంచితుడు, అపచితుడు, అభ్యర్చితుడు, అర్చితుడు, అర్హితుడు, నమసితుడు, నమస్యితుడు.

1544. పూజింపబడనివాడు: అపచాయితుడు.

1545. ఆదరము: ఆదరణము, ఆదరికము, ఆదృతి, పోణిమి, మన్నన.

1546. ఆదరించు (స.క్రి): అదుకొను, గర్భీకరించు, చేకొను, చేరదీయు, మన్ననచే(సే)యు, మన్నించు, లెక్కసేయు, సంభావించు, సడ్డసేయు.

1547. అనాదరము: అనాదృతము, అలక్ష్యము, అవగ్రహణము, అవహేల, ఆలము, ఉపేక్ష, ఒల్లమి, ధీతి, పరిభూతము.

1548. అనాదరించు (స.క్రి): అలక్ష్యముచేయు, ఎగ్గించు, నిరసించు, నిరాదరించు.

1549. ఉదాసీనత: అనాస్థ, ఉదాసము, ఉదాసీనత్వము, ఉదాసీనము, ఒప్పరికము, ఔదాసీన్యము, ఔదాస్యము, కన్నడ, కన్నడ(ళ)వు, తరితీపు, పరాకు, మందెమేలము.

1550. ఉపేక్షించు (స.క్రి): అశ్రద్ధచేయు, ఉదాసించు, కన(న్న)డించు, త్రోసిపుచ్చు, పరాకుచేయు, పాలార్చు.

1551. అలక్ష్యముసేయు (స.క్రి): అవకర్ణించు, ఎత్తివేయు, క్రేడించు, తృణీకరించు, నిర్లక్ష్యముచేయు, పిఱువెట్టు, పెడచెవినిబెట్టు, కొనక, సడ్డించు, సురాలించు.

1552. ప్రసిద్ధి/ప్రసిద్ధము: అభిఖ్యానము, ఎన్నిక, ఖ్యాతి, గణుతి, గుఱుతు. చణము, చాటువ, టంకారము, నెగడ్త, పద్దు, పరిఖ్యాతి, పెమ్మి, పెరిమి, పొగడు, ప్రకటము, ప్రకాశము, ప్రఖ్యాతి, ప్రతిఖ్యాతి, ప్రతిష్ఠము, ప్రతీతి, ప్రాకటనము, ప్రాకట్యము, ప్రాకాశ్యము, ప్రాశస్త్యము, ప్రోథము, మంతు, రమణ, రుటము, రూఢము, రూఢి, వన్నె(న్నియ), వహి, విఖ్యాతము, విశ్రావము, విశ్రుతము, వెల్లడి, వెల్లాటకము, సంప్రతీతి, సంశ్రవము, సాటువ, సుప్రతిష్ఠ, హోర.

1553. ప్రసిద్ధికెక్కు (అ.క్రి): ఖ్యాతికెక్కు, క్యాతిగాంచు, ఘనతకెక్కు, చను, తుదితాకు, తేజరిల్లు, నెగడు, పర్చు, పేరగు, పేరుగాంచు, పేరుపడు, పేరెక్కు, పేరొందు, పేర్కొ(రుకొ)ను, పొంపిరిపో(వో)వు, ప్రసిద్ధిపొందు, బిరుదుకెక్కు, మంతకెక్కు, రాసికెక్కు, రూఢికెక్కు, రూపగు, వన్నెకెక్కు, వర్ణనకెక్కు, వాసికెక్కు, వాసిమీఱు, విఖ్యాతమగు, వీనుమిగులు, వెలయు, వెలుగు, వ్రాలు.

1554. కీర్తి: అభిఖ్య, అభిఖ్యానము, అసము, ఎన్నిక, కీరితి, ఖ్యాతి, గుఱుతు, చాటువ, టంకారము, త్రప, నెగడ్త, పరిఖ్యాతి, పెమ్మె, పెరిమె, పేరు, పొగడిక(త), పొగడు, పొగడ్త, ప్రకాశము, ప్రక్య, ప్రఖ్యాతి, ప్రతిఖ్యాతి, ప్రతిష్ఠ, ప్రతీతి, ప్రథ, ప్రథితి, ప్రశస్తి, ప్రసంఖ్యానము, ప్రసిద్ధత, ప్రసిద్ధి, ప్రాకట్యము, ప్రాకాశ్యము, భగము, యశము(స్సు), రమణ, రహి, వన్నె(నియ), వహి, వాసి, వాహిని, విఖ్యాతి, విశ్రావము, విశ్రుతి, వెల్లడి, వెల్లాటకము,

శ్రవణము, శ్రవము, శ్రీ, శ్లోకము, సంప్రతీతి, సంశ్రవము, సమజ్య, సమజ్ఞ, సమాఖ్య, సవతు, సాటువ, సుప్రతిష్ఠ, సౌశ్రవసము, హోర.

1555. ప్రఖ్యాతము (విణ): కీర్తితము, ప్రతిష్ఠము, ప్రతీతము, ప్రథితము, ప్రశస్తము, ప్రసిద్ధము, వాటము, విఖ్యాతము, విశ్రుతము.

1556. అపకీర్తి: అపఖ్యాతి, అపప్రథ, అపయశము, అపవాదము, అప్రతిష్ఠ, కళ, దుర్యశము, దుర్వాదము, పోనాట, రట్టు, సడి.

1557. కీర్తిశాలి: ఖ్యాతుడు, ప్రఖ్యాతుడు, ప్రతీతుడు, ప్రథితుడు, ప్రసిద్ధుడు, యశస్వి, విఖ్యాతుడు, విజ్ఞాతుడు, విశ్రుతుడు, శ్రీమంతుడు, శ్రుతకీర్తి.

1558. అప్రసిద్ధుడు: అనామకుడు, పన్న.

1559. దానము: అంహతి, అతిసర్గము, అభిసర్జనము, అర్పణము, ఈవి(గి), దత్తము, దత్తి, దాయము, దార, నిర్వపనము, నిర్వాపణము, పంచలాంగలకము, పుడికిరింత, పుడిగ, పుడుకు, పెట్టుడు, ప్రదానము, ప్రాదేశనము, విడుపు, వితరణము, వితీర్ణి, విశ్రాణనము, విహాపితము, విహాయితము, సంప్రదానము, సత్రము, సని, సాతి, సుకరము, స్పర్శనము.

1560. బలిదానము: ససనము, సహసానము.

1561. దానముచేయు (స.క్రి): దత్తముచేయు, దానమిచ్చు, దారవోయు, ధారపోయు, విడుచు.

1562. ఇచ్చు (స.క్రి): అందించు, అందిచ్చు, అప్పనచేయు, అర్పణచేయు, అర్పించు, ఇడుకొను, ఒసంగు, ఒసగు(వు), చూపు, చెల్లించు, దయసేయు, నడపు, నివేదించు, పుడు(ణు)కు, పుణికరించు, పూన్చు, పెట్టు, ప్రతిపాదించు, ప్రయోగించు, ప్రసాదించు, మన్నించు, విదుర్చు, సమర్పించు.

1563. అప్పగించు (స.క్రి): అర్పించు, ఊఁఅడు, ఒప్పగించు, ఒప్పచెప్పు, ఒప్పనచేయు, ఒప్పనముచేయు, ఒప్పరగించు, దక్కోలుచేయు, దత్తముచేయు, దారవోయు.

1564. దాత: ఈవరి, ఈవికాడు, ఉదారుడు, చాగి, చేగలవాడు, చేపట్టుకుంచము, తెగుదారి, తెగువరి, దత్యుడు, దానకరుడు, దానకర్త, దానపతి, దానశీలుడు, దానశూరుడు, దానశౌండుడు, దాయకుడు, దాయి, దారువు, దిష్ణువు, దేష్ణువు, ప్రతిపాదయిత, ప్రదాత, ప్రదానకర్త, ప్రదాయకుడు, ప్రదాయి, ప్రది, బహుప్రదుడు, మృష్టేరుకుడు, యజాకుడు, వదాన్యుడు, విందువు, వితరణి, విత్తదుడు, సత్రి, స్థూలలక్షుడు.

1565. దానముపుచ్చుకొనువాడు: ప్రతిగ్రహీత(తుడు).

1566. త్యాగము: అపోహము, ఉజ్జనము, ఉజ్జగింపు, ఉజ్జనము, ఉత్సర్జనము, ఉత్సర్గము, ఉదాత్తము, ఉద్వాసనము, చాగము, తెగము, త్యజనము, దదనము, నిర్యాతనము, నిర్వాపణము, పరిత్యాగము, పరివర్జనము, పరిహారము, ప్రతిపాదనము, ప్రదానము, ప్రాదేశనము, మోక్షణము, విఘాతము, విడుపరితనము, విడుపు, వితరణము, విలంభము, విశ్రాణనము, విసర్గము, విసర్జనము, సంప్రదానీనము, సంవిభాగము.

1567. త్యజించు (స.క్రి): అజ్జగించు, ఉజ్జనచే(సే)యు, ఉడుగు(వు), ఉత్సృజించు, ఉదలు, ఉదల్చు, ఉద్యాపనచేయు, ఎగజోపు, ఎగవిడుచు, ఎడమించు, ఎడలు, ఓసరించు, కట్టిపెట్టు, కడచేయు, కడనుంచు, కడపు, ఖేటించు, చేవదలు, తక్కు, తొలఁగించు, తొలఁగు, త్రేచు, త్రోయు, దిగద్రావు, దిగద్రోచు, దిగ(గ్గ)నాడు, దిగవిడుచు, దిగవైచు, దూషించు, నిఱుసీగు, నులుము, పరిత్యజించు, పరివర్జించు, పరిహరించు, పలఁగడవైచు, పాయబెట్టు, పాయు, పెట్టు, పోనిడు, పోనొత్తు, పోబుచ్చు, పోబెట్టు, పోవిడుచు, మాను, మాలు(లి)కొను, మీటు, ముగియించు, వక్కరించు, వదలు, వర్జించు, విడగొట్టు, విడజిమ్ము, విడద్రొక్కు, విడద్రోచు, విడనాడు, విడబుచ్చు, విడిచిపెట్టు, విడు, విడ్చు(డుచు), విసర్జించు, వీడనాడు, వీడుకొను, వీడుచు, సంతబెట్టు, సడలు.

1568. త్యాగి: చాగి, విడుపరి.

1569. స్తుతి/పొగడ్త: అంకన, అంకమాలిక, అగ్గింపు, అభినందనము, అభినుతి, అభివర్ణనము, అభిష్టవము, ఈడ, కయివారము, కీర్తనము, కైవారము, కొండాటము, కొనియాట, గడన, గీర్ణి, ధిషణ, నాంత్రము,

నుతి, పణాయ, పణితము, పాంశుచామరము, పాణము, పొగడిక, పొగడికోలు, పొగడిత, పొగడు, పోహణ, ప్రణవము, ప్రణుతి, ప్రతి సంధానము, ప్రశంస, ప్రశంసనము, ప్రశస్తి, ప్రస్తావన, ప్రస్తావము, ప్రస్తుతి, మెచ్చు, మెఱమెచ్చు, వందనము, వందని, వర్ణనము, వికత్థనము, శంస, శస్తి, శ్లాఘనము, శ్లాఘము, సంశబ్దనము, సంస్తవము, సంస్తుతి, సన్నుతి, సాధువాదము, సేవ, స్తవము, స్తవసము, స్తావము, స్తువము, స్తోత్రము, స్తోమము, హోత్ర.

1570. స్తుతించు (స.క్రి): అంకించు, అగ్గించు, అభినందించు, అభినుతించు, అభి వర్ణించు, అభివినుతించు, ఉగ్గడించు, ఉట్టం కించు, ఉత్కర్షించు, ఉపశ్లోకించు, ఎంచు, కీర్తించు, కొండాడు, కొనియాడు, గణించు, గణుతించు, గోసనపుచ్చు, గోసెక్కించు, తెలచు, నుతించు, పరికీర్తించు, పలుకు, పాడు, పిచ్చలించు, పెద్దసేయు, పేర్కొ (రుకొ)ను, పొగ(వ)డు, పోహణించు, ప్రణు తించు, ప్రశంసించు, ప్రస్తుతించు, భూష ణచేయు, భూషించు, మెచ్చు, మెచ్చు కొను, మెఱమెచ్చు, వందించు, వక్కాణించు, వర్ణించు, వినుతించు. శ్లాఘించు, సంకీర్తించు, సంభావించు, సంభూషించు, సంశ్లాఘించు, సంశ్లోకించు, సంస్తుతించు, సన్ను(న్ని)తించు, సముద్ఘోషించు, స్తోత్రముచేయు.

1571. ముఖస్తుతిచేయు (స.క్రి): ఊటించు, చెల్లించు.

1572. ఆత్మస్తుతి: ఆత్మశ్లాఘము, ఆత్మో త్కర్ష, రజ్జు.

1573. అభినందనము: అభినందన, స్వస్తి వాచకము, స్వస్తివాచ్యము.

1574. అపనింద: అప(వ)దూఱు, అపనె పము, అపవాదము, అప(వ)సడి, అభాండము, అభిశస్తి, అభిశాపము, కొడిమె, గోసు, దిసంతు, దుర్వాదము, దూసరి, నింద, నీలాపనింద, పలుకు, పుకారు, పెఱసుద్ది, ఱొచ్చు, వదంతి.

1575. నింద/తిట్టు: అగడు, అధిక్షేపము, అభిశంసనము, అభిషంగము, అవక్రోశము, అవగీతము, అవాచ్యము, ఆక్రోశము, ఆక్షార ణము, ఆక్షేపము, ఆట, ఆడిక, ఆడికోలు, అరు, అరుదూఱు, అఱడి, ఈసడము, ఈసు, ఉపక్రోశనము, ఉపక్రోశము, ఉపాలం భనము, ఉపాలంభము, ఉప్పత, ఉల్లుంఠనము, కలంకము, కలక, కారుకూత, కాఱి(ళి), కుత్స, కుత్సనము, క్షేపము, గర్హ, గర్హణము, గర్హసేత, గాలి, గోసు, చకారగుళ్ళు, చీవాట్లు, డొగరు, చిట్టువాటు, తూలు, తెగడు, తొచ్చె(చ్చియ)ము, దిసంతు, దురాలాపము, దుర్భాష, దూఱు, దూషణ, దూష ణము, దెప్పరము, నిష్ఠూరము, పరిఘోషము, పరి(రీ)వాదము, పర్యనుయోగము, పలుగూ తలు, ప్రబ్బు, ప్రయి(య్య), ప్రల్లదనము, ప్రెయి, బన్నము, బూతు, బెడద, బెడిదము, బెరజము, మాట, రజ్జు, రట్టడి, రట్టు, రీజ్య, రోతలు, ఱవ్వ, ఱొచ్చు, వాగ్దండము, వాదు, విగర్హణ, విగర్హణము, విగానము, విద్ర(ద్రా) వము, విళంగీలు, శాపము, సంతర్జనము, సడి, సాపెన, హ్రేణీయ, హ్రాణీయ.

1576. బూతులు తిట్టుట: బూతాటము.

1577. నిందితుడు: గర్హితుడు, అనింద్యము, అనవద్యము.

1578. తిట్టుబోతు: కద్వదుడు, గర్హ్యవాది, తిట్లమారి, తిరస్కారి, దుర్భాషి, దూఱుడు, దూసరికాడు, సాపెనలమారి.

1579. నిందించు (స.క్రి): అధిక్షేపించు, ఆక్షేపించు, ఎత్తిపొడుచు, చెట్టులాడు, తాక నాడు, తిట్టు, తెంపాడు, దూఱు, దూషించు. దెప్పు, నుగ్గించు, పదరు, పలుకు, ప్రబ్బు, ప్రువ్వదిట్టు, వంకలుదిద్దు.

1580. చులకన: అలకువ, అలతి, ఎల్లిదము, ఏలిదము, లేత, లోకువ, లోను.

1581. తిరస్కారము: అత్యాకారము, అనాదృతము, అపాకరణము, అపాకృతి, అభి భవము, అవగణన, అవధీరణము, అసడ్డ, ఆక్షేపణము, కాకు, కేరడము, గంజము, తిరస్కృతి, తిరస్క్రియ, తృణీకారము, తెగ డిక, త్రోపుడు, ధిక్కారము, ధిక్కృతము, ధిక్క్రియ, నిరసన, నిర(రా)సనము, నిరాకర ణము, నిరాకారము, న్యక్కృతి, న్యక్కరణము, న్యక్కారము, న్యగ్భావము, పద్దు, పాంశసము, ప్రతిరోధము, ప్రతిషేదము, ప్రత్యాఖ్యానము,

యాపనము, రీఢ, లొచ్చు, వహేలనము, విప్రకారము, సమూహ్వాము, సాధిక్షేపము, హేల.

1582. తిరస్కరించు (స.క్రి): అతకడచు, అభిభవించు, అగడించు, ఇంచుమించులాడు, ఉజ్జగించు, ఎగనూడు, ఓరగించు, కడకొత్తు, గయ్యాళించు, గోడగించు, ఛీకొట్టు, ఛీత్కరించు, జవురు, తుటారించు, తూలగించు, తృణీకరించు, తెగ(వ)డు, తొడరాడు, త్రోసిపుచ్చు, త్రోపుసేయు, త్రోసివేయు, దింపులకుదెచ్చు, దిగనాడు, దూటిపుచ్చు, దర్షించు, ధిక్కరించు, నిగ్రహించు, నిరసించు, నిరాకరించు, నుసుగు, నెట్టు, పగటు, పచారించు, పదటుచేయు, పొల్లసేయు, పోనాడు, మురళించు, వెన్నుదన్ను, హావణించు.

1583. తిరస్కారి: నిరాకరిష్ణువు.

1584. తిరస్కృతుడు: అపధ్వస్తుడు, అవగణితుడు, ధిక్కృతుడు, పరిభూతుడు.

1585. వశము: అంకె(కియ), అగ్గము, అధీనము, అనువు, అయత్తము, అవర్జనము, కిందు, క్రిందు, కైవశము, గుజారతు, చేవలతి, జోక, దక్కోలు, పరము, పాలు, మారీపత్తు, మీదు, లోకువ, వలతి, వల్లియ, వసము, వెరపు, సంరక్షణము, స్వాధీనము, హవాలా, హస్తగతము.

1586. వశీకరణము: ఆవర్జనము, ఉపప్రలోభము, సంవర్గణము.

1587. వశమగు (స.క్రి): అధీనమగు, అమ్ముడుపడు, అలవడు, ఒగ్గు, క్రిందుపడు, చిక్కు, తొరగు, దక్కు, దక్కోలుపడు, పడిపోవు, పనుపడు, పాలుపడు, పొల్మ(లుమా)లు, మరుగ, మెత్తబడు, లొంగు, లొగ్గు, ఒగియాడు, లోగు, లోసగు, లోనుపడు, లోబడు, వసపోవు, వెరవుపడు, సంతపడు, స్వాధీనమగు.

1588. అతిక్రమము: అతిక్రమణము, అతిక్రాంతి, అతిపతనము, అతిపాతము, అత్యయము, ఉపాత్యయము, ఉల్లంఘనము, మించుదల, వ్యతిక్రమము.

1589. అతిక్రమించు (స.క్రి): అతకరించు, అతివర్తించు, అన్యథాకరించు, అనఘళించు, ఆక్రమించు, ఉల్లఘించు, ఒత్తరించు, ఏగు, కడచు, క్రమించు, క్రమియించు, గుంపించు, జవదాటు, తప్పు, తలిటియబాలు, తలకడచు, తలమీఱు, తలముదప్పు, త్రోచు, దాటు, పరపరచేయు, మట్టుమిగులు, మట్టుమీఱు, మించు, మిగు(వు)లు, మితిమీఱు, మీఱు, మేలమీఱు, వినిర్గమించు, సమతిక్రమించు, సరికడచు, హద్దుమీఱు.

1590. నిషేధము: త్రోపుడు, ప్రతిషేధము, షేధము.

1591. ఏర్పాటు: అచ్చుపాటు, ఉపయమనము, ఉపయమము, ఏరుపాటు, కట్టడ, కట్టు, కట్టుబాటు, కట్టుమట్టు, కల్పనము, క్లప్తి, చక్కటి, నిబంధనము, నిమితము, నియతము, నియతి, నియమనము, నియ(యా)మము, నిర్ణయము, నిర్దేశము, నీతకము, నీతము, నేమకము, నేమము, పడితరము, పరిభాషణము, ప్రకల్పన, ప్రతినియమము, మలియాద, మేర, విధృతి, వ్యవస్థ, సంకేతము, సంవిధానము, సంవ్యూహము, సంస్థానము, సముతుసూత్రము, హరువు.

1592. నియమవంతుడు: నేమగాడు.

1593. ఏర్పడు (అ.క్రి): తిరుగు, రూపగు రూపొందు.

1594. ఏర్పఱచు (స.క్రి): అందగించు అచ్చుకట్టు, అమరించు, అమర్చు(రుచు) ఏర్చు, ఏర్పాటుచేయు, చూపు, నియోగించు నిరూపించు, నిర్ణయించు, నిలుపు, పంపు పదిలపఱచు, పనిగొను, పన్ను, పరికల్పించు పొందుచేయు, విధించు.

1595. నియమించు (స.క్రి): ఏర్పాటుచేయు, కట్టడిచేయు, కుదియించు దిద్దు, నియోగించు, నిర్దేశించు, నేమించు యంత్రించు.

1596. శపథము: అభియోగము, అభిసం అడిక, అశ్రవము, ఒట్టు, క్రియాకారము తోడు, దివ్యము, నియమము, పంతము, ప పరిగ్రహము, పూనిక, ప్రతిజ్ఞ, ప్రతిజ్ఞాతవ ప్రతిజ్ఞానము, ప్రతిన, ప్రతిశ్రుతము, ప్రతిశ్రు ప్రతిశుత్తు, ప్రమాణము, బంధకము, బాడవ బాస, బిరుదు, బైసుక, మాట, వ్రతప శపనము, సంక(గ)రము, సంధ, సంవి సమయము.

1597. ప్రతిజ్ఞావంతుడు: బిరుదులాడు.

1598. శపథముచేయు (స.క్రి): దిబ్బమెత్తు, పంతగించు, పంతమిచ్చు, పందెమాడు, ప్రతినపట్టు, ప్రతిపాలనచేయు, బాసచేయు.

1599. నిష్ఠ: నిర్వహణము, నేమము, పరినిష్ఠ.

1600. నైష్ఠికుడు: పరిణేష్ఠుడు.

1601. సంయమము: నిగృహీతి, నిగ్రహము, ప్రయామము, శాంతి, సంబరము, సంయతి, సంయమనము, సమ్య(మ్యా)యము.

1602. సంయమి: అంతరగ్నుడు, ఇంగితజ్ఞుడు, జితేంద్రియుడు, దాంతుడు, నిగ్రహచిత్తుడు, వినీతుడు, సంయతాత్ముడు, సంయమనుడు.

1603. వైరాగ్యము: ఉత్త్యాగము, ఉపరమము, తిరుగుమొకము, నిర్వేదము, పరాఙ్ముఖత్వము, ప్రత్యాపత్తి, మోరత్రోపు, లేట, విముఖత్వము, విముఖము, విరక్తి, విరాగత్వము, సొలపు, సొలయిక.

1604. సన్యాసము: ప్రవ్రజనము, ప్రవ్రజ్య, ప్రవ్రజము, ప్రవ్రాజ్యము.

1605. సన్యాసి: అనగారుడు, అజవ, అవధూత, ఉత్సంగుడు, ఉదాసి, ఏకదండి, ఏకాంగి, కప్పడి, కర్మంది, కాలగోచిదారి, కావితాలుపు, గోణముదారి, గోసాయి, గోస్వామి, చీవరి, జటి, జోగి, తపసి, తబిసి, తాపసి, తాపసుడు, తీర్థకరుడు, త్రిదండి, దండి, నిరాసక్తుడు, నిర్ముక్తుడు, నీవరుడు, పరమహంస, పరికాంక్షితుడు, పరివ్ర(వ్రా)జుడు, పరివ్రాజకుడు, పరివ్రాట్టు, పారాశరి, ప్రవ్రజితుడు, ఫకీరు, బోడ(డి), బైరాగి, భిక్షుడు(వు), మస్కరి, ముక్తసంగుడు, యతి, యోగి, వజ్రంకుడు, విరక్తుడు, విన్నాణి, వృద్ధవ్రతి, వైరంగికుడు, వైరాగి, వైరాగికుడు, శ్రాంతుడు, సంయతుడు, సాదు, సాధువు, సాధ్వంతుడు, సాన్యాసికుడు, సిద్దుడు, సుతపుడు, సైకితికుడు.

1606. కపటసన్యాసి: తాటదమ్మడు, లింగి, వర్ణలింగి.

1607. సన్యాసిని: కొత్తెమ, జోగి, జోగిణి, జోగురాలు, జోగెత, తపస్విని, తాపసురాలు, ప్రవాజక, పరవాజిత, యోగిని, శ్రమణ.

1608. వైష్ణవసన్యాసి: జియ్యరు.

1609. బౌద్ధసన్యాసి: క్షపణకుడు, క్షపణుడు, శ్రమణుడు, శ్రావకుడు, సార్వుడు.

1610. జైనసన్యాసి: అవధూతుడు, శ్వేతవాసుడు, శ్వేతాంబరుడు.

1611. దిగంబరసన్యాసి: విగరుడు.

1612. విలాసము: అర్జము, ఎమ్మె, ఒయ్యారము, ఓయారము, ఠౌను, గోటు, చిట్టంటుచేతలు, చిన్నియ, చెన్ను, టీకు, టెక్కు, తరితీపు, తెక్కరము, నయగారము, నిక్కు, బటారము, బిత్తరము, బిబ్బోకము, బులుపు, బెరికి, మిటారము,. మిటారింపు, రువారము, రేక, లీల, వగ, వన్నె, సొగసు, సోబె(బియ), సోయగము, హేల, హొయలు, హొరంగు.

1613. కులుకు (స.క్రి): ఉదులకొను, గునియు, గునిసాడు, మురియు.

1614. విలాసవంతుడు: ఎమ్మెకాడు, కోడిగీడు, గోటుకాడు, చిన్నెలాడు, జాణడు, నీటరి, నీటుకాడు, మిటారికాడు, వగకాడు, వగలాడు, వన్నెకాడు, వన్నెకారి, వన్నెలాడు, విలాసపురుషుడు, హొయలుకాడు.

1615. భోగి: కుడుపరి, భోగి, భోగరాయడు.

1616. విలాసవతి: ఎమ్మెలాడి, ఒయా(య్యా)రి, ఒయ్యారిభామ, ఒయారి, కులుకులాడి, గోటుకత్తె, చిన్నెలాడి, టెక్కులకత్తె, టెక్కులాడి, నీటరి, నీటుకత్తె, బమ్మెతకత్తె, బయకారి, బిత్తరి, మిటారి, మిటారికత్తె, మిటుకులాడి, వగకత్తె, వగలమారి, వగలాడి, వన్నెకత్తె, వన్నెలాడి, విలాసిని, శృంగారవతి, సింగారి, హేలవతి.

1617. డంబము: అడిబీరము, అహోపురిషిక, అర్భాటము, డంబాచారము, డంబు, డాంబికము, డాబు, ప్రగల్భము, బడాయి, బలుపు, బీరము, భేషజము, రజ్జు.

1618. బడాయి మాటలు: ఏతులు, గప్పాలు, గొప్పలు, జల్పము, జంబాలు, డంబాలు.

1619. డాంబికుడు: టంకు, డంబాచారి, బడాయిఖోరు.

1620. ఆడంబరము: ఆటోపము, పటాటోపము, పటారము, బటాబూరము, బటారము, బూరము, బేషజము.

1621. లోభము: కక్కుర్తి(తి), పిచ్చపట్టు,

పిసిడి(ని)తనము, పిసినారితనము, ప్రలోభము, లుబ్ధత్వము.

1622. లోభి: అల్పంపచుడు, ఏతరి, కక్కుర్తి(ఱితి)కాడు, కదర్యుడు, కింపచానుడు, కింపచుడు, కీకటుడు, కీనాశుడు, కుముదుడు, కూళుడు, కృపణుడు, చండి, దృఢముష్టి, పినుగు, పిలుగు, పిసినారి, పిసిని, పిసినిగొట్టు, పిసిని వాడు, బంకముచ్చు, మితంపచుడు, లుబ్దుడు.

1623. సోమరితనము: పందతనము, ప్రాల్మా(లుమా)లిక, మాలుగు, సీద్యము, సుస్తి, సోమరిపాటు.

1624. సోమరి: అక్రియుడు, అనుష్ణుడు, అలసుడు, కింక్షణుడు, కుంఠకుడు, కుంఠుడు, గేహేమేహి, చిరక్రియుడు, జామి, తంద్రితుడు, తుందపరిమృజుడు, తొండు, తొండొరు, దీర్ఘసూత్రుడు, దుండుబలి, నలి తిండికాడు, నిరుద్యముడు, నిర్యత్నుడు, పంద, పనిముచ్చు, మందుడు, మారుబోతు, మాలుగుబోతు, మృదువు, శిక్కువు, శీతకుడు, సోమరిపోతు, స్వైరుడు.

1625. విశ్రాంతి: అప(వ)రతి, ఉడ్కు(డుకు)వ, ఊఱట, పరిశ్రాంతి, ప్రశాంతి, విరతి, విరామము, విఱుగడ, విశ్ర(శ్రా)మము, వ్యవధానము, శ్రాంతి.

1626. తీఱిక: ఎసలిక, తీఱుగడ, తీఱుగల, తీఱుపాటు, విరామము.

1627. తొందర/తొందరపాటు: అత్తరము, ఆతురత, ఆత్రము, ఆదుర్దా, తివురు, త్వరితము, పదటము(మి), వేగిరపాటు, వ్యగ్రత, సరభము, హాళహాళి, హుటాహుటి.

1628. ఉత్కంఠ: అయల్లకము, ఉత్కలిక, ఉత్సుకము, ఔత్కంఠ్యము, తమకము, తహతహ, హాలహలకము.

1629. గంభీరము: ఓలము, కవిలము, గంభీరిమ, గభీరము, గభీరిమ, గాంభీర్యము, ధీరము, బిగువు.

1630. అనుకరణము: అనుకర్మము, అనుకృతి, అనుసరణము, విడంబన, విడంబము, సంహర్షణము, సంహర్షము.

1631. అనుకరించు (స.క్రి): బెరయు, విడంబించు.

13. బుద్ధి, జ్ఞానం, స్మృతి, ఆలోచన....

1632. బుద్ధి: కాశు(సు)వు, జ్ఞప్తి, ధీషణ, ధీ, ధీర, నెఱి, మది, మనీష, ప్రజ్ఞ, ప్రజ్ఞానము, ప్రతిభ, ప్రతిభానము, ప్రాజ్ఞి, ప్రేక్ష

1633. సమయోచితబుద్ధి: సంప్రతిపత్తి.

1634. బుద్ధిమంతుడు: ఉద్ఘాటితజ్ఞుడు, కబ్బుడు, చతురుడు, ధీమంతుడు, ధృత్వుడు, ప్రతిపత్తిమంతుడు, ప్రతిభావంతుడు, బుద్ధిశాలి, బుధుడు, మతిమంతుడు, మనీషి, మేధావంతుడు, మేధావి, విందువు, విచక్షణుడు, సంభృతశ్రుతుడు, సచేతనుడు.

1635. జ్ఞానము: అభిజ్ఞానము, అవబోధము, అపతనము, ఆయోగము, ఇంగము, ఉపలబ్ధి, ఎఱుక, ఎఱుకువ, కలనము, చిత్తి, చిత్తు, చేతన, చైతన్యము, తెలుకువ, తెలివి, తెలివిడి, పండ, ప్రతిపత్తు, ప్రతిబోధము, బోధన, బోధము, మతి, మెలకువ, విజ్ఞానము, విత్తి, విద, శాస్త్రము, సంగితి, సంజ్ఞ, సంజ్ఞానము, సంభూతి, సంవిజ్ఞానము, సంవిత్తి, సంవిత్తు, సంవేదము, సత్త్వము, సూక్ష్మదర్శిత, హృల్లేఖము.

1636. జ్ఞానేంద్రియము: ధీంద్రియము, బుద్ధీంద్రియము.

1637. అజ్ఞానము: అచిత్తి, అజ్ఞత, అబోధము, అవిద్య, అహమ్మతి, కాఱు, పిస, ప్రామిడి, బేలతనము, బైజ, మఱుకువ, మఱుపు, మోసము, మోహము, వెడగు, సమ్మోహము, హృప్తి.

1638. అజ్ఞాని: అంబస్తు, అకించిజ్ఞుడు, అజ్ఞుడు, దమ్మడు.

1639. ఆత్మజ్ఞానము: సమ్మతి.

1640. పూర్ణజ్ఞానము: పరిజ్ఞ, పరిజ్ఞప్తి, పరిజ్ఞానము, సంబుద్ధి.

1641. ప్రత్యక్షజ్ఞానము: అధ్యక్షము.

1642. మిథ్యాజ్ఞానము: అధ్యారోపము అధ్యాసము.

1643. యథార్థజ్ఞానము: ప్రబోధనము ప్రమ, ప్రమితి.

1644. శుద్ధజ్ఞానము: చిన్మాత్రము.

1645. సమన్వయజ్ఞానము: సంప్రతిభాసము.

1646. సమ్యగ్జ్ఞానము: ప్రసంఖ్యానము, సంబోధము.

1647. స్మృతిభిన్నజ్ఞానము: అనుభవము.

1648. స్మృతి: అనుబోధము, అనుస్మరణము, అనుస్మృతి, అధ్యానము, జ్ఞప్తి, తలపు, నెమరు, భావనము, సంస్మృతి, స్మరము, స్మారము.

1649. స్ఫురణము: పస, ప్రతిభాసనము, ప్రతిభాసము, స్ఫూర్తి, స్ఫోరణము.

1650. స్ఫురించు (అ.క్రి): ఒలయు, కన్పట్టు, తట్టు, తలిర్చు, తోచు, పరిస్ఫురించు.

1651. స్మరణము: అధ్యయము, తలపు, పరామర్శనము, ప్రతిబోధము, సంవిత్తి, సంస్మరణము.

1652. స్మరించు (స.క్రి): తలచు, పేర్కొను, శీలించు, సంస్మరించు.

1653. స్మరింపజేయు (స.క్రి): తలపజేయు, తలపించు, తలపుచేయు.

1654. తలచు (స.క్రి): అనుకొను, తలపుచేయు, తల్చు, పరిగణించు, పోచు, భావించు, మందలించు, మదించు, మానసించు, సంస్మరించు.

1655. మఱపు: నష్టస్మృతి, విస్మరణము, విస్మృతి.

1656. పరాకు: ఆదమఱుపు, ఏమఱిక, విరాకు.

1657. ఆలోచన: అన్వవేక్ష, అన్వీక్ష, ఎన్నిక, చింతన, తలంపు, తలపు, తలపోత, దీవసము, నిశామనము, ప్రసంఖ్య, భావము, యోచన, వగ, విచారణము, విచారము.

1658. రహస్యాలోచన: మంతనము.

1659. ఆలోచనకలుగు (స.క్రి): బుద్ధిపుట్టు, బుద్ధిపొడము.

1660. ఆలోచించువాడు: ఆలోచకుడు, ఆలోచయిత, ఆలోచి, చింతకుడు.

1661.ఆలోచించుచున్నవాడు: ఆలోచమానుడు, ఆలోచయమానుడు.

1662. ఆలోచించు (స.క్రి): అరయు, ఊహించు, ఎంచు, ఏకతమాడు, ఔగాదను, గణించు, గుఱుతించు, చింతించు, చిత్తగించు, చదుము, తర్కించు, తలచు, తలపోయు, తాటించు, నిదర్శించు, నిబ్బరించు, పట్టు, పర్యాలోచించు, పసరించు, పసరిలు, భావించు, యోచించు, వగచు, విచారముచేయు, విచారించు, వివేకించు.

1663. ఊహ: అనుమ, అనుమితి, ఉజ్జ, ఉత్ప్రేక్ష, ఊహనము, ఊహము, తర్కము, ధ్రువము, ప్రేప్స, భావనము, భావము, హృల్లేఖము,

1664. ఊహించు (స.క్రి): అంచనావేయు, అంచించు, అనుమానించు, ఉజ్జకొను, ఉజ్జాయించు, ఎంచు, మతించు, వితర్కించు, శకించు.

1665. ఊహ్యము (విణ): అనుమేయము, ఊహనీయము, ఊహితవ్యము, తర్క్యము.

1666. అభిప్రాయము: అకూతము, అకూతి, ఆశయము, ఇంగము, ఇంగితము, ఉద్దేశము, కాన్పు(నుపు), ఛందము, డెందము, తలపు, తాత్పర్యము, భావము, మతము, మనసు, సంకల్పము.

1667. ఏకాగ్రత: అవధానము, ఉపధారణము, ధారణే, నిబ్బరము, ప్రణిధి, రంధి, సంవిత్తు, సమాధి.

1668. ఏకాగ్రతకలవాడు: ఏకతానుడు, ఏకసర్గుడు, ఏకాగ్రుడు, ఏకాయనగతుడు, ఏకాయనుడు, ఐకాగ్రుడు.

1669. ఉపాయము: అంగము, అధ్వము, ఇమ్ము, ఉపమ, ఎత్తు, ఎత్తుగడ, ఒడికము, ఒఱపు, ఔపయికము, కీలు, గతి, జిత్తు, తెఱకువ, త్రోవ, దీమ(వ)సము, ద్వారము, నాయము, నిస్తరణము, నిస్తారము, పొందు, భంగి, మందు, మతము, ముఖము, మేవడి, యుక్తి, యోగము, వగ, వజ్జ, వజ్జిర, వలను, వితము, వెంట, వెర(రు)వు, వైనము, వైపు, సంశ్చత్తు, సాధనము.

1670. మాయోపాయము: కైలాటము.

1671. ఉభయార్థసాధకముగు ఉపాయము: తంతు.

1672. ఉపాయశాలి: అనువరి, ఉప

మరి, ఉపేతయుక్తిపరుడు, యుక్తిశాలి, వైరవరి, వైపుకాడు.

1673. ఉపాయహీనుడు: వెరవిడి.

1674. పన్నాగము: ఎత్తు, ఎత్తుగడ, మలుపు, పన్నకము, పన్నిక, పన్నుగడ, సూత్రము.

1675. నేర్పు: అనువు, ఇభనిమీలిక, కందువ, కఱుదులు(ని.బ), కలితనము, కౌశలము, కౌశల్యము, గమకము, చతురత్వము, చతురిమ, చదురు, చదురుదనము, చమత్కారము, చమత్కృతి, చాతుర్యము, జాణతనము, తవరతనము, తేఱుగడ, దాక్షిణ్యము, దాక్ష్యము, దిట్టతనము, ధీమసము, నిపుణత, నిపుణత్వము, నెఱతనము, నేరిమి, నైపుణము, నైపుణ్యము, పటిమ, పరిణిష్ఠ, పరిపాకము, పస, పాటవము, పుంభావము, పోహణ, ప్రగల్భత, ప్రవీణత, ప్రాగల్భ్యము, ప్రావీణ్యము, ప్రోఢతనము, ప్రోఢి, ప్రోహము, ప్రౌఢి, ప్రౌఢిమ, ప్రౌఢిమము, మెలకువ, మెల(లు)పు, యోగ్యత, వలను, వల్ల, విడంగము, విన్నాణము, విన్ననువు, విదగ్ధత, వైదగ్ధి, వైదగ్ధ్యము, సంహారము, సాదన, సుప్రయోగము, సూక్ష్మత, సౌకర్యము, సౌష్ఠవము, హేవాకము.

1676. నేర్పరి: అణుకుడు, అనువుకాడు, అభిజనుడు, అభిజ్ఞుడు, అలంకర్మీణుడు, ఒయ్యారి, కతకారి, కఱుదులాడు, కల్య, కృతకర్ముడు, కృతముఖుడు, కృతహస్తుడు, క్షేత్రజ్ఞుడు, గద్దఱి, చంగుడు, చంచురుడు, చతు(దు)రుడు, చదురులాడు, జాణ, జాణడు, జూటకాడు, తవర, దక్షుడు, దిట్ట, ద్రావకుడు, నదీష్ణుడు, నాగరకుడు, నిపుణుడు, నిష్ణాతుడు, నిష్ణుడు, నెప్పరి, నెర(ఱ), నెరవరి, నెఱవాది, నెఱవు, నేరుపుకాడు, నేరుపులాడు, పంచముడు, పటువు, పదిలుడు, పరిణిష్ఠుడు, పారంగతుడు, పారగుడు, పారదృశ్వుడు, ప్రతిపత్తిమంతుడు, ప్రవీణుడు, ప్రోడ, ప్రోడడు, ప్రౌఢు(ణ)డు, వటగ, వటర, వన్నెకాడు, వలతి, విచక్షణుడు, విజ్ఞుడు, విదగ్ధుడు, విన్నాణి, వైజ్ఞానికుడు, సమర్థుడు, సువిత్తు, హస్తవంతుడు, హొంతకారి.

1677. నేర్పులాడి: అభిజ్ఞురాలు, ఖోటి, చదురు, చదురాలు, జాణ, జాణెత, తెలివికత్తె, నెఱజాణ, నేర్పరి, ప్రవీణురాలు, ప్రాజ్ఞ, బుద్ధిమతి, విదగ్ధ.

1678. సామర్థ్యము: కలితనము, చాలిక, చాలుబడి, నలి, నలుపు, నెఱతనము, పగ్గె, పురవు, పర్యాప్తము, పోడిమి, ప్రాయి, బండవలము, బండాలము, బిరుదుతనము, లావు, వగ, సంభవము, సంభావన, సంస్కారము, సమర్థన, సమర్థనము, సముద్యోగము.

1679. సమర్థుడు: అలంభూష్ణువు, కలికరి, గట్టివాడు, చాలువాడు, చేతకాడు, దంట, దక్షిణుడు, దక్షుడు, దిట్ట, దిట్టడు, పటువు, ప్రవణుడు, ప్రాజ్ఞుడు, బలియుడు, బిరుదు, వతర, వటారి, వరదుడు.

1680. అసమర్థుడు: ఎంబన్న, కానివాడు, ద్రాబ, బడుగు.

1681. వివేకము: తెలుకువ, పెద్దఱికము, వలను, విచారము, వివేచనము.

1682. వివేకి: అర్థజుడు, తెలివికాడు, ప్రోఢ, విచక్షణుడు, విచారశీలుడు, వివరి, సుచక్షువు, సచేతనుడు.

1683. అవివేకము: బొడ్డిగము, వెడగుదనము, వెట్టి.

1684. అవివేకి: నిర్వివేకుడు, పాలసుడు, పినుగు, బండ, బిడుగు, బుద్ధిహీనుడు, బేల(లు), బేలరి, భేలుడు, మందమతి, మత్తికాడు, మూహిరుడు, యథాగతుడు, యథాజాతుడు, వటరుడు, విచేతనుడు, విమతి, వివేకహీనుడు, వెంబర, వెంబరవిచత్తు, వెక్కలి, శిలీముఖుడు.

1685. మొండితనము: పెంకెతనము, పెడసరము, బండతనము, మకురు, మకురుతనము, స్తబ్ధి, హఠము.

1686. మూర్ఖము: పిసాళి, బాలము, బెడగు, మూషము, మొక్కలము, మోర(ఱ)కము, విదుగ్ధారము.

1687. మూర్ఖత్వము: బాలసము, ముదిగారము, ములుచదనము, ముష్కరత్వము, మూఢత్వము, మొక్కలపాటు, ముప్పేతతనము, మొఱకుదనము, మౌఢ్యము, మౌర్ఖ్యత్వము, శౌంఠ్యము.

1688. మూర్ఖుడు: అకృతబుద్ధి, అకృతాత్ముడు, అడిబండ, అబ్బకాడు, అర్భకుడు అవ్యక్తుడు, ఇబ్బంది, ఉక్కివుడు, ఉక్కీడు ఎడ్డె, ఎద్దుమొద్దు, కఱటి, కుంఠుడు, కూళడు కొయ్య, కొయ్యనగాడు, ఖట్వాప్లుతుడు, ఖట్వా

రూఢుడు, గాలోడితుడు, చండి, చండిపోతు, ఢింభుడు, తెంపుంబడి, దుర్విదగ్ధుడు, దేబె, దేవానాంప్రియుడు, ద్రాపుడు, ద్రాబ, నిగ్గడి, నిర్గ్రింధుడు, పాలసుడు, పెచ్చారి, పెడసరకట్టె, పెళుచు, ప్రతిఘుడు, బర్బరుడు, బాలకుడు, బాలిశుడు, బెఱుకువాడు, బొడ్డగీడు, బొప్పడు, మంకు, మంకుబోతు, మందుడు, మకురు, మడియడు, మాఘుడు, ముమ్మొాటు, ముల్చ (లుచ), ముష్కరుడు, మూఢుడు, మొండరి, మొండి, మొండికట్టె, మొండీడు, మొక్కలి, మొక్కలీడు, మొద్దడు, మొద్దు, మొప్పె, మొఱకు, మొఱకుడు, మోడు, మోఱకు, మోఱకుడు, లోచకుడు, వివరిణుడు, వెంగలి, వెంగలివిత్తు, వెంబరవిత్తు, వెకలి, వెడగు, వైధేయుడు, శఠుడు, శీనుడు, శుంఠ, శుంఠకాయ, శుంఠుడు, హరిప్రియుడు, హొండుడు.

1689. **మూర్ఖురాలు:** అవ్యక్తురాలు, బొడ్డి, మంకుబోతు, మట్టైత, మోఱకకత్తె.

1690. **జాగ్రత్త:** అనిద్ర, కనుకని, జతనము, జాగరూకత, తిన్నదనము, త్రాణ, ప్రజాగరము, బద్రము, భద్రము, మెలకువ, మెలపు, సావధానము, హవణిక, హవణు.

1691. **భద్రపఱచు (స.క్రి):** ఇల్లడపెట్టు, ఇల్లడపడు, జాగ్రత్తచేయు, పదిలపఱచు, పదిలించు.

1692. **జాగరూకుడు:** అప్రమత్తుడు, కృతావధానుడు, జాగరి, జాగరిత, పదిలుడు, మెలకువకాడు, సావధానుడు.

1693. **అజాగ్రత్త:** అనవధానత, ఏమఱిపాటు, పరాకు.

1694. **హెచ్చరిక:** ఎచ్చరిక, బరాబరి, బరాబరిక.

1695. **హెచ్చరించు (స.క్రి):** ఎచ(చ్చ)రించు, ఎచ్చరికించు, పరాకుచేయు, పలుకరించు, మందలించు, మస్తరించు, మూదలించు, సంబోధించు.

1696. **శ్రద్ధ:** అక్కఱ, అస్థ, పరువడి, పెనకువ, బాతి, బాళి, సమవధానము.

1697. **శ్రద్ధగలవాడు:** అక్కఱగండడు, శ్రద్ధాళువు.

1698. **అశ్రద్ధ:** అసడ్డ.

1699. **ఆసక్తి:** అభిరుచి, అభిష్వంగము, అదట, ఆసంగము, ఆసంజనము, ఆసత్తి, ఉత్కంఠ, ఉబలాటము, కుతూహలము, తగులము, తగు(వు)లు, తమి, తహతహ, తిగు(వు)ట, నంటు, నిరతి, నెమ్మి, నెయ్యము, పేర్మి, ప్రసంగము, బ్రాతి, భరము, మక్కువ, మచ్చిక, రహి, రాణవళావళి, వేడుక, వ్యసనము, శ్రద్ధ, సంశ్రయణము, సంశ్రయము, సంసక్తి, సక్తి, సడ్డ, హోళి.

1700. **ఆసక్తుడు:** పరాయణుడు, ప్రవణుడు, లోలుడు, వ్యాసక్తుడు, సేవి.

1701. **ఉత్సాహము:** అంగద, అగ్గలిక, అగ్గలికము, అచ్చలము, అరడము, ఉబ్బు, ఉవ్వాయి, ఊర్జస్సు(ము), ఓజ, కొమ్ము, చెలంతు, జోక, ఢాక, తేకువ, దర్పము, దీమసము, దోహలము, నలి, నెఱి, పసిగ, ప్రాఖర్యము, ప్రోత్సాహము, ప్రోది, బరవసము, మవ్వము, మొక్కలము, లలి, వసి, విరమోపకము, వీక, సొంపిరి, హోళి.

1702. **మిక్కిలి ఉత్సాహవంతుడు:** ఊర్జస్వలుడు, ఊర్జస్వి.

1703. **ప్రోత్సహించు (స.క్రి):** ఎత్తులిడు, ఎసగొల్పు, ఎసపెట్టు, కడగించు, పురాయించు, పురికొల్పు, మొగకొల్పు, హెచ్చరించు.

1704. **ప్రేరణము:** అధిక్షేపము, ఉసి, క్షేపము, డీకు, దీకు, నోదనము, ప్రయుక్తి, ప్రేరేపణ, సవము.

1705. **ప్రేరేపించు (స.క్రి):** ఉసిగొల్పు, ఎక్కడు, ఎక్కులుపె(బె)ట్టు, ఎక్కొలుపు, ఎగగొలుపు, ఎగబోయు, ఎత్తుపె(వె)ట్టు, ఎక్కొలుపు, ఎసకొల్పు(లుపు), ఎసపెట్టు, ఓజగొల్పు, కొలుపు, గొనకొలుపు, డీకొలుపు, నూలుకొల్పు(లుపు), పురికొల్పు, పురియెక్కించు, పూనించు, పెడ(ర)రేచు, ప్రేరించు, ప్రేరేచు, బరివిడుచు, రేచు, లావెక్కించు.

1706. **ప్రేరకుడు:** చోదకుడు, నోత్త, నోదకుడు, నోదయిత, ప్రచేత, ప్రయోక్త, ప్రయోగి, ప్రేరేపకుడు, సవము.

1707. **ప్రయత్నము:** అధ్యవసానము, అనుయోగము, అభోగము, అస్థ, ఉద్యతి, ఉద్యమము, ఉద్యోగము ఎత్తికోలు, కడ(ణ)క,

కదలిక, గమకము, గురణము, గోరణము, జతన, జతనము, జతను, జిగీష, తొడరువు, దీమసము, నూకు, పటాహము, పరాక్రమము, పూనిక, పూన్కి, పూవుపొదలిక, ప్రణిధానము, ప్రయాసము, ప్రయోగము, బాళిభగము, మునుకువ, మేకోలు, మేగలి, యతనము, యత్నము, యోగము, విచేష్ట, వీక, సంగ్రహము, సంజోక, సంయమము, సజ్జనము, సజ్జు, సన్నహనము, సన్నాహము, సమవధానము, సమయోగము, సమారంభము, సముత్థానము, సముదయము, సముద్యమము, సముద్యోగము.

1708. ప్రయత్నించు (అ.క్రి): అడరు, అప్పళించు, ఉంకించు, ఉత్స(త్సా)హించు, ఉదియగొను, ఉదియసేయు, ఉద్యమించు, ఉద్యోగించు, ఊంకించు, ఊకు, ఎత్తికొను, ఒడికట్టు, కడ(ణ)గు, కదలు, కాలుసాచు, కొనుకొను, క్రియగొను, గమకముగొను, గమకించు, గుఱుకొను, గొనకొను, చాగు, జతనపడు, తక్కొను, తఱిగొను, తలకొను, తలకొలుపు, తివురు, తువుకొను, తొడగు(ంగు), దట్టించు, నిగుడు, నుసలు, నూల్కొ(లుకొ)ను, నెగడు, నెట్టుకొను, పట్టు, పదపడు, పనిగొను, పనుపడు, పన్ను, పొఱు, పొల్పడు, పురికొను, పూనికగొను, పూను, పూనుకొను, పీటనపెట్టు, పైకొను, పైబడు, ప్రవర్తిల్లు, బలయు, బాళిపట్టు, భరవడు, మలయు, మలరు, మసలు, ముంచు, మునుకొను, మెయికొను, మెఱయు, మేకొను, మొగియు, మొనకొను, మొనయు, యత్నించు, లేచు, వసిగొను, సమకట్టు, సమకొను.

1709. సిద్ధపడు (అ.క్రి): అయితమగు, అయిత్తపడు, అలాయమవు, ఒగ్గు, ఓర్చు, జతనుపడు, నడుముకొను, పంచారించు., పనుపడు, పరికరించు, పొలుపడు, సన్నద్ధమగు, సన్నాహమగు, సమకొను.

1710. సిద్ధపఱచు (స.క్రి): అనువుచేయు, అయతపెట్టు, జతనుపఱచు, తెఱగుపఱచు, నిర్వర్తించు, పన్ను, పొంకపఱచు, పొంకించు, బందుకట్టు, బచ్చనవెట్టు, సంతనకట్టు, సమకట్టు, సమకూర్చు.

1711. కట్టుపాటు: నిబంధనము, సమ్మె (మ్మియ).

1712. నిశ్చయము: అనుభావము, అవదారణము, అవధారము, అవసాయము, ఖరారు, కాయము, గొత్తు, చిక్కపట్టు, దిట్టము, ధ్రువము, నిచ(చ్చ)యము, నిచ్చలము, నిచ్చట, నిరుకు, నిర్ణయము, నిర్ణీతి, నిర్ధారణము, నిష్కర్షము, నేటు, పరిచ్ఛిత్తి, ప్రగల్భత, భావము, రుటము, వినిశ్చయము, వ్యవసితము, సిద్ధాంతము, స్థితి.

1713. నిశ్చయించు (స.క్రి): కడక(గ)ట్టు, తేలుచు, నిర్ణయించు, నియమించు, నిర్ధరించు, నిర్ధారించు, నిష్కర్షించు, నిష్ఠించు, నేటించు, నేటుసేయు, పరిచ్ఛేదించు, పెట్టు, స్థిరపరచు.

1714. సందేహము: అధ్రువము, అనుమ, అనుమానము, అరగలి, అరమర, ఆతంకము, ఆవర్తము, ఆశంక, కొందలము, గుమాను, జడను, తడుమన, తలకు, నొడలదొంతి, పానలు(ని.బ), మలికితము, యెర, యుతకము, వికల్పము, విచికిత్స, వితర్కము, విశయము, శంక, సందిగ్ధము, సందియము, సంసయము, సంశీతి, సెంక.

1715. సందేహించు (అ.క్రి): అంజాయించు, అంజు, అడపడు, అనుమానించు, అరగలిగొను, అరగొను, కోచించు, తెరలు, మలికితపడు, శంకించు, సందియపడు, సందేహపడు, సంశయపడు, సంశయించు.

1716. సందేహి: అభిశంకి, సంశయాత్ముకుడు, సంశయాళువు, సంశయాస్పదుడు.

1717. సంకోచము: అరవాయి, కొంకు, జంకునాన, పంగెన, పుయిలోటము, పుయ్యిలోట, ప్రతిసంహారము, బెదరు, ముదముద, మొగమాటము, మోమాటము, సంవర్తము, సంహారము, సంహృతి.

1718. సంకోచించు (అ.క్రి): అరవాయిగొను, ఒడు, ఔహటించు, కొంచు, కొంజు, కొతుకు, కొదకు, కొదకుకొను, కొసరు, గగ్గు, గ్రుక్కిళ్లుమ్రింగు, జంకు, నంజిలిపడు, నట్టుకొట్టు, పంటించు, పునుగు, పుయ్యిలోడు, బీఱువోవు, బెగ్గడిలు(ల్లు), బెదరు, ముడుగు, మూరిబోవు, మొగమోడు, లోగు, వెనుదీయు, వెఱచు, సంకోచమొందు.

1719. భ్రాంతి: అభ్రమ, నివ్వెఱ, నివ్వెఱగు, నివ్వెఱపాటు, బమ, బమ(మ్మె)ర, బవిరి,

భ్రమము, మిథ్యామతి, వికల్పము, విభ్రమము.

1720. భ్రమించు (అ.క్రి): అపోహపడు, నివ్వెఱపడు, బమ్మరించు, బమ్మరిల్లు, బమ్మెరవోవు, బొమ్మరవోవు, బొమ్మరిలు, భ్రమయు, భ్రమగొను, భ్రమపడు, భ్రాంతిపడు.

1721. పిచ్చి: ఉన్మాదము, ఉమా(మ్మా)దము, చిత్తవిప్లవము, తిక్క, త్రిక్క, మతిభ్రంశము, రింబ, రిమ్మ, వెఱ్ఱి, వేదుఱు, సమ్మాదము, సీసము.

1722. పెద్దపిచ్చి: తలవెఱ్ఱి.

1723. పిచ్చెక్కు (అ.క్రి): తిక్కగొను, తిక్కపట్టు, పిచ్చిపట్టు, పిచ్చియెత్తు, రిమ్మగొను, రిమ్మలుగొను, వెఱ్ఱిపట్టు, వెఱ్ఱెత్తు, వేదురుకొను, వేదురెత్తు.

1724. పిచ్చివాడు: ఉన్మత్తుడు, ఉన్మదితుడు, ఉన్మదిష్ణువు, ఉన్మాదకుడు, ఉన్మాది, కార్యపుటుడు, పొగలుడు, బాదరాయణుడు, మనోహతుడు, వాతరాయణుడు, వాతూలుడు, వెఱ్ఱివాడు, సురాసువు, సోన్మాదుడు.

14. న్యాయం, ధర్మం

1725. న్యాయము: అభ్రేషము, కల్పము, చందము, చక్కటి, తగవు, తీర్పు(రుపు), దమ్మము, దరుమము, దేశరూపము, ధర్మము, నయము, నాయము, నీతి, నెఱి, నేయము, పంతము, పాడి, పొలుపు, ముచిరము, మేర, సమంజసము, సామయికము.

1726. ధర్మజ్ఞుడు: దేవలుడు, ధ్రమకాముడు, ధ్రమచారి, ధర్మనిబంధి, ధర్మరాట్టు, ధర్మవిదుడు, ధార్మికుడు.

1727. అన్యాయము: అక్రమము, అధర్మము, అన్నెము, అప(వ)పాడి, అవినీతి, అగడము, దుర్నయము, దుర్నీతి, వ్యతిక్రమము.

1728. న్యాయస్థానము: అంగడి, అక్షపటలము, అధికరణమండపము, అధికరణము, కోర్టు, ధర్మాధికరణము, ధర్మాసనము, న్యాయసభ, విచారభువి.

1729. న్యాయాధిపతి: అక్షదర్శకుడు, అక్షదృక్కువు, అక్షదృశుడు, అక్షపటలుడు, అధికరణికుడు, ఆధికరణికుడు, తగవరి, తీర్పరి, దండవాది, ధర్మాధికృతుడు, న్యాయనిర్ణేత, న్యాయాధికారి, ప్రమాణపురుషుడు, ప్రాడ్వివాకుడు, మధ్యస్థుడు, రక్షాధికృతుడు, విచారకుడు, వివాకుడు, సంప్రణేత.

1730. అభియోగము: ఆరోపణము, ఆరోపము, మోపుదల.

1731. విచారణము: అనుదర్శనము గాలోడితము, పరీక్షణము, వాగ్విమర్శనము, విచారము.

1732. తీర్పు: పరిష్కారము.

1733. వాది: ఆవేదకుడు, పరివాదికుడు పరివాది, పూర్వవాది, ఫిర్యాది, వ్యాజ్యగాడు, సాంవాదికుడు.

1734. ముద్దాయి: నిందితుడు, శోధ్యుడు.

1735. విన్నపము: అర్జీ, దర్ఖాస్తు, ఫిర్యాదు, మనవి, మహజర్నామా, యాచనము, విజ్ఞప్తి, విజ్ఞాపన, విజ్ఞాపనము, వినతి, సంజ్ఞపనము, సంజ్ఞప్తి.

1736. సాక్ష్యము: ఋజువు, దాఖలా, నిదర్శనము.

1737. సాక్షి: ప్రత్యక్షదర్శి, ప్రత్యక్షి సాకి, సాకిరి, స్మారితుడు.

1738. తనంతతాను సాక్ష్యము చెప్పవచ్చిన వ్యక్తి: యదృచ్ఛాభిజ్ఞుడు.

1739. పూచీ: అడ్డము, జామీను, పూచి, పూచిక, బాధ్యత, హామి.

1740. పూచీదారుడు: ఋణమత్కుణుడు, ఋణమార్గణుడు, దర్శనప్రతిభువు, పూటకాపు, ప్రతిభువు, ప్రాత్యయికుడు, లగ్నకుడు.

1741. లంచము: అంతస్థ, ఉత్కోచము, ఉపచారము, ఉపప్రదానము, ఉపప్రలోభనము, ఛాయ, లంచపంచము, వాతికాసు.

1742. తప్పు: అంకము, అంహస్సు, అగుణము, అత్యయము, అన్యాయము, అపచారము, అపరాధము, ఆగస్సు, ఉపపాతకము, ఉపపాతము, ఐపు, ఒప్పనితనము, కలనము, కల్ల, కొఱగామి, కొఱత, క్షపణ్యువు, గోసు, డొగరు, తప్పిదము, తొడుసు, దబ్బర, దుండగము, దుష్టి, దూషణము, దొసగు(వు), దోషము, దోసము, నల్ల, నెప(వ)ము, నెరయు, నేరము, పొచ్చ(చ్చె)ము, పొరపాటు,

రంధ్రము, వంక, వ్రణము, సావరము, సూదము, స్థాలిత్యము.

1743. ఒప్పు: అనఘము, చొక్కము, సరి.

1744. చక్కబడు (స.క్రి): గుణపడు, తీరు, తెలిగువడు, తేలు, నిగుడు, నూలుకొను, పరిష్కృతమగు, పొసగు.

1745. చక్కబెట్టు (స.క్రి): అలవరించు, కూర్చు, చక్కచేయు, చక్కబఱచు, చెక్కు, చెరుపు, జక్కొన్పు, జతగావించు, జోడుగూర్పు, తీర్చు, దిద్దు. దీటు, నిలుపు, నూలుకొలుపు, పచరించు, పరిష్కరించు, పాటనసేయు, పాటించు, పాటిగొను, పొంకపఱ(ఱు)చు, పొంకించు, ప్రగుణీకరించు, బిగించు, మట్టుపఱచు, వంకలుదీర్చు, సంతరించు, సంస్కరించు, సరిచేయు, సరిదీర్చు, సవరచేయు, సవరించు, సవరింతసేయు, సాధుజేయు, హవణించు.

1746. దోషి: అపరాధి, అభిపన్నుడు, దూషకుడు, దోషకారి.

1747. నిర్దోషి: అనపరాధుడు, అనవద్యుడు, దోషరహితుడు, నిరపరాధుడు, నిర్దోషుడు.

1748. శిక్ష: దండనము, నిగ్రాహము.

1749. దండింపబడినవాడు: దండితుడు.

1750. శిక్షించు (స.క్రి): ఆజ్ఞయిడు, జాడించు, దండించు, దండపెట్టు, దిద్దు, పఱుచు, శాసించు.

1751. వెలి: నిస్సారము, బహిష్కరణము, బహిష్కారము.

1752. వెలియగు (అ.క్రి): బహిష్కృతమగు, వెలిబడు.

1753. వెలివేయు (స.క్రి): బహిమొనర్చు, బహిపెట్టు, బహిష్కరించు, వెసిపెట్టు, వెలియొనర్చు, వెలివేయబడు.

1754. జరిమానా: అపరాధము, జుల్మానా, దండము, దండుగ(వ), దండుగు(వు).

1755. సంకెళ్ళు: అందుకము, అందువు, అరదండలు, కలాపకము, గొలుసు, చారము, నిగళము, బేడీలు, శృంఖలము, సంక(కి)లియ, సంకెలలు.

1756. చెఱసాల: అకయిల్లు, కటకటాలు, కార, కారాగృహము, కారయిల్లు, కారాగారము, కృష్ణజన్మస్థానము, ఖైదు, గండారు, గుయ్యారము, చారకము, చారము, చెఱ, జైలు, బందిఖానా, బందిగము, బుయ్యారము, బొక్క, యతి, సాల, స్థానాసేధము.

1757. నిర్బంధించు (స.క్రి): తరువిడు, తరువుసేయు, బంగెలవట్టు, బందెవట్టు, వాలయాంచు.

1758. ఖైది: కారాగుప్తుడు, ప్రపలాయి, బంది, బందిగీడు, బంధితుడు.

1759. కొరడా: కక్కసము, కమ్ర, కస, చబుకు, చర్మకోల, చర్మదండము, చర్మయష్టి, చవుకు, చెర్కోల, చెర్లకోల, చేఱుకోల, చేఱుకోల, చౌకు, జాటి, తఱటు, తోదనము, ప్రగ్రహము, ప్రతిష్కషము, ప్రతోదము, భీమ, వాఱుకోల, సంపె(బె)ట, సమ్మెట, సాటి, సెలగొల.

1760. కఱ్ఱ: కట్టె(ట్టియ), కాష్ఠము, కొయ్య, కోల, తుండు, దారుడు, పట్టెము.

1761. దుడ్డుగఱ్ఱ: ఆహననము, దండము, దండియము, దుడ్డు, దుడ్డుగోల, దుడ్డుదండు, బడితె, బడె(డియ), మడకఱ్ఱ, లగుడ(ల)ము, లాటీ.

1762. కాటికాపరి చేతికఱ్ఱ: బరిగోల.

1763. బెత్తము: చువక, చువ్వ, చేదుడ్డు, ఛడి, సమసము, నీటుకోల, ప్రేము, బరిసె, బెత్తు, బ్రద్ద, యష్టి, లాత(తా)ము, వేత్రము, సజ్జనకోల, సుదండము.

1764. నాగబెత్తము: నాగపడిగకొల.

1765. ఉరి: ఉచ్చు, ఉరిగోల, కంఠపాశము, దామర, పాశనము, పాశబంధము, బంధనగ్రంది, వాగుర, వితంసము.

1766. కొఱ్ఱు: శూలము.

1767. సత్యము: ఉన్నరూపు, ఋతము, కలతెఱగు, కలరూపు, తథ్యము, తద్దె, నిక(క్క)ము, నిక్కువము, నిచ్చలము, నిజము, నిబ(బ్బ)ద్ది, నిబ్బరము, నెట్టన(ణ)ము, నేటు, పరమార్థము, బ్రహ్మము, భూతార్థము, యథార్థము, యాథార్థ్యము, వాస్తవము, సత్తు, సత్తెము, సత్యకము, సమీచీనము, సూనృతము, సెలవు.

1768. సత్యశీలుడు: నిజమరి, సత్యవంతుడు, సత్యవాక్కు, సత్యవాది, సత్యవ్రతుడు, సత్యోద్యుడు.

1769. అసత్యము: అనృతము, అబద్ధము, ఆలము, కల్ల, కల్లబొల్లిమాట, కాఱు, జల్లి, టక్కు, ఠవళి, డబ్బర, డబ్బు, తవళి, తసుకు, దబ్బర, దబ్బు, నసుకు, పూాత, పొల్లాపు, పొల్లు, బద్దు, బద్దుర, బరకట, బురుడ, బూటకము, బూమె(మియ), బొంకు, మాయ, మిథ్య, ముసి, మృషరిత్త, లేదుబంతి, వాదు, వితథము, వెడ, వ్యలీకము, సట, సటము, హుళక్కి.

1770. అసత్యమాడు (స.క్రి): అనృతమాడు, అబద్ధమాడు, అబద్ధముచెప్పు, కల్లలాడు, బిజుగు, బొంకు, రెండాడు.

1771. అసత్యవాది: అబద్దాలకోరు, కల్లరి, జల్లికాడు, దబ్బఱకాడు, బొంకరి, జల్లికాడు, దబ్బఱకాడు, బొంకటీ, బొంకుకాడు, హృషి.

1772. బొంకులాడి: కల్లరి, దబ్బఱకత్తె, బద్దులపుట్టిక.

1773. యుక్తము: అనుగుణము, అనువు, అర్హము, ఇమ్ము, ఉచితము, ఉరవు, ఒడికము, ఒఱపు, ఓగితము, ఔచితి, ఔచిత్యము, ఔపయికము, చందు, చక్కన, జోక, తగవు, తాక(హ)త్తు, తిన్న, తిన్నదనము, దీటు, నలి, నెర(ళ)వు, పరువడి, పర్యాప్తము, పర్యాప్తి, పాత్రము, భాజనము, మంచి, మాను, యోగ్యత, యోగ్యము, లభ్యము, లెస్స, లెస్సదనము, వలను, వెరపు, సంగతము, సంబంధము, సంభవము, సంభూాతి, సబబు, సమంజసము, సమర్థము, సమీచీనము, సముచితము, సాంప్రతము, సాటువ, సుగిడితనము, సుహితము.

1774. యుక్తమగు (అ.క్రి): అగు, అర్హమగు, అలవడు, ఒదవు, చొప్పడు, ఠవణిల్లు, తగు, తీరు, దొరయు, పట్టు, పసుపడు, పాటుపడు, వలచు, వలయు.

1775. అయుక్తము: అననురూపము, అనర్హము, అనుచితము, అసమంజసము, రక్కిస.

1776. సమ్మతి: అంగీకారము, అంగీకృతి, అనుజ్ఞ, అనుమతము, అనుమతి, అనుమననము. అనుమోదనము, అప్పన, అభిమతము, అభ్యుపగమము, అభ్యుపాయము, అస్తుంకారము, అగువు, ఆశ్రవము, అశ్రుతి, ఇచ్చగింత, ఇయ్యకోలు, ఇష్టము, ఈయకోలు, ఉంకు, ఉపగమము, ఉరరీకారము, ఉరరీకృతి, ఒడబాటు, ఒప్పనము, ఒప్పు, ఒప్పుకోలు, ఒప్పుదల, కైకోలు, ప్రతిజ్ఞ, ప్రతిశ్రవము, మంజూరు, మతము, మయివడి, మేముడు, మైకోలు, మైవడి, లాగు, సంకేతము, సంగరము, సంప్రతీతి, సంవాదము, సంవిజ్ఞానము, సంవిత్తి(త్తు), సంవిదితము, సంశ్రవము, సమయము, సమాధానము, సమాధి, సమానము, సమ్మతము, సర్గము, సముఖత్వము, సూదనము, సౌముఖ్యము, స్వీకారము, హృదిస్పృశము.

1777. సమ్మతించు (స.క్రి): అంగీకరించు, అనుమోదించు, అభ్యుపగమించు, ఆమోదించు, ఇచ్చగించు, ఇచ్చయించు, ఇయ్యకొను, ఉరరీకరించు, ఈకొను, ఒడబడు, ఒప్పుకొను, నూల్కొను, పొందుపడు, భరపడు, మెయికొను, మేకొను, మైకొను, మొగమిచ్చు, వీయను.

1778. అసమ్మతి: అనంగీకారము.

1779. పాపము: అంఘస్సు, అంహస్సు, అకము, అఘము, అనిష్టము, అన్నెము, అవిలము, ఏనస్సు, ఐనసము, కణ్వము, కలక, కలుషము, కల్కము, కల్మషము, కసటు, కావలము, కిణ్వము, క్రచ్ఛము, కొడిమె, ఖలము, తప్పు, త్రియామకము, దురితము, దుష్కృతము, దూషణము, దొసగు, దోషము, దోసము, నిపాతకము, పంకము, పాతకము, ప్రత్యవాయము, మాలిన్యము, రిప్రము, వృజినము, శంకువు, శమలము, సావరము.

1780. పాపపరిహారము: నిర్ణేకము, నిర్ణేజనము.

1781. పాపి: ఏనస్వంతుడు, ఏనస్వి, కల్కముడు, కావలుడు, కొడిమెలాడు, కృష్ణకర్ముడు, దుష్కర్ముడు, దోషి, పాపాత్ముడు, పాపిష్ఠుడు, పాలసుడు, పావి, వృషలుడు, శశ్వీదానుడు.

1782. పతితుడు: అధఃపాతి, అధోగతుడు, అఱజాతి, భ్రష్టుడు, వ్రాత్యుడు.

1783. పుణ్యము: దమ్మము, ధర్మము,

పున్నియము, పున్నె(నె)ము, బాగెము, మేలు, సుకృతము.

1784. **పుణ్యాత్ముడు:** అకృష్ణకర్ముడు, దమ్మడు, ధర్మాత్ముడు, ధార్మికుడు, పుణ్యకర్ముడు, పుణ్యజనుడు, పుణ్యజీవి, పుణ్యపురుషుడు, పుణ్యవంతుడు, సిద్ధుడు, సుకృతి.

1785. **పవిత్రము:** పావనము, పూతము, పూతి, పోతనము, మేధ్యము, సిద్ధము.

1786. **పవిత్రుడు:** అచ్ఛుడు, పరిశుద్ధుడు, పునీతుడు, ప్రయతుడు, భావాటుడు.

1787. **స్వచ్ఛము:** అచ్ఛము, అచ్ఛ, అనఘము, అనావిలము, అమలము, అవదాతము, గరగరిక, చికిలి, చొకా(క్కా)టము, చొకా(క్కా)రము, చొక్కటము, చొక్కతరము, చొక్కము, తేట, నిచ్చలము, నిరాణ, నిర్దోషము. నిర్మలత్వము, నిర్మలము, నైర్మల్యము, పరిశుద్ధము, పవనము, పసను, ప్రపత్తి, ప్రసన్నత, మృష్టము, విమలము, వీధ్రము, వెలది, శుచి, శుచిత్వము, శుద్ధము, శుభ్రము, శౌచము, సిద్ధి, సుద్దము, సుద్ది, సొచ్చెము, స్వాచ్ఛము.

1788. **శుభ్రపరచు,** (స.క్రి): తేజుమాలు సేయు, ప్రోజు, విదిలించు. వెలచు, శుద్ధిచేయు, శుభ్రముచేయు, శోధించు, సంప్రోక్షణము చేయు, సంప్రోక్షించు, సుద్దిచేయు.

1789. **తేటపడు** (అ.క్రి): తేరుకొను, తేఱు, నిర్మలమగు, ప్రసన్నమగు, వండఱు, వెలయు, శుభ్రమగు.

1790. **మలినము:** అంజనము, అంటు, ఉత్తలము, కలంకము, కలక(కు), కలుషము, కల్మషము, కశ్మలము, కస, కసటు, కసుమాలము, కాలుష్యము, జిడ్డు, నింపిరి, పరుషము, పిసక, మకిల, మక్కుడు, మడ్డి, మయిల, మలుకువ, మష్టు(స్టు), మసటు, మసి, మాగు, మాపు, మాలిన్యము, మురికి, మైల.

1791. **మలినమగు** (అ.క్రి): అంటుపడు, అశుచియగు, కందువాఱు, తుత్తుఱుగొను, మాగుడువాఱు, మాగువడు, మాగువాఱు, మాయు, మైలప(వ)డు.

1792. **శరీరమాలిన్యము:** జీంద్రుత, ఝల్లిక, ఝిల్లిక.

1793. **రోత:** అంకచండాలము, అరోచకము, అర్తనము, అలహ్యాము, ఋతి, ఋతీయ, ఎబ్బెఱికము, ఎఱబఱము, ఎఱబఱికము, ఏవ, ఏవగింపు, ఏవము, ఏహ్యాము, ఒల్లమి, ఓకర, ఓకరింత, కసుమాలము, మింకిరి, గోరము, చీదఱ, జుగుప్స, వాజ, సీదరము, సెగ్గ(గ్లె)ము, సెగ్గింపు, సెగ్గు.

1794. **ఏవగించు** (స.క్రి): అసహ్యపడు, అసహ్యించు, ఈసడించు, ఏపవడు, ఓకరించు, కుత్సించు, గోరపడు, నెటికలువిఱుచు, రోతగించు, రోతపడు, రోయు, సెగ్గించు.

1795. **అశ్లీలము:** అసభ్యము, ఎబ్బెట్టు, కుతస్త్యము.

1796. **క్షాళనము:** అవనేజము, అవమార్జనము, నిర్మార్జనము, ప్రక్షాళనము, ఫ్రేజనము.

1797. **కడగు** (స.క్రి): తొడయు, తొలచు, ప్రక్షాలించు.

1798. **వడబోయు** (స.క్రి): వడగట్టు, వడబెట్టు, వడియగట్టు, వడియబోయు.

1799. **తుడుచు** (స.క్రి): అప్పళించు, ఉన్మార్జించు, ఉసుము, ఒత్తు, చఱచు, తొడయు, మార్జించు.

1800. **అనుకూలము:** అగ్గము, అనుకూల్యము, అనుగలము, అనువు, అన్వీపము, ఆనుకూల్యము, అవటము, ఇమ్ముక, ఉసులు, ఒంటెంపు, ఒద్దిక, ఒరిమ, చక్కటి, చొక్కము, జీత, తెఱగు, నెయ్యము, నోవిక, పొటి, పొత్తు, పొత్తువు, పొసగుడు, ప్రతియత్నము, ప్రాతి, మైవడి, వంటు, వలతి, వలను, వాటము, వీలు, వెరవు, సందు, సంస్తవము, సంహాతి, సవ్యము, సాంప్రతము, సాముఖ్యము, సెలవు, హంగు.

1801. **అనుకూలించు** (అ.క్రి: అచ్చివచ్చు, అత్తు, అనుకూలపడు, అనుకూలమగు, ఒడగూడు, ఒడబడు, ఒద్దికపడు, ఒనరు, ఒనరుపడు, కుదురు, గిట్టు, పొందుకొను, పొందుపడు, పొందొందు, పొత్తుపడు, పొనరువడు, పొలయు, పొసగు, పోలు, వలనగు, వలనొప్పు, వాటపడు, వీలుపడు, వెరవుపడు, సంతపడు, సరిపడు, హత్తు, హవణుపడు.

1802. **అనుకూలపఱచు** (స.క్రి): అనువుకొల్పు, అనువుపరచు, ఒద్దికపరచు, పొందించు, పొందు, పొత్తుపఱచు, పొరయించు, పొసగు,

బెరయించు, వలకట్టు, సంతపఱచు, సంత పెట్టు, హొత్తుకొలుపు.

1803. అచ్చివచ్చు (అ.క్రి): అయివచ్చు, కలసివచ్చు, కూడివచ్చు, మేలైవచ్చు.

1804. అనుకూలుడు: నమసుడు.

1805. ప్రతికూలము: ఎదురుచుక్క, పార క్యము, ప్రతీకము, ప్రతీపము, ప్రసవ్యము, ప్రాతి కూల్యము, ప్రాతీపికము, బిద్దము, భిన్నము, వామ, విప్రతేపము, విముఖము, విరుద్ధము, వైరుధ్యము, వ్యతిరేకము, హేత్వాభాసము.

1806. ఆటంకము: అంతరాయము, అడ్డగట్టు, అడ్డగాలు, అడ్డగింత, అడ్డగింపు, అడ్డపా(వా)టు, అడ్డము, అడ్డుపాటు, అభ్యం తరము, అట్టాక, అవగ్రహణము, అవగ్రహము, అవబాధ, అవరోధము, ఆక, ఎదురుచుక్క, గడము, చుక్కయెదురు, చుక్కవాలు, తడ వాటు, నట్టు, నిగ్రుహీతి, నియంత్రణము, నిరోధము, నివారణము, నిషేధము, పరామ ర్శము, ప్రతిబంధము, ప్రతిహతి, ప్రత్యనీకము, ప్రత్యూహము, పర్యావరోధము, బన్నము, భంగము, భగ్నము, మొక్కరము, వాలా యము, విఘాతము, విఘ్నము, విచ్ఛేదము, వ్యాఘాతము.

1807. ఆటంకపఱచు (స.క్రి): అంకిలి పెట్టు, అటకాయించు, అడ్డకట్టు, అడ్డగించు, అడ్డపెట్టు, అడ్డమిడు, అడ్డు, అడ్డుకొను, అరికట్టు, అవరోధించు, ఆకట్టు, ఆక పెట్టు, ఆకించు, ఆకీడు, ఆటంకించు, ఆపు, ఆపువెట్టు, ఆపుసేయు, ఆసేధించు, ఉపరోధించు, ఒడ్డు, కట్టుపరచు, డెక్కు, తడ కట్టు, నట్టుకొట్టు, నట్టుపఱుచు, నిబంధించు, నిరోధించు, నిలువరించు, నివారించు, ప్రతి బంధించు, మానించు, రోధించు, వారించు, సంరోధించు, సవరపెట్టు.

1808. ఆగు (అ.క్రి): ఆగిపోవు, ఉండు, కాలూదు, నిలు.

1809. ఆపు (స.క్రి): అడచు, అపుచేయు, ఉంచు, నిలుపు, నిలుపుచేయు, పటితళించు, పట్టు, పట్టుకొల్పు, మానించు.

1810. నిరోధకుడు: విఘ్నకరుడు, సంయంత, సంయమనుడు.

1811. అనివార్యుడు: నిర్వార్యుడు.

1812. అడ్డగింపబడినవాడు: ప్రతిబంధితుడు, ప్రతిహతుడు.

1813. నిరాటంకము: నిరర్గళము, నిరుక(కు) శము, విశృంఖలము, సమున్నర్ధము, హేరళము.

1814. ప్రాప్తి: అనుప్రాప్తి, అప్తి, అయము, ఆరాధనము, ఉపగతి, ఉపసంపత్తి, దాపురము, పొందు, ప్రతిపత్తి, ప్రసంగము, ప్రాపణము, యయువు, లబ్ది, లభ్యము, లాభము, సంప్రాప్తి.

1815. ప్రాప్తించు (అ.క్రి): అంటు, అసాదించు, ఇరవొందు, ఎయిదు, ఒందు, కను, కలుగు, కాంచు, కూడు, కొఱలు, చెందు, తొడరు, దక్కొలుకొను, దను(ఐ)కు, దూకొను, దొఱయు, నించు, నెక్కొను, పట్టు, పడయు, పడు, పూను, పూనుకొను, పైకొను, పొరయు, పోవు, ప్రాప్తించు, బెరయు, మేకొను, సక్రమించు.

1816. కలుగు (అ.క్రి): అగపడు, అగు, అభిన వించు, అలరారు, అలరు, అవహిల్లు, ఉట్టిపడు, ఎత్తు, ఎసకమెసగు, ఎసగు, ఏర్పడు, ఒందు, ఒనరు, కట్టిల్లు, కదురు, కూడు, కూరు, క్రియగొను, గట్టిల్లు, గొనకొను, ఘటిల్లు, చెంగలించు, చెందు, చెలగించు, చేకుఱు, చేకూరు, చేరు, చొప్పడు, జొదుకొను, తట స్థించు, తనుకు, తేరు, తేలువాఱు, తొడరు, తొరలివచ్చు, తొరలు, దక్కు, దాపరించు, దొరకొను, పంబు, పనుగొను, పనుపడు, పమ్ము, పఱతెంచు, పెట్టు, పైబడు, పొందు, పొదవు, పొసగ, ప్రభవిల్లు, ప్రాప్తించు, మసలు, ముట్టు, మూడు, మెక్కొను, వర్తిల్లు, వ్రాలు, సంపాదిల్లు, సంప్రాపించు, సంభవిల్లు.

1817. కలిగించు (స.క్రి): అంకించు, అచ్చు పఱచు, అపాదించు, అవహించు, ఊరించు, ఎక్కించు, ఎనయించు, ఎసకొలుపు, ఒల యించు, కల్పించు, కవియించు, కీల్కొ(లుకొ) లుపు, ఘటిల్లచేయు, గుప్పలించు, చొనుపు, ఠవణించు, దరికొల్పు, దొరయించు, నించు, నిగిడించు, నిగుడుచు, నిలుపు, ప్రచారించు., పరగించు, పరికల్పించు, పాటించు, పుట్టించు, ప్రకల్పించు, ప్రేరించు, ప్రేరేచు, మొనయించు, సంతరించు, సంధించు, సంపాదించు, సమ కూర్చు, సవరించు, హత్తించు.

1818. లభించు (అ.క్రి): అగపడు, అబ్బు,

అమరు, ఎగుదు, కలుగు, గతిపడు, చిక్కు, చేకూఱు, చేకూరు, చేతవులు, చేపడు, చేరు, చొప్పడు, జక్కొను, జతపడు, దక్కు, దాపరించు, దాపరిల్లు, దాపురమగు, దాపు రించు, దొరకు, దొరకుపడు, దొరకొను, పుట్టు, ప్రాప్తించు, వచ్చు, సంక్రమించు, సంప్రాప్తించు, సమకూరు, సమకొను.

1819. ప్రాప్తము: అవాప్తము, చలితనము, ప్రతిపన్నము, ప్రస్తుతము.

1820. అదృష్టము: దిష్టము, భవిత వ్యత, భవితవ్యము, భాగదేయము, సౌభగము, సౌభాగ్యము.

1821. అదృష్టవంతుడు: భండిలుడు, శుభం యువు, శ్రీలుడు.

1822. దురదృష్టము: అనియము, దుర్భా గ్యము, దుర్విపాకము, దౌర్భాగ్యము, ప్రత్య వాయము, సంపరాయము, సని.

1823. దురదృష్టవంతుడు: అబ్బకాడు, చెనటి, దుర్భగుడు, దైవహతుడు, దౌర్భాగ్యుడు, మందభాగి, మందభాగ్యుడు, హతలక్షణుడు.

1824. సిద్ధము: అయితము, కట్టాయితము, తయారు, ముస్తీదు, సంసిద్ధము.

1825. సిద్ధించు (అ.క్రి): అగు, అనువు పడు, అబ్బు, అమరు, ఈడేఱు, ఒడగూడు, ఒదవు, ఒనగూడు, ఓజగొను, కడముట్టు, చక్కబడు, చెందు, చేకు(కూ)రు, చేరు, తీరు, తెఱగుపడు, దొరకొను, నిండు, నివ్వటిల్లు, నెక్కొను, నెఱవేరు, నెఱిపడు, పండు, పాటిల్లు, ఫలించు, సమకూడు, సమకూరు, సమకొను, సాగు.

1826. సిద్ధి: నిష్పత్తి, నిష్పాదనము, నిర్వ్యూఢి, సంరాద్ధి, సంసిద్ధి, సమాప్తి, సముత్పత్తి.

1827. సాధ్యము: అలవి, ఐతి, తరము, తలము, పాటు, లావు, వలను, వస, వసము, శక్యము, సంభవము, హవణు.

1828. సాధ్యమగు (అ.క్రి): చెల్లు, వచ్చు, వసపోవు, శక్యమగు.

1829. సాధ్యమగు (స.క్రి): ఈడేర్చు, ఒనర్చు, తలాకూర్చు, తెఱగుపఱచు, నించు, నివ్వహించు, నిష్పాదించు, నెఱపు, నెఱవేర్చు, పూరగించు, సంబాళించు, సాగించు.

1830. అసాధ్యము: అరిది, అవఘళము, అశక్యము, కడిది, గగనము, డెప్పరము, దుర్ల భము, దౌర్లభ్యము, బరువు, బ్రాతి, మందు, వెక్కసము.

1831. ప్రయోజనము: ఉద్యానము, ఉపగ్ర హము, ఉపయోగము, కొఱ, పరమార్థము, ప్రయుక్తి, ఫలము, ఫలితము, బెరుకు, వలన, వ్యుష్టి, సార్థకము, సిద్ధి, సెలగు(వు).

1832. నిష్ప్రయోజనము: అంతర్గడువు, అప్రయోజనము, నిరర్థకము, నిస్సారము, పోరచి, వట్టి, వ్యర్థము.

1833. నిష్ప్రయోజనమగు (అ.క్రి): కొఱమాలు, పనికిమాలు, నిరుపయోగమగు, ప్రయోజనశూన్యమగు.

1834. అప్రయోజకుడు: అంబేద, అలం జుడు, అసమర్థుడు, ఈబరి, ఈబరిగొట్టు, కింజుడు, కిగ్గాడి, కిగ్గాడికాడు, చూపుగుల్లము, నామర్దా, నిరర్థకుడు, నిర్గ్రంధకుడు, నిర్ధటుడు, నిష్ప్రయోజకుడు, పెఱగాయ, బాదరాయ ణుడు, బికారి, మూసినమురికి, లేకివాడు, వ్యర్థుడు.

1835. సామాన్యము: ఉత్సర్గము, పరి పాటి, ప్రాకృతము, ప్రాయికము, మామూలు, సాధారణము, సామంతము, సార్వజనికము, సార్వజనీనము, సార్వత్రికము.

1836. సామాన్యుడు: కొంచెకాడు, చిల్లర కాడు, పాటి, పులుమానిసి, సందడికాడు.

1837. అసామాన్యము: అపురూపము, అసాధారణము, ప్రాతిస్వికము.

1838. ఇతరము: అన్యము, అన్నెము, అప రము, ఎరవు, ఒండు, తక్కొండు, పరాయి, పఱ, పెఱ, పొరుగు, భిన్నము, మాఱు, రిత్త, లాతి, వేఱు, వేఱొండు.

1839. అన్యుడు: ఇతరుడు, ఎడవాడు, ఎదురు, ఒండొకడు, కడవాడు, తక్కొరుడు, తేరుకాడు, పరజనుడు, పరాయివాడు, పెఱ వాడు, వింతవాడు, అన్యులు, (బ.వ.) ఒడ్లు.

1840. ముఖ్యము: అంగి, అగ్రము, అగ్ర్యము, అగ్రి(గ్రీ)యము, అనుత్తమము, ఏకము, కూకటి, పరమము, పరార్ధ్యము, ప్రథమము, ప్రధానము, ప్రబర్హము, ప్రము ఖము, ప్రవేకము, ప్రాధాన్యము, మొగము, వంచ, వంచము.

ఉపసర్జనము.

1842. ముఖ్యుడు: అగ్రగణ్యుడు, అగ్రణి, అగ్రియుడు, గమికాడు, గామిడి, ధూర్గతుడు, నాయకుడు, పురోగంత, పురోగుడు, పెద్ద, ప్రణాయకుడు, ప్రధానుడు, ప్రముఖుడు, వరేణ్యుడు, సువిధానుడు.

1843. పరస్పరము: అన్యోన్యము, ఇతరేతరము, ఒండొండు, ఒండొకరుడు, ఒండొరుడు, ఒండొరువుడు, మిథము.

1844. సంబంధము: అనుబంధము, అనువేధము, అనుశయము, అనుషంగము, ఆప్తి, ఇలాక, ఉపస్తతి, గంధము, జంజాటము, జోలి, తగులము, తగులాట, తగులాటము, తాలూకు, తొడుసు, త్రోవ, దొసగు, పని, పరిమిళినము, పరిశీలనము, పొగెము, పొత్తు, బంధము, లంకె(కియ), సంయుజ, సంయోగము, సంసర్గము, సంయోగము, సంసర్గము, సంస్పృష్టత, సంహననము, సక్తి, సన్నికర్షణము, సన్నికర్షము, సమాయోగము, సాగతము, స్వాజన్యము.

1845. కలయిక: అనుషంగము, అనుసంధానము, ఆసత్తి, ఆసదనము, ఇజ్య, ఉపస్థానము, ఉపస్థితి, ఏకీభావము, ఐక్యము, కూటమి, కూటువ, కూడలి, కూడిక, కూర్పు, ఘటనము, చేరిక, దనివు, పెనకువ, పొత్తిక, పొత్తు, పోహణ, ప్రశ్లేషము, మేలకము, మేలము, మేళనము, యోజన, లంకె(కియ), లంగము, లయము, నిలీనము, వీంఖ, శ్లేష, సంకీర్ణము, సంగమము, సంగము, సంఘట్టన, సంఘట్టము, సంఘము, సంఘవృత్తి, సంతన, సంధ, సంధానము, సంది, సంపర్కము, సంప్రయోగము, సంబంధకము, సంభూతి, సంభేదము, సంయుగము, సంయోగము, సంయోజనము, సంవలనము, సంవ్యూహము, సంసర్గము, సంస్పృష్టి, సంహతి, సక్తి, సన్నిపాతము, సన్నివేశము, సమన్వయము, సమసనము, సమాగతి, సమాగమము, సమావేశము, సమాసక్తి, సముపగమము, సమ్మేళనము, సయ్యోద్ధ, సాంగత్యము, సాంగమము, సాయుజ్యము, సాహిత్యము, హత్తుగడ.

1846. కలయు (స.క్రి): అందుకొను, అనగిపెనగు, అనగు, ఒలయు, కదంబించు, కలియు, కూడు, క్రయ్యబడు, క్రయ్యు, జతపడు, తోగు, పొందు, పొత్తుచేయు, పొదిగొను, ప్రసంధిల్లు, బలయు, మిళితమగు, మిశ్రమగు, మేళగి(వి)ంచు, సంకరమగు, సంకీర్ణమగు, సంక్రమించు, సంగడిగొను, సంగమించు, సంధించు, సొళగి(వి)ంచు.

1847. కలుపు (స.క్రి): ఎనయించు, ఎనుచు, కదంబించు, కలబెట్టు, కలియబెట్టు, గ్రుచ్చెత్తు, దొరల్చు, నించు, పొదుకొను, పెనపు, పొందించు, బెరయించు, మిశ్రీకరించు, మెనుపు, మేళ(గిం)వించు.

1848. ఐక్యమగు (అ.క్రి): అభిన్నమగు, ఏకమగు, చిక్కు, డిందు, తగులుకొను, నచ్చు, పరిణమించు, మునుగు. లయమగు, లయించు, లీనమగు, సొరగు.

1849. ఐక్యముచేయు (స.క్రి): కీలుకొలుపు, నియోజించు, లగ్నముచేయు.

1850. చేరు (స.క్రి): అంటు, అలవటు, ఎలము, ఒంటు, ఒంటుకొను, ఒడగూడు, కదియు, కూడబడు, కూడు, కూడుకొను, చెందు, పట్టు, పెనగువడు, పొందు.

1851. మిశ్రమము: కదంబకము, కదంబము, కబ(వ)రము, కరంబము, మిళితము, మిశ్రణము, మిశ్రము, లియ్యము, లీయము, లెయ్యము.

1852. వింత: అపూర్వము, అబ్బురము, అబ్రము, గమ్మత్తు, చోద్యము, విచిత్రము, విడ్డూరము, వెడ, సొజ్జము.

1853. ఆకర్షణము: అనుకర్షము, అపకర్షము, అపకృష్టి, ఆకర్షము, ఆకృష్టి, ఆక్షేపణము, ఆక్షేపము, ఆవర్జనము, ఈడుపు, ప్రకర్షణము, సంవర్గణము, సమ్మోహనము, సమ్మోహము.

1854. అక్కఱ: అగత్యము, అనయము, అపసారము, అవసరము, ఆవశ్యకత, అవశ్యకము, అవశ్యము, గరుజు, పని, పాలు, ప్రక్రమము, నడ్డ.

1855. అలవాటు: అభ్యాసము, ఆనవాయితి, మామూలు, రివాజు, వాడుక, వాడుదల, వ్యవహారము.

1856. అలవడు (అ.క్రి): అభ్యాసపడు, మచ్చికపడు, మరుగు, వచ్చు, వాడుకపడు.

1857. ఆశయము: అభిప్రాయము, సముదాచారము.

1858. ఉద్దేశము: గుఱి, పూనిక, ఫలము, భావము, మనసు, లక్ష్యము, విధిత్సితము, సంకల్పము, హార్దము, హేతువు.

1859. ప్రభావము: అనుభావము, తేజు, పోతరము, మహిమ, వీక.

1860. వైభవము: తీవి, పెనుపు, ప్రోది, విభవము, సొంపు, సౌమంగల్యము, హ్రుషి.

1861. శూన్యము: అంబరము, అభావము, ఆకాశము, కాకు, గగనము, కాళీ, చెనటి, దోయిడి, నిప్పచ్చరము, బయలు, రిక్తము, రిత్త, లేబరము, లొటారము, వట్టి, వశికము, వితానము, సర్వమంగళము, సున్న, సూనము, హుళి(ళ)క్కి.

1862. ఉత్త (విణ): వట్టి.

1863. శూన్యమగు (అ.క్రి): పొనుగుపడు, మాలు, రిత్తపడు.

15. ఆహారం, వివిధ రుచులు, వంట....

1864. ఆహారము: అభ్యవహార్యము, అశనము, ఆబూతి, ఎర, ఖాదనము, ఖాదము, గాతి, గాసము, గ్రాసము, ఘాసము, చామ్యము, తిండి, నాథాతము, న్యాదము, ప్రాణోపహారము, ప్రాశనము, ప్రాశనీయము, ప్రాశువు, బూతి, భరణము, భుక్తి, బోగము, మేత, యాజము, రతీబు, లంపు, సంజీవని, సంభోజము.

1865. ఉపాహారము: చిఱుతిండి, నలితిండి, ఫలహారము.

1866. తిను (స.క్రి): అభ్యవహరించు, ఆను, ఆరగించు, ఆస్వదించు, ఆహారించు, కడియెత్తు, కతుకు, కుడుచు, కెళ్ళుకొను, గతు(దు)కు, చవిగొను, జక్షించు, నంజు, నమలు, పసాపడు, ప్రాశి(సిం)చు, బోంచేయు, బోసేయు, భక్షించు, భుజించు, మొక్కు, మెసగు(వు), మేయు, విసరు, సాపడు.

1867. మ్రింగు (స.క్రి): ఎరగొను, కడిగొను, కబళించు, కవ్వు, గ్రసించు, గ్రుక్కకొను, జబురుకొను, త్రాగు, త్రెక్కొను, పిడుతగొను, పిలుచు.

1868. చప్పరించు (స.క్రి): చప్పరించు, చిబుకు, చీకు, చొరుగొట్టు, నాకు, నొల్లు, లొట్టవేయు.

1869. పీల్చు (స.క్రి): ఎగగ్రోలు, జుర్రు(ఱ్ఱు).

1870. త్రాగు (స.క్రి): క్రోలు, పానము చేయు, పీల్చు, ప్రాశించు.

1871. రుచి: ఆస్వాదము, ఇంపితము, చవి, రసనము, సౌరస్యము, స్వాదము, స్వాదువు.

1872. ఉప్పన: చవురు, చౌరు.

1873. ఒగరు: కషాయము, కసరు, కారు, కువరము, తువరము, తొగర.

1874. కారము: ఒఱ్ఱు, కటువు, క్షారము, ఘాటు.

1875. చేదు: తిక్త, తిక్తము.

1876. తీపు: గుల్యము, తియ్యదనము, తియ్యన, తీపి, తీయని, మధురము, మధురిమ, మాధురి, మాధుర్యము, వసువు, సురసము, స్వాదిమ, స్వాదువు.

1877. పులుపు: అమ్లము, అమ్లిక, అమ్లము, పుల్లన, పులుసు.

1878. వెగటు: అరుచి, ఏవగింపు, కసటు, వైరస్యము.

1879. వంట: అట్టము, అరాధనము, తళియ, పక్తి, పాకము, పాచనము, పాచలము, బానసము, వంటకము, సువారము.

1880. వండుట: ఆశ్రవణము, పచ, పచనము, పచి.

1881. ఎసరు: కొట్ర.

1882. వండు (స.క్రి): ఉడుకబెట్టు, ఉడికించు, పచనము చేయు, పచించు,

1883. వంటవాడు: అడబాల, అన్నసాధకుడు, అరాలి(ళి)కుడు, ఔదనికుడు, కటంబకుడు,కుండగోకరి, గుణకారుడు, గుణుడు, పచేలుకుడు, పాకుకుడు, పాకువు, పాచకుడు, పాచలుడు, బానసమువాడు, బానసీడు, బోనకాడు,భక్షకారుడు,వంటరి, వలలుడు,వల్లవుడు, సూదుడు, సూపకారుడు, సూపుడు.

1884. పిండివంటలు చేయువాడు: అపూపికుడు, కాందవికుడు, భక్ష్యకారుడు.

1885. వంటకత్తె: పాచకురాలు, పూటకూ ళ్ళమ్మ, బోనకత్తె, బోనముకత్తె, వంటలక్క.

1886. భోజనము: అంధస్సు, అన్నము, అభ్యవహరణము, అబ్యవహారము, అరగింత, ఆరోగ(గి)ణము, ఆశము, ఓగి(వి)రము, ఓదనము, ఓమటి, ఓరెము, ఓయి(వి)రము, కడి, కబళము, కశిపువు, కుడుపు, కూడు, కూరము, గడోలము, గర్భము, గారిత్రము, గుడేరము, జేమనము, జగ్గి, దీదివి, దోమటి, ధాకము, నిఘసము, నేమము, పబ్బము. పరిత్రము, పసదనము, పసాదము, పసాపాటు, పాజము, పార్వతి, పితువు, ప్రేతి, బుత్తి, బువ్వ, బువ్వము, బోన(నా)ము, భక్తము, భరణము, భిక్ష, భిస్స, భుక్తి, భుజ్యువు, మెతు(దు)కు, రసనము, రాధస్సు, లేపనము, లేపము, లేహము, వాజజము, విందు, విఘనము, సత్కారము, సాదము, సాపాటు, సూనృత, సొజ్జె.

1887. విందు: ఆమతింపు, ఆమెత, ఆరగింపు, పాలకూడు, భుజాభోజనము, సంతర్పణ, సంభోజనము, సంభోజని, హారిబువ్వము.

1888. పంక్తిభోజనము: చాపకూడు, పంక్తికుడుపు, పొత్తుగుడుపు, బంతికూడు, బంతిభోజనము, బువ్వంపుబంతి, సజగ్గి.

1889. వడ్డించు (స.క్రి): పెట్టు, మార్చు, వంచు.

1890. తిండిపోతు: అగ్రభుక్కు, అగ్రభుజుడు, అద్మరుడు, అద్యూనుడు, అబూతికాడు, ఆశిత, ఉదురపిశాచుడు, ఉదరసర్వసుడు, ఘస్మరుడు, తిండికాడు, తిండిపంద, చిండీడు, పాత్రేబహుళుడు, పిచండకుడు, ప్రాశకుడు, బ్రహ్వాశి, బోరెంపోతు, భక్షకుడు, భాక్షుడు, మేతకాడు, మేతరి, మేతరీడు, మ్రింగనగొండి.

1891. తేరతిండికాడు: దూబఅతిండి, పరపిండరతడు, పరపిండాదుడు, పరాన్నభోజీ, బోగుబడి.

1892. కుక్షింబరి: ఆత్మంబరి, ఉరదంభరి, ఉదరంభరుడు, ఉదరపోషకుడు, ఔదరికుడు, కుక్షింభరుడు.

1893. మెతుకు: ఇలి, పులాకము, భక్తసిక్థము, మెదుకు, రెల్ల, సిక్థము.

1894. ముద్ద: అడ, అడపం, కబళము, కరుడు, పిండలి, పిడుచ.

1895. చలిది: ఉషితము, కల్యవర్తము, చలికూడు, చద్ది, చల్ది, పర్యుషితము, ప్రాతర్భోజనము, వ్యుషితము, శీతాన్నము.

1896. సంగటి: తోప, పిండికూడు, సంకటి.

1897. గంజి: అంగులిషంగ, అంబకళము, అంబలి, అన్నరసము, ఆచామము, ఆరనాళము, ఉష్ణిక, కలి, కాంజికము, కాట, కాడి, కూడునీరు, జావ, నిస్రావము, పక్వారి, మండము, యావగుల్య, యవాగువు, యవామ్లజము, విలేపి, విలేపిక, విలేప్యము, వెలవ, శ్రాణ, శ్రోణ.

1898. గంజినీళ్ళు: చిట్టుడుకునీళ్లు, పొంగునీళ్లు, మార్ధరసము.

1899. మాడన్నము: చిమిడిక, భిస్సట, లగడ.

1900. ఎంగిలి కూడు: ఎంగిలి మెతుకులు, భుక్తశేషము, విఘసము.

1901. కడుగునీళ్లు: అభిఘుతము, ఆరనాళకము, ఆరనాళము, ఉన్నాహము, కలి, కాంచికము, కాంజి, కాంజిక, కాంజికము, కుంజలము, కుండగోళకము, కుండగోళము, కుడితి, కూటినీళ్లు, కూరాడు, తండురీనము, తరవాణి, ధాన్యామ్లము, పులికడుగు, పులిగంజి, పుల్లనీళ్ళు, సౌవీరకము, సౌవీరము, స్రోతోద్భవము.

1902. చిత్రాన్నము: కలవంటకము, గుజ్జనోగిరము, పలియోర, పులిహోర, పులుసన్నము.

1903. పెరుగన్నము: దధ్యోదనము.

1904. పులగము: కృసరము.

1905. పాయసము: అమృతాన్నము, క్షీరాన్నము, క్షీరేయి, తిరుకణామదువు, తిరువీసము, పాలకూడు, పాలయోరము, పాస(సె)ము.

1906. సేమ్యా: ఇడి, సేవియా, సేవ, సేవె.

1907. అటుకులు: అడుకు(గు)లు, చిపిటములు, పృథుకము.

1908. పేలాలు: ఖడికలు, ఖాజికము, పరివారకము, పరివారము, ప్రేబ్రాలు, ప్రేజలు, లాజలు.

1909. బొరుగులు: బొరువులు, బొరులు, ధాన, మరమరాలు.

1910. వడియము: గరివడెము, పక్కు, పిష్టపూరము, వటకము, వత్త, వరుగు.

1911. కుడుము: ఉండ్రకము, ఉండ్రము, ఉబ్బుకుడుము, మోదకము.

1912. ఇడ్లీ: ఇడ్డలి, ఇడ్డెన, వాసెనకుడుము.

1913. పిండివంట: అపూపము, అప్పచ్చి, తినుబండము, పప్ప, పిష్టకము, పూపము.

1914. అరిసె: అతిరసము, అపము, నిప్పటి(ట్టు), పూర్ణకోశము.

1915. ఓలిగ: అంగరొల్లె, ఒబ్బట్లు, చర్పటి, పోళీ, పోళిగ(క).

1916. కజ్జికాయ: కజా(జ్జా)యము, కజ్జ, కజ్జ(జ్జె)ము, కర్జకాయ.

1917. బూరె: తైతిలము, బూరియ, మండెగ.

1918. లడ్డు: లట్వము, లడ్డుకము, లడ్డువము, లడ్వము.

1919. వడ: గారె, పిష్టచక్రము.

1920. పెరుగువడ: అమవడ, తైరువడ, దధివడ, మోరుండ.

1921. పిండి: అభ్యుష్యము, పిష్టము.

1922. పేలపిండి: కరంభము, చూర్ణకము, జరబు, సక్తువు, సత్తు.

1923. సున్నిపిండి: చమసి, పెసలపిండి.

1924. గానుగపిండి: తెలకపిండి, పిణ్యాకము.

1925. గోధుమపిండి: సమిత, సైధము.

1926. నువ్వుపిండి: పలలము.

1927. చలిమిడి: గుడపిష్టము, చలివిడి, చిమ్మరి(లి).

1928. పండేరము: పండేరము, పణ్ణెరము, పణ్యారము.

1929. జంతిక: చక్కిలము, జంతికచుట్లు, యంత్ర పాతితము, శష్కులి, సంయావము, సారెసత్తులు.

1930. దోసె: అట్టు, చాపట్టు, దోషకము, దోసియ.

1931. గుగ్గిళ్లు: అభ్యు(భ్యూ)షము, అపక్వము, పొళి.

1932. నంజుడు: ఉపదంశము, కలగల్పు, కూర, నంజు, వ్యంజనము.

1933. ఊరుగాయ: అవదంశము, ఆవకాయ, ఉపదంశము, ఉప్పుకాయ.

1934. పచ్చడి: ఊరుబిండి, గుజ్జు, చట్నీ, తొక్కు, బజ్జి, సవ్యంజనము.

1935. పప్పు: సూదము, సూపము, పప్పుకట్టు, యూషము.

1936. కూరాకు: ఆకుకూర, శాకము, హరితకము.

1937. పులుసుకూర: కలుసుగూర, పాచనము, పుల్లగూర.

1938. తాలింపు: అభిఘారము, తాళి(లి)దము, తిరుగబోత, పోపు, భర్జనము, భృష్టి, మూదరింపు, వేపుడు.

1939. తాలించు (స.క్రి): తాలబోయు, తిరుగబోయు, పొగచు, పొగపు, పొనటు, పొరటు, సాతాలించు.

1940. భక్ష్యవిశేషాలు: అంగపూవియ, ఇంచి మంచి, ఇడికుడక, ఉక్కిలి, ఊంతప్పము, ఉప్పుటుండలు, ఔగు, కడియపుటట్టు, కడియము, కమ్మనెడ, కరిజ, కిచిడీ, కిచ్చడి, గంగనురుగులు, గిజ్జు, గురుగు, గూళ్లాపిడలు, చంద్రకాంతము, చంద్రఖండము, తెలిపరిగె, దూదిమడుగు, ద్రబ్బెడ, నవనీతంపుఘుటికలు, నీరువత్తిగలు, నీరొట్టు, నూటిడి, నౌజు, పడిద(దె)ము, పాలకాయ, పాలగారె, పుడుకులు, పులిడ, పులిబొంగరము, పూసకజ్జము, పేణీ, పొదివిళంగాయ, బజ్జి, బరిడెగవ్వ, బిరంజి, బెడద, బొణిగ, మంటకము మండెగ, మణత, మణుగుబువ్వ, మణుగుబూలు, మినుపపోక, మీగడతెర, రసావళి, రొట్టె(ట్టియ), లాగు, వీసెలు, వెన్నపడిదము, వెన్నపాలకాయ, వెన్నప్పము, వెన్నమెఱుగు, వెన్నయుండ, వేశ(స)వారము, సంతర్పణము, సడికుడక, సుకియ.

1941. మాంసము: అమిషము, అస్రజము, ఆమిషము, ఈరువు, ఉద్ధసము, ఎలచి, కండ, కలిమము, కవుచు, కాశ్యపము, కీనము, కీలాలజము, కూర, కౌచు, క్రవ్యము, చియ్య, జంగలము, తరసము, దొబ్బ, నంజర, నంజుడు, నడుదింపు, పలము, పలలము, పిశితము,

పెరసు, పొల, పొలసు, బుక్కము, రక్తభవము, వృక్క, వృక్య, శుక్తము, శుష్కలము.

1942. గొడ్డుమాంసము: పెద్దపొల.

1943. వేపుడు మాంసము: చుస్తము.

1944. కఱకుట్లు: కఱుకుట్లు, కఱ్ఱికుట్లు, శూలాకృతము, శూల్యము.

1945. మాంసాహారి: శాష్కులుడు.

1946. తాంబూలము: తము(మ్ము)లము, తమ్మ, ముఖభూషణము, వక్కాకు, విడియ, విడియము, విడె(డ్డె)ము, విడ్యము, వీటి, వీటిక, వీడె, వీడె(డియ)ము, వీడ్యము.

1947. తమలపాకు: ఆకు, తెల్లనాకు, నాగవల్లి(ల్లీ)దళము, ఫణాధరవల్లిదళము, వెలియాకు.

1948. వక్క: అడ, చికినము, చికిని, పూగము, పోక, పోఢము, వీతి, సిగినాలు.

1949. పోకచెక్కలు: నెలవత్తి, పూగబాగములు, పోకసలుకు, బాగాలు.

1950. కవిరి: అద్భుతసారము, కాచువడియము, కైరవడి, ఖదిర సారము, ఖాదిరము, ఖాదిరి, ఘుటిక.

1951. అడపము: ఉపహస్తిక, కరతిత్తి, తాంబూలకరండము, పదరము, బాగాలపెట్టె, ఫరువకము, వక్కాకుతిత్తి, వట్రము, వీటికాపేటి, సంబళిక, సంబెళ, స్థగి, స్థగిక, హడపము.

1952. అడపకాడు: తాంబూలకరండవాహి, వాగ్గులికుడు.

1953. తమ్మపడిగము: కంపె, కలాచి, కళాంజి, కళాచిక, కాళాంజి, ఖటకటాహకము, చర్వితపాత్రము, తమ్మతసుకు, తమ్మతొట్టి, నభము, పట్టకము, పడిగ, పడిగము, పతద్గ్రహము, పూగపీఠము, ప్రతిగ్ర(గ్రా)హము, ప్రోంతము.

1954. మద్యము: అభ్రేయము, ఆసవము, కల్య, కల్యము, కశ్యము, కాదంబరము, కాదంబరి, కాపిశాయనము, కాలిక, కాశ్యము, కుకభము, కోపు, కైతికికము, గంధవతి, గంధమాదని, గంధోత్తమ, చొక్కనీరు, తీక్ష్ణతైలము, దేవసృష్ట, దేహల, పక్వరసము, పరిప్లుత, పరిస్రుత, పరిస్రుత్తు, పానము, ప్రసన్న, ప్రియము, మదిర, మదురువు, మధువు, మధ్వాసవము, మధ్విజ, మార్ధ్వి, మాధవి, మాధవకము, మాధురి, మార్ద్వీకము, మేదకము, మైరేయము, యవసురము, వరుణాత్మజ, వారుణి, శీధువు, శుండ, ఫాడబము, సంధిజము, సంధిల, సరకము, సారాయము, సారాయి, సీత, సీధువు, సుప్రతిభ, సురభి, స్వాదురస, హంసోదకము, హాల, హాలిప్రియ, హారహూరము, హేల, హేలహాలి.

1955. సోమరసము: సుక్రతువు, సూరము, సోమము.

1956. సోమపానము: నిషేవణము.

1957. సోమపీథి: సోమపుడు.

1958. కల్లు: అరిష్టము, ఇర, కటమాలిని, కలు, కారోత్తమము, కారోత్తరము, తప్పనీళ్లు, తాళ(ల)కి, తాళగర్భము, దైత్య, మధూళి, వెఱ్ఱినీళ్లు, సుర, సౌరికము.

1959. పానశాల: అపానము, పానగోష్ఠిక, మదస్థానము.

1960. మద్యపానము: చక్రయాగము, మండలార్చనము, మధుసేవ.

1961. త్రాగుబోతు: పానశౌరుడు, పాయి, లొట్టిముచ్చు, సురాపుడు, సురాసువు.

1962. మద్యముఅమ్మువాడు: కబ్బలి, కబ్బలివాడు, ధ్వజవంతుడు, ధ్వజి, ధ్వజుడు, పణుడు, పానుడు, మండహారకుడు, శుండకుడు, శుండారుడు, శౌండి, శౌండికుడు, సౌరికుడు.

1963. గంజాయి: అభిని, అహిఫేనము, ఆఫీనము, అపూకము, కలంజము, గంజ, నల్లమందు, ఫణిఫేనము, బంగి, బంగు, భంగ.

1964. గంజాయిగొట్టము: చిలుము, చిల్లము.

1965. బంగిత్రాగువాడు: బంగిముచ్చు.

1966. మత్తు: కైపు, దిమ్మ, దుద్దు, నిషా, మంపు, మత్తా, మదము, మదురువు, మస్తు, మైకము, మైద(దు), మ్రబ్బు, లాహిరి, సమ్మాదము, సోలము.

1967. మత్తిల్లు (అ.క్రి): మంపుగొను, మత్తుగొను, మత్తెక్కు, మదటగొను, సొగయు.

1968. మత్తుపొడి: చొక్కు, చొక్కుపొడి, మత్తు, మైదు.

1969. మత్తెక్కినవాడు: క్షీబుడు, దిమ్మరి, దిమ్మరీడు, మదట, శౌండుడు.

1970. వంటసంబారము: ఉపస్కరణము, ఉపస్క(స్కా)రము, వేశ(స)వారము, సంబారము.

1971. బియ్యము: చేరుళ్లు(డులు), తండులము, దంగుళ్లు, ధాన్యసారము, ప్రాయి, ప్రాలు, బియము, బీయము.

1972. వెదుర బియ్యము: వంశతండులము, వైణవము.

1973. నానబియ్యము: నానబ్రాలు.

1974. నూకలు: పూనూక, ముక్కులు, శంబూకము.

1975. నఱుకు బియ్యము: ననుబ్రాయి, నన్బ్రాయి, లాజ.

1976. నివ్వరిధాన్యము: నివ్వరి, నివ్వరి ప్రాలు, నివ్వరి బియ్యము, నీవరి, నీవారతండులము, నీవారము.

1977. రాగులు: కృష్ణిక, చోళ్లు, తమిద, తవి(వ్వి)ద.

1978. పప్పులు: దాలి, బేడలు, విదలము.

1979. నానపప్పు: పణ్యారము.

1980. వేపుడుపప్పు: మండపప్పు.

1981. పెసరపప్పు: వడపప్పు.

1982. పెసలు: ఖండీరము, ముద్గము, పచ్చపెసలు, పీతముద్గము.

1983. నువ్వులు: కాకరుహము, చూళికము, జర్తిలము, తిలలు, తెలికలు, నూగు(వు)లు.

1984. పొల్లు నువ్వులు: తిలపింజము, తిలపేజము.

1985. ఆవాలు: అబలు, అసురి, కృష్ణిక, క్షుతాభి జననము, తుంతుభము, తీక్ష్ణకము, తుందుభము, రక్షోఘ్నము, రాజసర్షపము, సర్షపము, సాసువులు.

1986. గసాలు: గసగస(సా)లు.

1987. జిలకఱ్ఱ: ఉపకుంచిక, కణ, జిల్కఱ, జీరకము, జీరణము, జీరము, జీలకఱ్ఱ, బ్రహ్మకుశ, మోచాటము.

1988. దనియాలు: కొత్తిమిరి విత్తులు, ధనికము, ధనీయకము, ధాన, ధాన్యాకము.

1989. మిరియము: ఉషణము, ఊషణము, కఫారి, కృష్ణము, కోలకము, ధార్మపత్తనము, మరి(రీ)చము, యవసప్రియము, వరిష్టము, వెల్లజము, శ్యామ.

1990. వాము: ఓమము, కారవి, ఖరాశ్వ, తీక్ష్ణగంధ, దీపకము, దీప్యము, యవాని, లోచమస్తకము.

1991. జీడిపప్పు: అగ్రబీజము, జీడిమామిడిపప్పు, ముంతమామిడిపప్పు.

1992. ఇంగువ: జాతుకము, దారదము, పిణ్యాకము, బాహ్లికము, బిల్లము, రమరధ్వని, రమఠము, రామఠము, శూలద్విషము, సహస్రవేది, హింగువ.

1993. పటికబెల్లము: ఇసుకపులకండము, కండచక్కెర, కండ, కలకండ, ఖండశర్కర, పులకండము, మత్స్యండి(ది), మత్స్యందిక.

1994. బెల్లము: అమృతరసాజము, గడోలము, గుడము, చెఱకడము, ద్రువజము.

1995. చక్కెర: ఖండవికారము, జామోజా, తెలుగు, నవాతు, పంచదార, పందార, బాలుకాత్మికా, మాధవి, మీనాండి, యువాషము, శర్కర, సితము, సుసికత.

1996. నూనె: చమురు, తైలము, నూనియ, ప్లక్షి మ్రక్షణము.

16. ఆరోగ్యం, రోగం, వివిధ రోగాలు...

1997. ఆరోగ్యము: అనామయము, అనుత్కము, ఉత్పాలి, తిన్నదనము, తిమ్మ, తిమ్మన, నైరుధ్యము, బాగు, లాఘవము, వార్తము, సస, సుఖము, సుస్థము, సుస్థత, స్వస్థత, స్వాస్థ్యము.

1998. ఆరోగ్యవంతుడు: ఉల్లాఘుడు, చంగుడు, నిరామయుడు.

1999. రోగము: అంగజము, అంహతి, అనారోగ్యము, అనార్జవము, అపాటవము,

అభ్యమనము, అస్వస్థము, ఆకల్యము, ఆతంకము, ఆమము, ఆమయము, ఉపతప్త, కాయిలా, కాశు(సు)వు, జబ్బు, జడ్డు, జాడ్యము, తెగు(వు)లు, దవము, దేహక్షయము, దోషికము, ధూక, ధూమము, నలత, నలి, నలకవ, నొవ్వి, నొవ్వు, భంగము, మాచలము, మృత్యుభృత్యము, యక్ష్మ, యక్ష్మము, రుక్కు, రుగ్మము, రుజ, వికరము, వేల, వ్యాధి, శరీరజము, సుస్తీ, స్తనయిత్నువు, స్పర్శము, హొత్నువు.

2000. రోగి: అనారోగ్యవంతుడు, అపటువు, అభ్యమితుడు, అభ్యాంతుడు, అస్వస్థుడు, ఆతురుడు, ఆమయావి, ఉష్ణకుడు, జబ్బుమనిషి, తెగు(వు)లుగొంటు, నొప్పిగుంటి, నోవరి, మంచముపట్టు, రుగ్ణుడు, వ్యాధిగ్రస్థుడు, వ్యాధితుడు, వ్యాధిపీడితుడు.

2001. జ్వరము: గాలివేత, జూర్తి, జొరము, పులకరము, విసూరిత, వేకి.

2002. వరుసజ్వరము: ఆహికము, తాకుడువేకి, పాళీజ్వరము, వంతుజ్వరము.

2003. సన్నిపాత జ్వరము: జన్ని, సంధికము, సన్నిపాతము.

2004. కామెర్లు: కామాల, కామెర, పసరికలు.

2005. తలనొప్పి: తలయేరు, తలేరు, శిరోభారము, శిరోవ్యధ, శీర్షకోశము.

2006. ఒంటితలనెప్పి: ఒంటితలయేరు, ఒరుదలేరు, పార్శ్వపునొప్పి, సన్నపుదలయేరు.

2007. పడిసెము: ఇగ(వ)ము, ఇవక, ఇవతాళింపు, ఈము, చలిమిరి, చలువ, చలువడి, జలదోషము, జలుబు, తనుపు, నాసాస్రావము, పీనసము, ప్రతిశ్య, ప్రతిశ్యాయము, మాయువు, రొంప, శీతలము, శైత్యము, సీతి.

2008. తుమ్ము: క్షవధువు, క్షవము, క్షుతము, క్షుతి, ఛిక్క, విక్షావము, హంజి.

2009. ముక్కుబెదరు: అల్లిముక్కు, ఇల్లిముక్కు.

2010. దగ్గు: ఉక్క(క్కి)స, కాసము, క్షవధువు, దగ్గు, విక్షాపము.

2011. కోరింతదగ్గు: కక్కాయ(యి)దగ్గు, కక్కుడగ్గు, కోరిశదగ్గు.

2012. శ్వాసరోగము: ఉబ్బసము, గస, రొప్పు, వగరము, వగరు, తగర్పు.

2013. క్షయ: అంగజ్వరము, అఱుగు(వు)దెవులు, అఱుదెవులు, ఎండుతెవులు, నృపామయము, బలాశ(స)ము, యక్ష్మము, రాజయక్ష్మము, రోగరాజము, శోషము.

2014. కఫము: కళ్లె(ళ్లియ), క్లేదకము, కేటము, గళ్ల, తెమడ, త్రేగు(వు)డు, శ్లేష్మము.

2015. కఫరోగి: కఫి, శ్లేష్మణు(లు)డు.

2016. కంఠరోగము: గండమాల, గళగండము.

2017. ఊపిరికుట్టు: యౌకము, సంతమకము.

2018. ఎక్కిళ్ళు: ఎక్కిలి, ప్రాణంతి, వెక్కిళ్లు, హిక్క, హిక్కిక, హిక్కితము, హృల్లాసము, హొక్క.

2019. జీర్ణము: అఱుగుదల, జీర్తి, పుటపాకము.

2020. అజీర్ణము: అగ్నిమాంద్యము, అజీర్తి, అఱకము, అఱకువు, అట్టె(ట్టియ)ము.

2021. త్రేపు: ఉద్గారము, తేన్పు(నుపు).

2022. త్రేచు (అ.క్రి): ఉద్గారించు, త్రేంచు, త్రేన్చు.

2023. ఉదరవ్యాధి: ఆమశూలము, వాగడుపు.

2024. పిత్తు: అపానవాయువు, ప్రద్దువు.

2025. వాంతి: అలంబుషము, ఉద్గారము, ఓకర, ఓకరింత, ఓకిలి, ఓకిలింత, క్రక్కు, చరిది, చర్దము, ఛర్ది, డోకు, ప్రచ్ఛర్దిక, లేఖనము, వమధువు, వమనము, వమి, సముద్గరణము.

2026. రక్తవమనము: రక్తఛ్ఛర్ది.

2027. క్రక్కు (అ.క్రి): ఒలికించు, ఓక(కి)లించు, కక్కు, క్రాయు, డోకు, వాంతిచేయు.

2028. విరేచనము: అతిసారము, అమాతిసారము, కాశిసంకటము, గ్రహణి, పాచ(స)నము, ప్రవాహనము, ప్రవాహిక, బేది, భేదము, సారణము. స్కందనము.

2029. కలరా: మరిడివ్యాధి, మహామారి, వాంతిభేది, విషూచి, విషూచిక.

2030. వాపు: ఉబ్బు, ఉలుపు, ఊదు,

శోథము, శోఫ, శోఫము, శ్వయథువు, శ్వయనము, శ్వయము.

2031. శోఫరోగి: ఉలుపడు, ఉలుపి.

2032. గాయము: ఆస్రావము, కడి, క్షతము, క్షతి, గంటి, గాతి, ఘాతము, దెబ్బ, వప్ప్ర, వ్యధము, పేతి.

2033. కుఱుపు: అరుస్సు, ఈర్మము, క్షణితువు, గుల్ల, పాకము, పుండు, పోటికము, మండిలూటి, మోద, లాడి, వ్రణము.

2034. రాచకుఱుపు: జంతికపుండు, రాచపుండు, రాజవ్రణము, సెలకుఱుపు, సెలపుండు.

2035. చీము: పూయము, ప్రసితము, రసి, రసిక, స్వేదనము.

2036. బుడిపి: కంతి, కణితి, కదుము, కిణము, గాద, గాదము, దద్దు, దద్దురు, దద్రువు, బుడప, బుడ్పి, బొడిపి, బొప్పి.

2037. మొటిమ: అవగండము, బొటిమ.

2038. పులిపిరి: కేమము, పులిపిరికాయ, పులిపులి, పులిపులికాయ, పుల్పిరి.

2039. బొబ్బ: గుల్ల, పిటకము, పొక్కు, పొక్కుడు, విస్ఫోటము.

2040. తీట: కండువు, కండూతి, కండూయ, కచ్ఛువు, కసి, కసిమిరి, ఖర్జువు, గాడు, గజ్జి, గుల, జిల, తీంట్రము, తీవిరము, దురద, దూల, నవ్వ, నస, నసిమిరి, పామ, పామము, విచ్చరిక, సుకండువు.

2041. తేటకుఱుపు: చిడుము.

2042. గజ్జిరోగి: దూలపోతు, పామనడు.

2043. దద్రురోగము: అణె(ణియ), చక్రకము.

2044. దద్రురోగి: దద్రుముడు.

2045. పొడ: కిలాసము, చిరుగుడు, పద్మము, పుంగుడు, మంగు, మంగుడు, మచ్చ, మాగు, సిధ్మము, సిధ్మల, సిబ్బె(బ్బియ)ము, సోబె.

2046. బొల్లి: చర్మచిత్రకము.

2047. పొడవ్యాధిగ్రస్తుడు: కిలాసి, సిధ్మలుడు.

2048. కుష్ఠవ్యాధి: ఉలుము, కుష్ఠము, కుష్ఠు, కోఠము, చర్మదళము, చర్మదూషిక, తెన్ను, పులుము, పెద్దరోగము, పొడదామర, రాజభద్రకము, రుక్కు, శిపివిష్టము, శ్విత్రము, సిధ్మము.

2049. కుష్ఠరోగి: ఉలుముడు, కుష్ఠి, కుష్ఠితుడు, శిపివిష్టుడు, శ్విత్రి.

2050. పాండురోగము: జరఠము, పాండువు.

2051. స్ఫోటకము: అమ్మతల్లి, అమ్మవారు, పాటకము, పోటకము, మశూచి.

2052. బోదకాలు: ఏనుగుకాలు, పుట్టకాలు, బూరకాలు, వల్మీకపాదము, వల్మీకము, శ్లీపదము.

2053. పక్షవాతము: అంగభంగము.

2054. మధుమేహము: అతిమూత్రము, ఇక్షుమేహము, క్షౌద్రమేహము, ప్రమీఢము, మూత్రరోగము.

2055. మలమూత్రబంధము: ఆనాహము, ఇరువాయికట్టు, ఉదావర్తము, నిబంధము.

2056. మలబంధము: ఆమవాతము, మలబద్ధకము, విట్సంగము, విడ్గ్రహము, విరేచనబంధము.

2057. మూత్రబంధము: అశ్మరి, నీరుకట్టు, వాతవస్తి.

2058. మూర్ఛ: అపస్మారము, అపస్మృతి, అరచా(సా)వు, అవశ, కాకితీపు, కాకిసొమ్మ, కాకిసోమాలు, చొక్కు, ప్రతిఘము, బవిళి, భ్రమరి, భూతవిక్రియ, మఱపు, మైకము, మోహనము, సన్నిపాతనిద్ర, సమ్మోహము, సేద, సొమ్మ, సొరుగు, సొలపు, సొలిమిడి, సోమ, సోలుదనము.

2059. మూర్ఛిల్లు (అ.క్రి): అత్తమిల్లు, అదమఱచు, కొఱవోవు, చొలయు, బాళితాకు, బాహిరపోవు, బిమ్మిటిపోవు, మూర్ఛపోవు, వ్రాలు, సొగయు, సొమ్మగొను, సొమ్మబోవు, సొమ్మలువోవు, సొమ్మసిలు(ల్లు), సొరుగు, సొరుగువోవు, సొలయు, స్మృతితప్పు, స్రుక్కు.

2060. తెప్పరిల్లు (అ.క్రి): కోలుకొను, తెప్ప(ప్పి)ఱు, తెప్పిర్లు, తెలియు, తెలివిగొను, తేటలుపెట్టు, తేఱు, తేఱుకొను, సేకరించు, సేదదేఱు.

2061. మూర్ఛితుడు: అలపీనుగు, మూర్ఛాలుడు.

2062. మూర్ఛరోగి: అపస్మారి.

2063. వాతరోగము: కిరుదెస, వాతధూడ.

2064. వాతరోగి: వాతకి.

2065. పైత్యము: పిత్తము, భ్రాజకము.

2066. నేత్రరోగములు: అధిమాంసము, అయిర, ఐర, కంటిపువ్వు, శుక్లము, కలక, చత్వరము, చీపి, పిచ్చటము, పిష్టకము, మ్రంద, రక్తరాజి, లింగనాశము, శుక్లార్మము.

2067. వరిబీజము: వృషణవ్యాధి.

2068. సుఖరోగము: అంకుతెవులు.

2069. వైద్యము: ఉపక్రమము, చికిత్స, ప్రతికర్మము, ప్రతిక్రియ, విఱుగుడు, వెజ్జరికము.

2070. వైద్యశాల: ఆరోగ్యశాల, ఆసుపత్రి, దవాఖాన.

2071. వైద్యుడు: అగదంకారుడు, ఆయుర్వేది, ఓషధీధరుడు, చికిత్సకుడు, జీవదుడు, జైవాతృకుడు, దోషజ్ఞుడు, ప్రాణదుడు, భిషక్కు, భిషజుడు, రోగహారి, వరదుడు, విధి, వెజ్జు, సంచికట్టు.

2072. విషము: అమృతము, అహిఫేనము, కలాకులవము, కలాకూటము, క్ష్వేడ(ళ)ము, గరదము, గరము, గరళము, ఛందము, జాంగులవము, ధూలకము, నంజు, నాభి, నిదము, పాషాణము, బ్రహ్మఘోషము, మందు, మధురము, రసనము, రసము, రసాయనము, విసము, శంకువు, శ్రీ, సంకరము, హాహలము, హోహలము, హోహాలము,

2073. విషవైద్యము: జాంగ(గు)లి.

2074. విషవైద్యుడు: గారడీడు, గారుడికుడు, జాంగ(గు)లికుడు, జాంగులి, తాంత్రికుడు.

2075. మందు: అగదము, ఆయుర్ద్రవ్యము, ఔషధము, జాయువు, భిషగ్జితము, భేషజము, భైషజ(జ్య)ము, రోగఘ్నము, సాధనము.

2076. మాత్ర: ఉండ, గుటి(డి)క, గుడేరము, గులిక, గులియ, మోటకము.

2077. ఓషధి: పైరు, మందాకు, మూలిక.

2078. వాత: చూడు, డాగు.

2079. ఇంగిలీకము: ఇంగిలికము, రంజకము, రంజనము, రక్తపారదము, హింగులువు, హింగుళము, హింగుళి.

2080. గంధకము: గంధపాషాణము, గందమోదనము, గంధాశ్మము, శుల్వారి, సుగంధము.

2081. గోరోజనము: ఇత్క్కాల, కాంచని, కాంచనీయ, గోరజము, గోరోచనము, చందనీయ, పింగ, మంగళ్య, రోచనము, వందనీయ, వంద్య, వరవర్ణిని, శుభ, శోభ, శోభన.

2082. సొంటి: ఇంద్రభేషజము, ఉషణము, కఫారి, చాంద్రకము, మహౌషదము, విశ్వభేషజము, శుంఠి, శుర్యము, శౌంఠి.

2083. మర్లుమందు: పెట్టుమందు, మొగసిరి, వశ్యౌషధము.

2084. మర్లుమందుపెట్టు వ్యక్తి: మందులమారి, మందులాడి.

2085. సంజీవని: వందని, సంజీవకరణి, సంజీవనౌషధి.

2086. జీవగఱ్ఱ: జీవనౌషదము, జీవాతువు, బ్రతుకుమందు.

2087. వికలాంగుడు: అంగవికలుడు, అంగహీనుడు, అనాకారి, అపోగండుడు, అనటీటుడు, అటవి, అవిటివాడు, ఒప్పర, కుడిపి, కురూపుడు, కొనటి, కొనటివాడు, దొడవ, పోగండుడు.

2088. అంగహీనమగు (అ.క్రి): రూపటు.

2089. కుంటివాడు: కునిష్ఠి, ఖోడుడు, పంగువు, పీఠగుడు, పీఠసర్పుడు, శ్లోణుడు, స్రాముడు.

2090. దొడ్డికాళ్ళవాడు: పంగటికాళ్లవాడు, పగతజానకుడు, ప్రజ్ఞువు, కొంకకాళ్లవాడు, ఊర్ధ్వజ్ఞువు.

2091. గ్రుడ్డి: అంధత్వము, అంధ్యము.

2092. గ్రుడ్డివాడు: అంధకుడు, అంధుడు, అంధీభూతుడు, కన్నవిటి, చీకు, దివ్యచక్షువు, ప్రజ్ఞాచక్షువు.

2093. పుట్టుగ్రుడ్డి: జనుషాంధుడు, జాత్యంధుడు, పుట్టుచీకు.

2094. ఒంటికన్నువాడు: ఏకాక్షి, కాణుడు.

2095. గూను: గూను, పొటుడు.

2096. గూనివాడు: కుబ్జుడు, గూని, గూను, పొటడు.

2097. చెవుడు: క్ష్వేడము, చెవుడ్పా (డుపా)టు, పెద్దవిన్నపము, బధిరత్వము, భాధిర్యము.

2098. చెవిటివాడు: ఏడుడు, కణ్వుడు, పెద్దవిన్నపమువాడు, ఖదిరుడు, లవిటి, శ్రుతి వర్జితుడు.

2099. చెవిటిమూగవాడు: అనేడమూ కుడు, ఏడమూకుడు,

2100. మూగ: నోరుమెంగ, ముంగ, మూవ.

2101. మూగవాడు: నోరులేనివాడు, మూక వాడు, మూగ.

2102. ముక్కిడి: విఖుడు, విఖ్యుడు, విగ్రుడు, వినసుడు.

2103. బుఱ్ఱముక్కువాడు: ఖురణసుడు.

2104. పేడిముఖమువాడు: మత్కుణుడు.

17. బంధువాచకాలు, కుటుంబం....

2105. కుటుంబము: ఆజవంజము, ఆజవం జసము, ఆజవము, ఇంటిపట్టు, కాపురము, భావము, లోకయాత్ర, నిడిమట్టు, సంసర ణము, సంసారము, సంస్పృతి, సమసారము, సువిద్రితము.

2106. గృహస్థుడు: అతిథేయుడు, ఇంటి కాపు, ఇలుతేడు, కాపు, గురస్తు, గృహపతి, గృహమేధి, గృహస్థు, గృహి, గేస్తు, గేస్తుడు, గేహి, భవనభర్త, భవి, యజమాని, వాస్తవ్యుడు, శాలీనుడు, శ్రేష్ఠాశ్రముడు, సంసారి.

2107. ఇంటిపెద్ద: అయ్యగారు, అరియుడు, ఖామందు, తలమానిసి, దస్మ్కుడు, పెద్ద, యజమాని, యజమానుడు, సేవ్యుడు.

2108. చుట్టము: గాదిలి, నంటు, బందుగు(వు), బందుగు(వు)డు, బంధువు, విందు, సంబంధి, సగంధుడు, సపక్షుడు, స్వజనుడు.

2109. బంధువర్గము: గుంపు, బంధుత.

2110. దూరపు చుట్టము: అందిపొందిన వాడు, అంతపొంతలవాడు.

2111. చుట్టరికము: నెయ్యము, బంధు త్వము, బాంధవ్యము, వరుస, వావి, వియ్యము, వీయము, సంబంధము, సజాత్యము.

2112. తల్లి: అంబ, అప్ప, అమ్మ(మ), అల్ల, జనని, జనయిత్రి, తాయి, ధాత్రి, ప్రజనిక, ప్రసత్వరి, ప్రసవిత్రి, ప్రసువు, ప్రసూతి, మాత, మాతృక, శుశ్రువు, సవిత్రి, సుతిని, సూషణ, సృత్వరి.

2113. సవతితల్లి: మాఱుతల్లి, విమాత.

2114. పెదతల్లి: పెద్దమ్మ.

2115. పినతల్లి: కక్కి, పిన్నమ్మ, పిన్ని,

2116. తండ్రి: అప్ప, అప్పడు, అబ్బ, అబ్బడు, అయ్య, క్షాంతువు, గురువు, జన కుడు, జనయిత, జన్మకారకుడు, జన్మదుడు, జన్యుడు(వు), జియ్య, తండిరి, దేహకరుడు, దేహకర్త, దేహకృత్తు, నాన్న, నాయన, పిత, పితర, పితరుడు, ప్రజాపతి, ప్రసవిత, బీజి, వప్త, వప్రుడు, శరీరకర్త, శాస్త, సుతి, హ్రీకుడు.

2117. పినతండ్రి: చిన్నాయన, చిన్నాన్న, బాబాయి.

2118. పెత్తండ్రి: పెదనాయన, తండ్రిసోద రుడు, పితృవ్యుడు.

2119. తల్లిదండ్రులు: గురులు, జననీజన కులు, పితృయుగము, మాతాపితలు.

2120. అమ్మమ్మ: అవ్వ, మాతామహి.

2121. నాయనమ్మ: అవ్వ, జేజి, పితామహి, పితృప్రసువు, పితృషువు.

2122. తాత: అబ్బ, ఆర్యకుడు, పితా మహుడు (తండ్రితండ్రి), మాతామహుడు (తల్లితండ్రి).

2123. ముత్తవ్వ: ప్రపితామహి (ముత్తా తభార్య), ప్రమాతామహి (మాతామహుని తండ్రిభార్య), ముత్తో.

2124. ముత్తాత: పూర్వపితామహుడు, ప్రపితామహుడు, ప్రమాతామహుడు.

2125. సోదరుడు: ఏకోదరుడు, కేశ టుడు, తోబుట్టినవాడు, భ్రాత, సగర్భుడు, సజాతుడు, సనాభి, సమానోదర్యుడు, సహజ న్ముడు, సహజుడు, సహోదరుడు, సోదర్యుడు, సైదోడు.

2126. అన్న: అగ్రజన్ముడు, అగ్రజుడు,

అగ్రభువు, అగ్రిముడు, అగ్రి(గ్రీ)యుడు, అగ్ర్యుడు, అన, జ్యేష్ఠుడు, పురోజన్ముడు, పూర్వజుడు, పెద్దవాడు.

2127. వదిన: వదినె(నియ), వధూనిక.

2128. సోదరి: తోడబుట్టువు, తోడిచూలు, తోడు, తోబుట్టు, తోబుట్టువు, సకుక్షి, సహజ, సహోదరి, సైదోడు.

2129. అక్క: అగ్రజ, అగ్రభువు, అత్తిక, అప్ప, అవంతి, పూర్వజ.

2130. బావ: (భార్యతోడబుట్టునవాడు) కుంబిలుడు, శ్యాలకుడు, శ్యాలుడు; (సోదరి భర్త): గ్రామహాసకుడు, నశికుడు, భామడు, భావుకుడు; (మేనత్తకొడుకు): పైతృష్వసేత్రీయుడు; (మేనమామ కొడుకు), మాతుల పుత్రకుడు, మాతృలేయుడు.

2131. తమ్ముడు: అనంతరజుడు, అనుజన్ముడు, అనుజాతుడు, అనుజుడు, అనుభ్రాత, అవరజుడు, కనిష్ఠసోదరుడు, కనీయుడు, జఘన్యజుడు, తంబి(బు), తమ్మివాడు, దహరుడు, యవీయసుడు.

2132. చెల్లెలు: అనంతరజ, అనుజ, అనుజాత, అవరజ, ఆడుతోడు, చెలియలు, చెల్లి(ల్లె), జామి, భగిని, యవీయసి, యామి, స్వస.

2133. సవతి చెల్లెలు: వైమాత(త్రి,) వైమాత్రేయి.

2134. భర్త: ఆర్యుడు, ఇంటిమగడు, ఇంటియాతడు, ఈశుడు, ఉద్వోఢ, ఉపయంత, ఒడయుడు, కాంతుడు, క్షేత్రి, గండ, గేస్తు, గేస్తుడు, చిత్తేశుడు, చెల్వుడు, ధవుడు, నర్మకీలుడు, నాథుడు, నేత్రుడు, పతి, పరిణాయకుడు, పరిణేత, పాతి, పురుషుడు, పెన్మి(నిమి)టి, ప్రజుడు, ప్రణయిడు, ప్రతిగ్రహీత, ప్రభువు, ప్రాణదయితుడు, ప్రాణనాథుడు, ప్రాణేశుడు, ప్రియుడు, ప్రేయాంసుడు, భరువు, మగడు, మనువు, యజమానుడు, రతగురువు, రమణుడు, రుచ్యుడు, లేడు, వరుడు, వల్లభుడు, వోఢ, సధ్యంచుడు, సమాప్తాలుడు, సహచరుడు, సహధర్మచారి, సామి, సేక్త, స్వామి.

2135. భార్యావిధేయుడు: భార్యాటికుడు, భార్యలేనివాడు: అజాని, అపత్నీకుడు.

2136. భార్య: అర్ధాంగి, ఆలు, ఇంతి, ఇల్లాపె, ఇల్లాలు, ఇల్లుటాలు, ఉవిద, ఊఢ, ఒడయురాలు, కళత్రము, కల్లాలు, క్రొత్తడి, క్షేత్రము, గాదిలి, గృహమేధిని, గృహిణి, గేస్తురాలు, గేహిని, చామ, జాని, జాయ, దార, దేవేరి, ద్వితీయ, ధర్మభాగిని, నిక్కపుటాలు, నిశాంతనారి, పతిప(వ)త్ని, పత్ని, పరిగృహ్య, పాణిగృహీతి, పాలుషి, పెండ్లా(డ్ల)ము, ప్రాణసము, ప్రాణేశ, ప్రేయసి, ప్రోయాలు, బసాలు, మగనాలు, రమణ, రాణి, రాణివాసము, వధువు, వల్లభ, వశ, శాలిని, సతి, సధర్మచారిణి, సభర్తృక, సహధర్మచరి, సహధర్మచారిణి, సహధర్మిణి, స్వామిని.

2137. మొదటి భార్య: అధ్యూఢ, కృతసాపత్నిక.

2138. సవతి: సప(వ)త్ని, సవతాలు.

2139. దంపతులు: ఆలుమగలు, ఏకాంగులు, జంపతులు, జయాపతులు, భార్యాభర్తలు.

2140. దాంపత్యము: జాంపత్యము, ద్వంద్వభావము.

2141. సంతానము: అపత్యము, చూలి, చూలు, ఛల్లి, జహువు, తోకము, పట్టి, పరంపర, ప్రజాతంతువు, ప్రజాతి, ప్రవరము, బిడ్డపాపలు, సంతతి, సంతు, సవము, సూతి, స్యూతి.

2142. దుస్సంతానము: కదపత్యము.

2143. సంతానహీనము: అనపత్యము, ఆనపత్యము, గొడ్డుతనము, నిస్సంతు.

2144. సంతానహీనుడు: అనపత్యుడు, అప్రజాసుడు, అప్రజుడు.

2145. సంతానవతి: కరవీరి, కుటుంబిని, కృమిల, కొదమరి, జీవసువు, బహుసుత, విజాత.

2146. కొడుకు: అంగజుడు, అంగభవుడు, అంగభువు, అబ్బాయి, అర్భకుడు, ఆత్మజన్ముడు, ఆత్మజుడు, ఆత్మభూతుడు, ఆత్మసంభవుడు, ఉద్వహుడు, ఔరసుడు, కుమారుడు, కొమ(మా)రుడు, క్షేత్రజుడు, జీవనుడు, తనయుడు, తనూజుడు, తనూభవుడు, దేహజుడు, ద్రుహుడు, నందంతుడు, నందనుడు, నందయంతుడు, నందివర్ధనుడు, నకులుడు, నాకుడు, పుత్రుడు, బాలుడు, బిడ్డడు, బొట్టె

(ట్టియ), బొట్టియుడు, ఘగబిడ్డ, మనోజవసుడు, వడువు, శరీరజుడు, సంపరాయుడు, సుతుడు, సూనుడు, స్వచ్ఛందజుడు, స్వజుడు, హార్షయిత్నువు, హృదయజుడు.

2147. కన్యకొడుకు: కానీనుడు, కౌమారికేయుడు, పైతృమత్యుడు.

2148. సవతితల్లి కొడుకు: అన్యమాతృజుడు, వైమాత్రుడు, వైమాత్రేయుడు.

2149. పెంపుడు కొడుకు: పరిష్కందుడు, పరిష్కణ్ణుడు.

2150. ఆడబిడ్డ కొడుకు: నానాంద్రుడు.

2151. తల్లిసోదరి కూతురు: మాతృష్వసేయి, మాతృష్వస్రీయ.

2152. తల్లిసోదరి కొడుకు: మాతృష్వసేయుడు, మాతృష్వస్రీయుడు.

2153. సోదరుని కొడుకు: భ్రాతుష్పుత్రుడు, భ్రాతృజుడు, భ్రాతృపుత్రుడు, భ్రాతృవ్యుడు, భ్రాత్రీయుడు.

2154. కులటకొడుకు: కుండకీటుడు, కుండుడు, కాలటేరుడు, గోళకుడు, గోళుడు, జారజుడు, పలువిత్తు, పాంశ్చలేయుడు, బంధుకుడు, బంధులుడు, బాంధకినేయుడు, బార్బటీరుడు, విజన్ముడు, విజాతుడు.

2155. కొనుక్కున్న కొడుకు: క్రీతుడు.

2156. దాసీపుత్రుడు: కాసా, గర్భదాసుడు, లంపటా.

2157. పరస్త్రీకి పుట్టినవాడు: పారస్త్రైణేయుడు.

2158. దత్తపుత్రుడు: కాండపృష్ఠుడు, కులటుడు, దత్తకుడు, దత్త్రిముడు, పోష్యపుత్రుడు, పోష్యసుతుడు.

2159. కోడలు: జామి, వధువు, స్నుష.

2160. కోడరికము: కోటరము, కోటరి(టి)కము, కోట్రము, కోడంట్రము, కోడంట్రికము.

2161. కూతురు: అంగజ, ఆడు(డ) బిడ్డ, ఆత్మజ, ఆత్మజన్మ, ఆత్మభూత, ఆత్మసంభవ, ఆత్మోద్భవ, ఉద్వహ, కన్య(న్నియ),కుమారి, కూతు, కొమ(మా)రిత, కొమరి, కొమార్త(ర్తె), కొమిరె, ఝుల, తనయ, తను(నూ)భవ, తనూజ, దారిక, దుహిత, దేహజ, ధీత, నందంతి, నందన, నందిని, నానా, పుత్రి, పుత్రిక, బిడ్డ(డ), బొట్టె(ట్టియ), మాలిక, మేపుట్టువు, వశ, సుత, సూన, సూనువు, స్వజ.

2162. సవతితల్లి కూతురు: అన్యోదరి, వైమాత్ర(త్రి), వైమాత్రేయి.

2163. అల్లుడు: అల్లుకు(గు)ట్టు, అల్లువాడు, అళియ, జామాత, ప్రజాపతి, వరుడు, విట్పతి, వివాహ్యుడు.

2164. ఇల్లరికము: ఇలటము, ఇల్లంట్రము, ఇల, ఇల్లటము.

2165. ఇల్లటపల్లుడు: ఇల్లరుకాడు.

2166. మనుమడు (కొడుకు కొడుకు): నప్త, పట్టిపట్టి, పౌత్రుడు; (కూతురు కొడుకు): హిత్రుడు, నప్త, పట్టిపట్టి.

2167. మనుమరాలు (కొడుకు కూతురు): నప్త్రి, పట్టిపట్టి, పౌత్రి, పౌత్రురాలు; (కూతురు కూతురు): దౌహిత్రి, పట్టిపట్టి.

2168. మునిమనుమడు: ప్రతినప్త, ప్రనప్త, ప్రపౌత్రుడు, ముమ్మనుమడు, (దౌహిత్రుని కొడుకు) దౌహిత్రాయణుడు, (ప్రపౌత్రుని యొక్క ప్రపౌత్రుడు) కల్పనుడు.

2169. అత్త: (భార్యతల్లి) వరవత్సల, శ్వశ్రువు, సాధి; (భర్తతల్లి) శ్వశ్రువు, సాధి; (మేనత్త) పితృష్వ (మేనమామ భార్య) మాతుల, మాతులాని, మాతులి.

2170. మామ: (భర్త/భార్యతండ్రి) పూజ్యుడు, శ్వశురుడు.

2171. మేనమామ: మాతులుడు, మాతృకేశటుడు, మామకుడు, రిక్థహారి.

2172. వియ్యంకుడు: వియ్యము, వీరకాడు, సంబంధి.

2173. వియ్యపురాలు: వియ్యంకురాలు, వియ్యపుసాని, వీయపురాలు, వీరకత్తియ.

2174. మఱది: (తోబుట్టినవాడు) దేవరుడు, దేవలకుడు, దేవలుడు నకూబారుడు, నాగరుడు. శ్వశుర్యుడు; (భార్యతమ్ముడు) బావమఱది.

2175. మఱదలు: (భార్యచెల్లెలు) కేళికుంచిక, యంత్రిణి, సాలిక, శ్యాలకి, శ్యాలి, స్యాలిక, హాలి.

2176. మేనల్లుడు: జామియుడు, భాగినేయుడు, యామేయుడు, స్వసేయుడు, స్వస్త్రీయుడు, స్వస్రేయుడు.

2177. మేనకోడలు: స్వస్రీయ, స్వస్రేయి.

2178. తోడల్లుడు: జగిలెకాడు, జగిలెడు, షడ్డకుడు, సడ్డకుడు.

2179. తోడికోడలు: ఏరాలు, యాత.

2180. ఆడబిడ్డ: ఆడపడుచు, నంద, నందిత, నందిని, ననం(నాం)ద, ననందిని.

2181. జ్ఞాతి: అశంకుడు, ఉదవాపుడు, దాయ, దాయాది, పాలిచుట్టము, పాలివాడు, రిక్థగ్రాహుడు, రిక్థహారి, సకులుడు, సగోత్రుడు, సపిండుడు, సమాంశహారి, స్వజనుడు.

2182. భాగస్థుడు: అంశభుక్కు, అంశలుడు, అంశి, పాలికాపు, భాగస్వామి, సంవిభాగి, సంసృష్టి.

2183. పొరుగువాడు: ప్రతివాసి, ప్రతివేశవాసి, ప్రతవేశి, ప్రతివేశుడు, ప్రతివేశ్యుడు, ప్రాతివేశికుడు, ప్రాతివేశ్మికుడు, సంస్థుడు, సామీప్యుడు.

2184. ఇరుగు పొరుగు: ఇరువు, ప్రతివేశము, సామంతము.

18. నివాసం

2185. నివాసస్థానము: అంతికము, అధివాసము, అవస్థానము, అవస్థితి, అస్తిత్వము, అటపట్టు, ఆయతనము, ఇక్క, ఇక్కపట్టు, ఇక్కువ, ఉంకువ, ఉడిదలము, ఉనికి, ఉనికిపట్టు, ఉనుకువ, ఉషితము, కట్టుముట్టు, కాణయాచి, కాణాచి, టెంకిపట్టు, తెంకి, తెంకిపట్టు, నట్టు, నెట్టు, నెలవు, పట్టు, బస, బిడారు, బైసుక, మనికిపట్టు, మన్నెము, విడిది, విడిముట్టు, సంస్థానము, సదస్సు, స్థావరము.

2186. నివసించు (అ.క్రి): అధివసించు, ఉండు, టెంకివెట్టుకొను, నెక్కొను, పొదలు, ప్రతివసించు, వసించు, సంవసించు.

2187. నివాసి: నీవరుడు, నెలవరి, స్థలజ్ఞుడు.

2188. ప్రవాసము: నిర్వాసము, వెలియునికి, ప్రవాసి: దేశాంతరగతుడు, ప్రోషితుడు.

2189. ఊరు: ఉపవసథము, కంథ, కుప్పము, కుపతము, కోటిక, ఖండక, ఖండ్రిక, ఖర్వటము, ఖేటము, గ్రామటిక, గ్రామము, జనపదము, జనాంతము, దేశము, నాటుపురము, నాడు, నివసథము, నీవృతము, నీవృత్తు, పరివసథము, పల్లి, పల్లె(ల్లియ), పల్లెటూరు, పాళెము, ప్రూడి, ప్రతివసదము, సంవసథము, సద్వసథము.

2190. గ్రామముఖము: హట్టము.

2191. గ్రామ్యమధ్య ప్రదేశము: బ్రహ్మస్థలి.

2192. ఊరిబయలు: మెల్ల.

2193. బోయపల్లె: గూడెము, పక్కణము, వేటపల్లె, శబరాలయము.

2194. పేట: ఉపనగరము, ఉపపురము, గృహ్యా, పెంట, వాడ, శాఖానగరము.

2195. పట్టణము: నగరము, నిగమము, నెలవీడు, పట్నము, పడుసర, పత్తనము, పుటభేదనము, పుటభేదము, పురము, పురి, ప్రోలు, బస్తీ, వీటిపట్టు, వీడు, స్థానకము, స్థానీయము.

2196. వీధి: తెరువు, వాటిక, వాడకట్టు, సందు.

2197. నాలుగు వీధుల కూడలి: చతుష్పదము, చదుకము, చవువీధి, చౌవీధి, శృంగాటకము, శృంగాటము.

2198. పూటకూటిండ్ల వీధి: అక్కలవాడ, అక్కవాడ.

2199. రాజమార్గము: ఉక్కళము, ఘంటాపథము, దండమాథము, దండుబాట, పెందెరువు, పెద్దవీధి, మహాపథము, మేవీధి, రచ్చ, రథ్య, రాస్తా, విశిఖ, శ్రీపథము.

2200. వనము: కాంతారము, కుటపము, కుసుమాకరము, తోట, తోపు, వృక్షవాటిక.

2201. ఉద్యానవనము: అపవనము, ఆక్రీడము, ఆటతోట, ఆర(రె)ము, ఆరామము, ఉద్యానము, ఉపవనము, ఎలదోట, కేళీవనము, క్రీడావనము, నందనము, నిష్కుటము, ప్రమదావనము, వాటి, వాటిక, శృంగారవనము, సింగారపుదోట.

2202. కృతకాద్రి: ఆటతిప్ప, క్రీడాపర్వతము, చేతగట్టు.

2203. ఇల్లు: అగారము, అవసథము,

అవి, ఆయతనము, ఆలయము, ఆవసథము, ఆవాసము, ఇక్క, ఇరవు, ఇలు ఉత్థానము, ఉదవసితము, ఓకము, ఓవరి, కంజారము, కాననము, కూటము, కొంప, కోశము, క్షయము, గయము, గివము, గీము, గృహము, గేహము, ఛదిస్సు, ఛాయ, తిరుమాళిగ, దీమము, ధత్రము, ధామము, ధిష్ణ్యము, నికాయ(య్య)ము, నికేతనము, నిలయము, నివసతి, నివసనము, నివాసము, నివేశనము, నివేశము, నిశాంతము, నీకాయ్యము, నీకేతనము, పర్పము, ప్రతిశ్రయము, ప్రస్త్యము, బంగళా, బవంతి, భవనము, మందిరము, మాళిగ, లొంప, లోగ(గి)లి, వరూథము, వసతి, వాసన, వాసము, వాస్తువు, వీడు, వేశము, వేశ్మము, శాల, సంవాసము, సంస్త్యాయము, సత్త్రిము, సదనము, సద్మము, సమాశ్రయము, సముపవేశనము, సాల.

2204. స్వగృహము: స్వభువు.

2205. అయినిల్లు: నట్టిల్లు.

2206. భూగృహము: నేలమాళిగ, నేలమాలె(ళియ.)

2207. బోడిమిద్దె: దద్దడ(ళ)ము.

2208. బాడుగ: అద్దె(ద్దియ), అవక్రయము, కిరాయి, భాటకము.

2209. పునాది: అడుగుమట్టు, అస్తిభారము, కడగాలు, గుణాతము, గుణావర్తము, గునాదరము, పుట్టు, మూలబంధము.

2210. కట్టడము: నిర్మాణము, బాగడము.

2211. నిర్మించు (స.క్రి): ఏర్పరించు, కట్టిపెట్టు, కట్టు, గండరించు, తీర్చు, నిలుపు, పన్ను, పమ్ము , పూను, పోయు, వినిర్మించు, సృజించు.

2212. గోడ: ఇడుపు, కుడ్యము, దిండు, పక్షము, భిత్తి, భిత్తిక, సాలము.

2213. మట్టిగోడ: కరగోడ, కోరడి.

2214. లోపల ఎముకలుపెట్టి కట్టినగోడ: ఏడు(డూ)కము.

2215. ఇటికి: ఇట్టిక, ఇష్టక.

2216. సున్నము: చూర్ణము, ఛుర, సుధ.

2217. సున్నము కాల్చువాడు: చూర్ణకారుడు.

2218. గార: గచ్చు, పాలగచ్చు, పాలగార, మణిగాసనము, రవకారము, సోద.

2219. సిమెంటు: సంధెబంధము.

2220. వాకిలి: కడప, గవను, గుమ్మము, దర్వాజా, దారము, దిడ్డి, దువారము, దేహళి(లి), ద్వారము, నిర్యూహము, ప్రతీహారము, బలజము, మొగము, వారము, వెంట, సంచరము, సరబడి.

2221. తలుపు: అరర(ళ)ము, అరరి, అలారము, కవాటము, పలుగాడి.

2222. తలవాకిలి: తలదువారము, తలసాల, దోరణము, బహిర్ద్వారము, మొగలివాకిలి.

2223. తలవాకిలితలుపు: బోర్తలుపు.

2224. తడిక: అంతికలు, తడక, దడి, సల.

2225. గడెమాను: అర్గళము, అర్గళి, అర్గళిక, అర్గళము, ఆర్గళి, గడె(డియ), ఘటిక, ద్వారయంత్రము, మొక్కరము, వితండము, విష్కంభము.

2226. గొళ్ళెము: చిలుకు.

2227. తాళము: కప్పుతాళము, ద్వారయంత్రము, పోల, బీగము, బీగముద్ర.

2228. తాళపుచెవి: అంకుటము, ఉద్ఘాటనము, ఉద్ఘాటము, కుంచిక, కూచిక, తాళయంత్రము, ప్రతితాళి, బీగము చెవి, బీగముచేయి, సాధారణి, సావి.

2229. చిలుక కొయ్య: వడి, సాలారము.

2230. కిటికి: గంధవహోయనము, గవాక్షము, జాలకము, జాలము, మూషము, వాతాయనము, సోర్ణ(రణ)గండ్లు, సోర్ణ(రణ)ము.

2231. అటక: అటు(ట్టు)క, అట్టడి, అట్టుగ(వ), గడిసె(సియ).

2232. కప్పు: కలటము, కుటంకము, కుటలము, చాలము, ఛదిస్సు, పటలము, పిటము, పెడ(ణ)క.

2233. అచ్ఛాదనము: ఆవరణము, పన్నాగము, బందు, సంఛాదిక, స్థగనము.

2234. పెంకు: ఓడుబిల్ల, పెంచిక, పెంచు, పెరక.

2235. చూరు: నీవ్రము, మొగడు, వలభి, వెలిసె.

2236. ముంజూరు: కొడిగ(గె), కోణిగ(గె), బలికము, వలీకము, వాచూరు.

2237. మెట్లు: తంతె(తియ)లు, తాప, తాపరము, పంకారము, పట్టభంగము, పడికట్టు, పావంచ, పావటీలు, మెటి(ట్టి)క, మేలుకట్టు, సారవ, సోపా(ప)నము.

2238. స్తంభము: కంబము, కుంద, కూచము, గుంజ, నిట్ట, ని(ట్రా(ట్టరా)డు, పాదిక, మొక(క్క)రము, మొగరాడు, రాడు, స్థూణ.

2239. గుంజ: గూటము.

2240. దూలము: కడయెత్తు, బారపట్టె.

2241. నిడుపాటి దూలము: బారుదూలము.

2242. కుటీరము: అకుటిక్క, అకుటిల్లు, ఉటజము, పర్ణకుటిక, పర్ణశాల, పర్ణోటజము.

2243. గుడిసె: ఇల(లు)వరము, ఇలారము, కుటము, కుటి, కుటిక, కుట్టిమము, కొట్టము, పల్లి, పాక.

2244. మేడ: ఉపకారిక, ఉపకార్య, ఉప్పరిగ(గె), కుటాగారము, నగరు, పృష్ఠవాస్తువు, ప్రాసాదము, భవనము, మాడి, మాడుగు(వు), మాళె, మాళిగ, మేలిల్లి, మేలుమచ్చు, సౌధాసము, సౌధము, హర్మికము, హర్మ్యము.

2245. చంద్రశాల: చూల, ప్రాసాదప్రస్తరము, వలభి, శిరోగృహము, సజ్జ.

2246. డాబా: మాడువిల్లు, పడుదల, బోడిమిద్దె.

2247. గది: అలిందము, ఆలిందము, ఎడసాల, మేడమీదిగది, అట్టడి, అట్టము.

2248. లోగది: అపవరకము, ఓవరి, గర్భాగారము, ప్రఘా(ఘ)ణము.

2249. వంటగది: అడసాల, కుసిని, బానసము, మహానసము, రసవతి, వంటయిల్లు, వంటసాల, సువారపుటిల్లు, సూదశాల.

2250. తొట్టికట్టు: అంకణము, కక్ష్య, కక్ష్యాంతరము, లోపరి.

2251. పడుకటిల్లు: నిశాగృహము, పడకిల్లు, పాన్పుటిల్లు, భోగగృహము, వాసగృహము, వాసాగారము, శయనగృహము, శయ్యాగృహము, సజ్జిక.

2252. చాప: కటము, కటాసనము, కిలింజకము, కిలింజము, చంచ, చదర, చదిరిక, చర్మకశము, వానము.

2253. మంచము: అరప, కంక(గ)టి, ఖట్టిక, ఖట్వ, పడక, పర్యంకము, పలంగు, పలకము, పాన్పు, మంచకము, సంది.

2254. మంచముకోడు: మంచముకాలు.

2255. మంచములరకాలు: కుక్కిమంచము, కుక్కి, చప్పరమంచము, పందిరిమంచము, ఊగుమంచము, చలమంచము, తూగుమంచము, పట్టెమంచము, పట్టికామంచము, రవమంచము, సకినలమంచము, నులకమంచము, నులకశయ్య.

2256. పఱుపు: అయత్తి, ఆస్తరము, ఒత్తు, చాపకట్టు, తడిప(బ)ము, తడిమము, తలివము, తల్పము, పడక, పర్య(రియ)ంకము, పాన్పు(నుపు), ప్రస్తరణము, ప్రస్తారము, బిచాణము, బిచానా, మెత్త, లేపు, శయము, శయ్య, సంస్తరము, సెజ్జ.

2257. హంసతూలికా తల్పము: అంచగఱిపాన్పు, అండజంబుపాన్పు, అండజశయ్య.

2258. దిండు: ఆపేయము, అసిగండము, ఉపధానము, కీచుబిల్ల, కీచుబుఱ్ఱ, ఖరాలికము, గండువు, తలయంపి, తలాడ, తలాపి, తల్గ(లగ)డ, తల్లపి.

2259. ఒఱగుదిండు: అపాశ్రయము, అనుడుబిల్ల, ఒఱగు, ఒఱగుబిల్ల, గభోళి, చక్రగండువు, ప్రగ్రీవము, బటువు, బటువుబిల్ల, బాలిశము, బాలీసు, బిల్ల, బిల్లబటువు, లోడు, సురమాలి.

2260. దోమతెర: మశహరి, శతుష్కి.

2261. ఊయల: అందోళము, ఉయ్యా(యా)ల, ఉయ్యే(యే)ల, ఉయ్య(య్యె)ల, జంపాల, జోలె(లియ), డోల(లి), తొట్టె(ట్టియ), తొట్టెల, తొట్ల(ట్లె), దోల(లి), లాలి, హిందోలకము, హిందోలము.

2262. ఊగు (అ.క్రి): అల్లాడు, ఆందోళించు, ఉరియాడు, ఉల్లటల్లు(టలూ)గు, ఉఱ్ఱూతలూగు, ఊగాడు, ఊగులాడు, ఊటా(డా)డు, ఊవాడు, ఊపు, జవ్వాడు, తూగాడు, తూగు.

2263. ఊచు (స.క్రి): ఊగించు, ఊపు, ఘోటించు, దోర్చు.

2264. పొయ్యి: అంతిక, అధిశ్రయణి, అశ్మంతకము, ఉద్ధానము, ఉధ్మానము, గాడి, చుల్లా, చుల్లి, ఘుల్లి, త్రంపి, దాలి, పొక్కలి, ప్రొయి(య్యి)మూలకారిక.

2265. కుంపటి: అంగారధానిక, అంగార ధామి, అంగారపాత్ర, అంగారశకటి, అంగారి, అంగారిక(త), అంగారిణి, కప్పర, కమ(మ్మ) టము, పుష్పకము, బంగల, ముర్ముణి, వయ్యంది, హసంతి, హసపంతిక, హసత్తు, హసని.

2266. కుమ్ము: ఉముకనిప్పు, కుకూ లము, తుషాగ్ని, తూషానలము, పొట్టునిప్పు, ముర్మురము.

2267. వంటచెఱకు: అట్టము, అలాజ్యము, ఇంధనము, ఇధ్మము, ఏధము, కట్టె, చిదుగు పుల్ల, వంటకట్టెలు, వేలిమికట్టె, శుష్కము, సమింధనము, సమిధ, సుకాష్ఠము.

2268. కుండ/కుండరకాలు: ఉఖ, కరీ రము, కలశము, కుంభకము, కుంభము, కుంభి, కుటము, కున్ననము, కొడుము, గరగ, ఘటము, తోడి, దాక, నినాహ్యము, నిపము, పంటి, పనటి, పరటి, పాత్రము, ప్రన్య, బందడ(ల)ము, బాండువ, బుంగ, బూరె, భాండము, మఱువ, లోవి, సరవ.

2269. అవిటికుండ: ఓటికుండ, బోలె.

2270. వంటకుండ: కుండము, పిఠరము, పిఠరి, బానసము, లోవి, లోహండి, వెసల, స్థాలి.

2271. మూకుడు: ఉడంచనము, కూర్మపృ ష్ఠము, దట్లా, దడ్డెము, దబ్బడము, దిబ్బడము, పిధానము, బట్లె, మలక, మూత, లోహిక, వర్ధ మానకము, వర్ధమానము, శరావము, సిబ్బి, సూత్రిక.

2272. కడవ: ఘటి, దుత్త, నీరుమోపరి, బాన, బుంగ, శూన.

2273. ముంత: చుళు(ళు)కము, నంద, మణికము, లొట్టి, సరావము.

2274. కల్లుముంత: లొట్టి, సాక.

2275. చట్టి: అంబరీషము, అటిక, దాక.

2276. సానిక: మల్లము, మల్లె, సానేయి, సానేయిక.

2277. పిడత: గురిగి, గుఱియ, గురుగు.

2278. కాగు: అలంజ(జు)రము, కటాహము, కర్పరము, గాబు, కొప్పెర, కొప్పెర, గోలెము, తొట్టి, నీళ్ళచివది, పవ్వ, బాన, రంజణ(ణి).

2279. తరికుండ: కలశి(సి), గర్గరి, తరికడవ, మంథనఘటి, మంథ(ధి)ని.

2280. అండా: కటాహము, కళాయి, గంగాలము, హండ(డి), హండిక.

2281. పాత్రవిశేషాలు: అమత్రము, ఋచీ(జీ)షము, ఒడ్డిక, కుడుక, కుప్పె, గుండకము, గుండిగ, గోకర్ణము, చెరవము, చేద, డబ్బర, డేక్సా(కిసా), తక్కలి, తట్ట, తప్పేల, తబుకు, తళిగ, తపెల, దోహని, పాత్ర, బాండలి, బాణలి, బాన, బిందె, లప్ప, శుఘరుకము, సంగెడ.

2282. మూత: అపిధానము, కుప్పె, గడము, దబ్బుడు, సరావము.

2283. మూయు (స.క్రి): కమ్మిరించు, దబ్బువెట్టు, పెట్టు, మూతపెట్టు, వేయు, వైచు.

2284. మూయించు (స.క్రి): క్రమ్ముకవడు, వేయించు, వ్రేయించు.

2285. పెనము: అగ్నిష్ఠము, కంచుకంటు, కందువు, బాణలి, భ్రాష్ఠము, మంగలము, స్వేదని.

2286. గరిటె: అగప, అటక, కంబి, గంటె, దర్వి, ప్రచరణి, మిర్లి.

2287. తెడ్డు: ఖజ, ఖజము, ఖజాక, చట్టువము, దర్వి, దారుహస్తము, పొన్నటుట్టు, ప్రచోదని.

2288. పానపాత్రము: కోర, గలాసు, గల్వ ర్కము, చషకము, చిప్ప, తంబుగ, బటుది, లోటా, సగ్గెడ.

2289. గిండిచెంబు: ఆలుక, గడుకము, గడువు, గలతి, గలతియ, గళంతిక, గిండి, జారీ, ధారాపాత్ర, భృంగారము.

2290. గిన్నె: అరివాణము, గాజుగిన్నె, సింఘాణము.

2291. ఉగ్గుగిన్నె: గుడక, పార(ల)డ.

2292. తట్ట: తక్కటి, తట్టి, హరివాణము.

2293. తాంబూలపుతట్ట: తబుకు, తాంబాళము, కంచము.

2294. కంచము: కుడిముట్టు, చాకీ, తళి(ళి)గ, తళి(ళి)య, తెలె(లియ), పలక, పళ్లియము, పళ్ళ(ళ్య)ము, పళ్లెరము, పాత్రము, పాళె(ళియ), బోనము, భోజనపాత్రము, మల్ల, సావ, స్థాలము, స్థాలిక.

2295. విస్తరాకు: ఆకు, కుట్టుడాకు, పులియ, పుల్లాకు, పుల్లె(ల్లియ), విస్తరి(ర).

2296. కవ్వము: కరఘర్షణము, కరఘర్షి, కుట(ఠ)రము, ఖజ, ఖజకము, చల్లరాడు, చిలుకుడుగుంజ, తక్రాటము, తరిగంబము, తరిగోల, దండము, దండవిష్కంభము, దధిచారము, మంథ(ధా)నము, మంథదండము, మంథము, మంథరము, వైశాఖము.

2297. కవ్వపుత్రాడు: అకత్రాడు, తరిత్రాడు, త్రిప్పత్రాడు, బంధముత్రాడు, మంథగుణము, మంథరజ్జువు.

2298. చిలుకు (స.క్రి): ఆలోడించు, గిలకొట్టు, గిలకరించు, తరుచు, త్రచ్చు, మథించు, మథియించు.

2299. చావడి: కూటము, చవికె, చవిర, జనాశ్రయము, పడసాల, మండపము, మండపి, మిట్ట, రచ్చ, రచ్చకొట్టము, రచ్చపట్టు, రచ్చయిల్లు, సావిడి.

2300. చుతుశ్శాలము: కొల్లారము, చవుసాల, చుట్టంగొ(కొ)ల్లారు, చుట్టుకొల్లారము, చుట్టుమాలియ, చేటకొల్లారు, చౌవంచ, చౌసాల, దొడ్డికట్టు, నలుసాల సంయమనము.

2301. కొట్టడి: ఉగ్రాణము, కొటారము, కొటారి(రు), కొట్టము, కొట్టరువు, కొట్టు, కోష్ఠము, కోష్ఠాగారము.

2302. పాతర: కణజము, పంటసాల.

2303. మొగసాల: అజారము, ఎకరా, తలచావడి, ముఖశాల, మొగసల, మోస(సా)ల, వసారా, సంవేశిని.

2304. వసారా: తాళువారము, పంచ, పంచపాక, పంచపాళి, పంచాది.

2305. నడవ: అళిం(లిం)దము, పచారము.

2306. ముంగిలి: అంగణము, అంతర్ఘణము, అగ్గడి, అజిరము, ఉత్థానము, చత్వరము, నిస్స(స్సా)రణము, పొదికిలి, ప్రకోష్ఠము, ప్రఘాణము, ప్రాంగణము, మొగవాళము.

2307. మేలుకట్టు: ఉపరి, ఉల్ల(ల్లె)డ, ఉల్ల(ల్లా)భము, ఉల్లోచము, కలువడము, చంద్దువ(వా), చంద్రాతపము, చంద్రోదయము, చాందినీ, మేల్కట్టు, వితానము.

2308. కల్లాపి: కలయంపి, కలాపి, కల్పనము, కల్లాపు, చానపి, పేడనీళ్లు.

2309. అలుకుట: కలవడము, గోముఖము.

2310. ముగ్గు: పరిక, మ్రుగ్గు, రంగవల్లి.

2311. తోరణము: దోరము, తోరము, దోరణ, దోరణము, బిబ్బి.

2312. మకర తోరణము: మకరబిబ్బి, మకరబ్బి, మొసలి తోరణము.

2313. తిన్నె: అంకపాళి, అరుగు, ఆసంది, జగతి, జగి(వి)లె, జగ్గిలె, దిన్నె(న్నియ), ప్రస్కందము, వితర్ది, వితర్దిక, వేది, వేదిక, స్థండిలసీతకము.

2314. పెరడు: దొడ్డి, పెడలు, పెళ్ళు.

2315. మరుగుదొడ్డి: కక్కసు, పాయిఖానా, మఱుగు పెరడు.

2316. పందిరి: కాయమానము, కురాళము, చప్పరము, చప్రము, పందిలి.

2317. పంచపాక: ఒరపాక, దోరపాక, పొదికట్టు.

2318. దీపము: అగ్నిశిఖము, కజ్జల ధ్వజము, గృహమణి, జోతి, దశాకర్షము, దిందు, దిబ్బెము, దివె(వియ), దీవె(వియ), దివ్వ, దివ్వె(వ్వియ), దీపకము, దీపిక, దీమము, దోషాతిలకము, దోషాస్యము, ద్యోత్రము, నయనోత్సవము, నివాళి, పంజాయీ, ప్రదీపము, శీతచంపకము, శీతరమ్యము, స్నేహప్రియము, స్నేహాశయము.

2319. దీపముపట్టువాడు: దీవెలవాడు.

2320. ప్రమిద: పంతె(తియ), ప్రమ్మిద, మల్లకము.

2321. దీపపువత్తి: దశ, దీపవల్లి, వతి, వర్తి.

2322. దీపశిఖ: కొడి, కొడుగురు, దీపకలిక.

2323. దీపపుగూడు: దివ్వె(వె)గూడు, దివ్వెసుడి, దీగూడు.

2324. దీపస్తంభము: చక్రవాటము, తిరువ డికోల, దివె(వియ)కంబము, దివెదారికొమ్ము, దివ్వియకంబము, దీపవృక్షము, దీవియకంబము, శిఖాతరువు, సెమ్మె.

2325. దివ్వటి: ఇలాయి, కంఠనీలకము, కరదివ్వె(వియ), కరదీపము, కరదీపిక, కాగడా, కాలుదివియ, కాష్ఠదీపిక, కోలదివియ, చేదివ్వె(వియ), చేవెలుగు, జుంజము, దివ(వ్వ)టి, దివియకోల, దివ్వి(వ్వె)టీ, దివ్వెకోల, దీవటి, దీటి, దుందుము, నడదివియ, పంజు.

2326. ఉట్టి: ఉగ్గము, ఉద్గ్రాహము, చిక్కము, శిక్య, శిక్యము, సిక్యము.

2327. కుదురు: అధారకుండము,కుంది, కుందె(దియ)న, గడ్డిబొద్దు, చుట్టకుదురు, నెట్టె(ట్టియ)ము, మట్టు.

2328. గంప/బుట్ట: కండోలము, గరిడియ, గూడ, తట్ట, పత్త్రిపుటము, పిటము, పీడ, పుటిక, పుట్టె, బుటిక, బుట్టి, సజ్జ.

2329. గాదె: కంతువు, కణజము, కమిక, కుమ్మి, కుసూలము, కూటు, కృదరము, గరిసె, గాజె, గాదియ, గుమ్మ, పొడ(ణ)క, ష్లక్షి, బొట్ట.

2330. గొడుగు: ఆతపత్రము, ఆతపవారణము, ఆలవట్టము, ఉత్క్యాటము, ఉష్ణవారణము, ఎల్లి, కావారి, ఛత్రము, జనత్ర, తొంగలి, నృపలక్ష్మము, పుటోలజము, ప్రోతోత్సాధనము, మాటు, మూర్ధకర్ణి, సాధృతము, సారంగము.

2331. కామలేని గొడుగు: గిడుగు, జిడుగు.

2332. గొడుగుపట్టువాడు: ఛాయకరుడు.

2333. చీపురుకట్ట: చీకిలి, చీపురు, ఝూటము, తిరుకట్టె, పొరక, మార్జని. శతముఖి, శోధని, సమూహని, సమ్మార్జకము, సమ్మార్జ(ర్జి)ని.

2334. ఊడ్చువాడు: ఖలపువు, బహుకరుడు, సమార్జకుడు.

2335. చెత్త: అవకరము, చెదారము, తుక్కు, తుక్కుడు, పెంట.

2336. చేట: ప్రస్ఫోటనము, ఫలిక, మొరము, శూర్పము, సూర్పము.

2337. చిన్నచేట: మొంటె, మొరిటె.

2338. జల్లెడ: చాలనము, చాలని, తితువు, శతపోనము.

2339. తిరుగలి: అంజి, అవఘట్టము, కణలాభము, ఘరట్టము, జిక్కి, యంత్రపేషణి, యంత్రము, రాగ్రలాయి, విసుర్రాయి.

2340. తొట్టి: ఉపకూపజలాశయము, నిపానము, తొట్టె(ట్టియ), తొట్ల.

2341. పక్షులకేర్పరచిన నీళ్ళతొట్టి: పుణ్యము, శ్రీగ్రహము.

2342. నిచ్చెన: అధిరోహిణి, ఆరోహణము, తాప, నిశ్శ్రేణి.

2343. పెట్టె: కరోటకము, కరోటము, కళాచిక, చందుగు, చిందువ, పదరము, పదరికము, పిట(టా)కము,పెటారి, పేట, పేటి(టీ), పేటిక, పేడ, బదరికము, బొక్కసము, బొక్కిస, బోషాణము, మంజస, మంజూష, మందస, మందసము, సందుకా, సంపుట(టి)క.

2344. పెట్టె విశేషాలు: కలందాము, లక్కపెట్టె, చిత్రపేటిక.

2345. రోకలి: అయోగ్రము, అయోముఖి, కండని, క్షోత్త, ముసలము.

2346. దంచు (స.క్రి): డంచు, దంపు, సడించు.

2347. రోలు: ఉదూఖలము, ఉలూఖలము, కండని, పర్ణసి, శూన.

2348. రుబ్బుగుండు: ఉపల, కల్వపు గుండు, దృషత్పుత్రి, పొత్తరము, పొత్రము, రుబ్బుపొత్రము, శిలాపుత్రకము.

2349. సన్నెకల్లు: గుండ్రాయి, దృషత్తు, నూఱురాయి, పట్టము, పేషణశిల, పేషణి, మెట్టియ, శిలాపట్టకము, శిలాపట్టము, శిలాపుత్రము, శూన, సని(నె)కలు, సనికల్లు, సనె(న్నె), సన్నియ.

2350. మందునూఱెడిరాయి: ఉపల, కల్వ(లువ)ము.

2351. విసనకఱ్ఱ: అలావర్తము, గజకర్ణము, తాళవృత్తము, దవిత్రము, వీజనము, వీవన వ్యజనము, సురంటి, సురటి.

2352. వింజామర: అవచూడకము, ఆలవట్టము, ఔశీరము, కుంచె(చియ),

చమరపుచ్ఛము, చమరము, చామరము, జల్లి, జల్లెడ, తెల్లసవరము, ప్రకీర్ణకము, బాలవ్యజనము, వాలవ్యజనము, వీచోపు, సవరము, సీవిరి, సూరెపాను.

2353. త్రాడు: ఆలానము, ఉద్గ్రాహిణి, ఉద్వాహిని, చేరు, దండిక, దామని, దానము, దామెన ధత్రము, పాణిసర్గ్య, పాశము, బంధము, రజి, రజ్జువు, లవణి, వటము, వటి, శుంభము, శుల్లము, శుల్బము, సన్నహనము, సుష్మము, స్రజ్జు.

2354. ఉగ్గము: ఉద్గాహము, మోకు, వరాటకము, శణసూత్రము.

2355. పగ్గము: ఆబంధము, కంఠపాశము, గుదిత్రాడు, తలుగు, పలాపము, పలుపు, ప్రగ్రహము, యోక్త్రము, యోత్రము, వల్లె.

2356. ముక్కుత్రాడు: నస్య, నాథము.

2357. దారము: అంశువు, ఖాత్రము, తంతు, త్రాడు, పేట, పోగు, పోచ, ప్రోగు, బొందు, ష్ఠధుమము, సరిత్తు, సూత్రము.

2358. ముడి: గంటు, గ్రంధి, చిక్కు, పరువు.

2359. ముడిరకాలు: కుంటెనముడి, కొరికిముడి, చిలుకడ, దూముడి, దూయుముడి.

2360. ముడివేయు (స.క్రి): ముడిగొను, ముడిగొల్పు, ముడిపె(వె)ట్టు, ముడియవేయు, ముడుచు, లంకించు, లంకెవేయు, సూత్రపెట్టు.

2361. కట్టు: ఆలానము, చిక్కు, నాహము, విబంధము, పెన, బంధి, బంధనము, బంధము, లంకె, సంజోక, సంయమనము.

2362. బంధించు (స.క్రి): అపుసేయు, కట్టు, కదియించు, గుదిపెట్టు, నిబంధించు, బిగగట్టు, బిగించు, సంబంధించు, సూత్రించు.

2363. మెలిక: చిక్కు, తాలిక, తిరి, తిరిక, నులు, పిరి, పురి, పెన, మలక, మెలి, మెలిక, మెలుసు.

2364. పెనగొను (అ.క్రి): అల్లుకొను, పిరిగొను, మల్లడించు, మల్లడిగొను, ముడివడు, ముప్పిరిగొను, మెలికొను.

2365. పెనవైచు (స.క్రి): పెనవేయు, మెలిపెట్టు, మెలివేయు, మెలుచు.

2366. సంచి: అసిమి, కంట్ల(టల)ము, గోతా(త)ము, గోనె, జాలె(లియ), జాలె(లియ)ము, జోలె, తిత్తి, బరకము, బాసము, మూత్ర, వంచె, వట్నము, విత్త, సలక, సేవకము.

2367. వరహాలసంచి: జాలె(లియ), జాలె(లియ)ము, వల్లము, వల్లవము, విడియ.

2368. విబూదిసంచి: బొంకణము, బొక్కణము.

2369. దాణాసంచి: బొక్కనియ, బొక్కెన.

2370. తోలుసంచి: ఉదంకము, తడగము, తణగ(గా)ము, తత్తెర, తోస్తానము, పకా(క్కా)లి

2371. సన్యాసుల సంచి: కక(క్క)పాల, కక్షపాల.

2372. మూట: గంటు, చిప్పము, పెటిక, బస్తా, బొక్కిసా, బోరెము, ముడియు, ముడుపు, ముల్లె(ల్లియ).

2373. కావడి: అంసబారము, కావటి, పర్యాహారము, మీవధము, స్కంధాటిక.

2374. కావడిబద్ద: బారయష్టి, విహంగిక, స్కంధచాపము.

2375. కావడి మోయువాడు: కావటివాడు, వీవధికుడు, వైవధికుడు

19. కులం, వంశం, వివిధ కులాలు, వృత్తులు, పనిముట్లు

2376. కులము/తెగ: అనూకము, అన్వయము, అన్వవాయము, అభిజనము, ఆమ్నాయము, కందువ, కుదురు, కొలము, గోత్రము, జాతి, తెగ, త్రప, నిధనము, ప్రవరము, వంగడ(ణ)ము, వంగసము, వంశము, వర్గము, వర్ణము, శాఖ, సంతతి, స్రోతస్సు.

2377. వంశకర్త: కులకరుడు, కూటస్థుడు, కొలముసామి, కొలసామి, గోత్రప్రవరుడు, మూలపురుషుడు.

2378. వంశపారంపర్యము: అనువంశికము, కోవ, తరతరము, పిల్లపిల్లతరము, బిడ్డబిడ్డతరము, స్రోతస్సు.

2379. వంశోద్ధారకుడు: కులతంతువు, వంశవర్ధకుడు.

2380. తరము: తరబడి, పురుషాంతరము.

2381. కులీనుడు: అభిజనవంతుడు, అభిజాతుడు, జాతిమంతుడు, బీజ్యుడు, మహాకులుడు.

2382. కులీనత: అభిజాత్యము, ఇలువడి.

2383. గోత్రము: అపత్యము, వంశము.

2384. ఇరుల: ఇర్ల, యానాది.

2385. ఈడిగ: ఆసుతీవలుడు, ఈంద్ర, కల్యాపాలుడు, గౌండ్ల

2386. ఎఱుకుల: ఎఱుకువాడు, కొఱవంజి.

2387. ఎఱుక: గద్దె, సోదె.

2388. సోదెకత్తె: ఎఱుకత, ఎఱుకసాని, జోగిణి, దైవజ్ఞ, విప్రశ్నిక, వేల్పుసాని, సంచులమించుబోడి, సోదికత్తె, సోదెలసాని.

2389. కంచరి: కంసకారుడు, కాంస్యకారుడు, కారంధమి.

2390. కమ్మరి: కనుమరి, కమ్మరీడు, కరుమలి, కర్మకారుడు, కర్మారుడు, కొటిలికుడు, గుహేరుడు, తాడఘాతుడు, ధ్మకారుడు, లోహకారుడు, లోహఘాతకుడు, లౌహకారుడు, వ్యోకారుడు.

2391. కొలిమి: అంగారధానిక, కమ్మ(మ)టము, కుదురు, వయంది.

2392. కొలిమితిత్తి: చర్మప్రసేవిక, పాణింధమ(య)ము, భస్త్ర, భస్త్రాక, భస్త్రి, భస్త్రిక.

2393. దాకలి: ఉద్ఘనము, డాకలి, డాకల్లు, డాయి, దాగలి, దాదుంగ, దాయి, నిఘాతిక, పట్టెడ.

2394. సుత్తి: అయోఘనము, తాడఘు, ముద్గరము, సంపెట, సమ్మెట.

2395. సలాక: కడ్డి, కమ్మి, గసిక, శలాక, సడాక.

2396. గోరుగల్లు: గోర్గా(రుగొ)ండి, నఖోత్పాటని.

2397. పట్టుకాఱు: కంకముఖము, దంశిక, సంతశిక, సంతిశము, సందంశము, సందంశిక, సుచూటి.

2398. కుమ్మరి: కాకోలుడు, కుంభకారుడు, కుంభి, కులాలుడు, కూటపాలకుడు, ఘటీకారుడు, చక్రజీవకుడు, చాక్రికుడు, భరటుడు, సూకరుడు.

2399. ఆము: అపాకము, ఆవము.

2400. సారె: కులాల చక్రము, చక్రము, దండారము.

2401. సలప: చాటుబల్ల, తట్టుకొయ్య, బల్లకోడు.

2402. క్షత్రియుడు: ద్విజన్ముడు, ద్విజలింగి, ద్విజుడు, బాహుజనుడు, బాహుజుడు, బాహుసంభవుడు, బుజముపుట్టువు. భూపతి, భూశక్రుడు, యాజన్యుడు, యుయుధానుడు, రాచపుట్టువు, రాచవాడు, రాజన్యుడు, రాజబీజి, హంవీరుడు.

2403. క్షత్రియస్త్రీ: క్షత్రియాణి, క్షత్రియ(యి), రాచది.

2404. గాండ్ల: చాక్రికుడు, తిలంతుదుడు, తిలఘాత(తు)కుడు, తెలికవాడు, తెలికి, తైలకారుడు, తైలి, తైలికుడు, ధూసరుడు.

2405. గానుగ: గానిగ, గానుగు, తిలయంత్రము, తైలయంత్రము, పరంజము, రాటనము, రాట్నము.

2406. గొల్లవాడు: అజపుడు, అజాజీవుడు, ఆగవీనుడు, అభీరుడు, ఆలకాపరి, కాటిపాపడు, కిలారి, కీలారి, గవాంపతి, గొల్లడు, గోచారకుడు, గోత్రుడు, గోపకుడు, గోపాలకుడు, గోపాలుడు, గోపుడు, గోసంఖ్యుడు, ఘోషుడు, చారకుడు, దాశార్హుడు, దోగ్ధ, ద్వారపాలకుడు, పశుపాలకుడు, పసిగాపు, పసులకాపరి, పసులవాడు, పిండారుడు, మందకాడు, మహాశూద్రుడు, యాదవుడు, వల్లభుడు, వ్రేడు.

2407. గొల్ల స్త్రీ: గొల్లత, గోపిక, మందప్రోయాలు, మహాశూద్రి, వల్లవాంగన, వల్లవి, వ్రేత(తె).

2408. గొల్లపల్లె: ఘోషము, మంద, వ్రజము, వ్రేపల్లె.

2409. చండాలుడు: అంటరానివాడు, అంతవాసి, అంతావశా(సా)యి, అంత్యజాతివాడు, అంత్యజుడు, అంత్యయోని, అంత్యవసాయి, అంత్యుడు, అవాచ్యుడు, అస్పృశ్యుడు, కటోలుడు, కడవాడు, కీకశుడు, జనంగముడు,

తోచ, తోటి, దివాకీర్తి, దివాచరుడు, దోహరి, నిషాదుడు, పంచముడు, పుల్కసుడు, ప్లవకుడు, ప్లవుడు, బుక్కసుడు, మాల, మాలడు, మాలవాడు, వెలినాడవాడు, వెలివాడు, శ్వపచుడు, శ్వపాకుడు, సురియాళు, సురియాళువు, హరిజనుడు.

2410. చండాల స్త్రీ: కటోలి, కడరాలు, జనంగమి, నిషాది, పాణసి, ప్లవకన్య మాతంగి, మాలది, మాలెత.

2411. చండాలజాతి: అంటరానికులము, అంత్యజాతి, కడజాతి, పాణసి, పేరుకొనగాని కులము.

2412. చాకలి: కర్మకీలకుడు, క్షారకుడు, చాకల, చాకివాడు, చైలధావుడు, జావడి, దేష్ణువు, ధావకుడు, నిర్ణేజకుడు, మడివేలు, మార్జుడు, మెడవాలు, రజకుడు, రేవడు, శౌచేయుడు.

2413. చాకిత: రజక(కి).

2414. ఉతుకు (స.క్రి): ఉదుకు, గుంజు, ఘట్టించు, చలువచేయు, చలువదీర్చు, చలువ పట్టు.

2415. జంగము: ఒడయదేవర, జంగమయ్య, జంగముడు, జంగముదేవర, లింగడు.

2416. జంగమురాలు: జంగెత.

2417. జాలరి: కేవర్తుడు, కైవర్తుడు. గాలవుడు, చెంబడివాడు, ఛోది, జాలకుడు, జాలికుడు, తీవరుడు, తూలి, తూలికాడు, దాశుడు, ధీవరుడు, పట్టపువాడు, బెస్తవాడు, మత్స్యకారుడు, మైనికుడు, వలరాయడు, శాకులికుడు, శాఫరికుడు, హ్రాత్య.

2418. గాలము: ఉన్నాథము, కూటపాశము, కూటబంధము, గాలము, బడి(లి)శము, బడిశి(సె).

2419. వల: ఉరు, ఎత్తెల, ఒసుకు, క్షేపణి, జాల, జాలకము, జాలము, తట్టి, పాతాళి, పాశబంధము, పాశము, పాశ్య, బ్లేష్కము, మృగబంధిని, వగ్గెర, వాగుర, వీతంసము.

2420. వలల రకాలు: అనుకువల, ఎడవల, త్రోపుడువల, దొంకవల, దొడ్డివల, ద్రొబ్బుడుపటము, మకరివల, ములుతారు, మెడవల, సన్నవల, సవదండవల.

2421. తంబళి: తంబలి, తమ్మళి(ళ), దేవలుడు.

2422. దాసరి: కొండదాసరి, కోణం(డం)గి.

2423. దొమ్మర: డోమిణి.

2424. పుచ్చుకకుంటు: కాకుడు, కుంటు పిచ్చుక, పిచ్చుగుంటు, శ్రోణుడు.

2425. బుడబుక్కలు: జాదిలి, డుబుడక్కవాడు, బుడుబుడుక్కవాడు, సాయిల, సావ(వి)లి, సావలీడు.

2426. బోయ: ఆక్షేపకుడు, అపనికుడు, ఉత్కలుడు, ఎఱుకు, కంకుడు, కిరాతుడు, గైరికుడు, చంచుడు, చెంచు, చౌటిగాడు, చోటిగాడు, నిశా(షా)దుడు, పొలమరి, మృగజీవనుడు, మృగయువు, మృగాజీవుడు, మృగాదనుడు, మృగావుడు, లుబ్ధకుడు, వింధ్యుడు, వ్యాధుడు, శబరుడు, శైలాటుడు, శైలికుడు, హారిణికుడు.

2427. బోయెత: కిరాతి, నిషాది.

2428. బ్రాహ్మణకులము: తొలుకులము, బమ్మకులము; బ్రాహ్మణత్వము: బ్రాహ్మ్యము.

2429. బ్రాహ్మణుడు: అగ్నిముఖుడు, అగ్రజన్ముడు, అగ్రభువు, అగ్రవర్ణుడు, అధర్వుడు, అనముడు, అయ్యవా(గా)రు, అర్యుడు, ఇరుబుట్టువు, కుతపుడు, క్షితిసురుడు, గోత్రాముడు, చతుష్పథుడు, జన్నిగట్టు, త్రాటిగట్టు, దృషానుడు, ద్విజన్ముడు, ద్విజముఖ్యుడు, ద్విజాతి, ద్విజుడు, ధరణీసురుడు, ధరాసురుడు, ధృత్వుడు, ధ్వజి, నమోగురువు, నేలజేజే, నేలవేల్పు, పంచాంగమయ్య, పాఱుటయ్య, పాఱుడు, పాఱువాడు, పుడమిదయ్యము, పుడమివేల్పు(లుపు), బమ్మ, బమ్మడు, బాడబుడు, బాపడు, బాపన, బాపనయ్య, బాపనుడు, బొమ్మడు, భూదేవుడు, భూమిదివిజుడు, భూలేఖకుడు, మహీసురుడు, మాని, ముఖజుడు, ముఖసంభవుడు, యయువు, రయిస్థుడు, వక్త్రజుడు, వసుధాగీర్వాణుడు, విప్రుడు, శమీగర్భుడు, సర్వతోముఖుడు, సాత్త్వికుడు, సావిత్రుడు, సునీధుడు, సూత్రకంఠుడు, సౌత్రుడు, సౌమ్యుడు, స్వస్తిముఖుడు, స్వామి.

2430. బ్రాహ్మణస్త్రీ: పాఱుటక్క, పాఱుత, బడబ, బాపత, బాపనమ్మ, బ్రాహ్మణి.

2431. అగ్రహారము: నల్లిల్లు.

2432. పౌరోహిత్యము: పురోధ, పురోధానము.

2433. **పురోహితుడు:** అయ్యవారు, ఒజ్జ, ధాయ్యుడు, నేపుడు, సౌమము, పురోధ, పురోధసుడు, పౌరోహితుడు, వజ్జి, వేలిమియొజ్జ, సూరి, సౌవస్తికుడు, స్థేయుడు.

2434. **భట్రాజు:** ఈడానుడు, కైవారి, క్రిక్క, చదువరి, చారణుడు, పాఠకుడు, ప్రతిసాంధానికుడు, బట్టు(ట్ట), బట్టువాడు, బూతు, భట్టుడు, భట్టువాడు, మగధుడు, మాగధుడు, వంది, వర్ణకుడు, శంస్త, స్తావకుడు, స్తుతిపాఠకుడు, స్తుతువ్రతుడు, స్తోత్రపాఠకుడు, స్వస్తికారుడు, స్వస్తికుడు.

2435. **మంగలి:** అంతవశాయి, అంబష్ఠుడు, కల్పకారుడు కల్పకుడు, కల్పి, కేశచ్ఛిత్తు, కేశచ్ఛిదుడు, క్షురమర్ది, క్షురముండి, క్షురి, క్షౌరికుడు, ఖరాలికుడు, చండిలుడు, చంద్రిలుడు, దివాకీర్తి, నఖకుట్టుడు, నాపితుడు, నాయీబ్రాహ్మణుడు, భాండపుటుడు, మంగి, ముండకుడు, ముండి, శాలాకి, శ్మశ్రువర్ధకుడు.

2436. **క్షవరము:** ఆయుష్కర్మము, క్షురకర్మము, క్షౌరము, తలపని, తోడము, భద్రాకరణము, మంగలిపని, ముండనము, వపనము.

2437. **క్షవరముచేయు (స.క్రి):** కోగు, గొఱుగు, బోడించు.

2438. **మంగలిపొది:** కకపాల, క్షురధానము, క్షురభాండము, ఖరాలికము, భాండి.

2439. **మంగలికత్తి:** క్షురము, క్షురి, క్షురిక.

2440. **చిమ్మట:** కుటిలిక, తండసము.

2441. **మహమ్మదీయుడు:** తురక, తురుష్కుడు, పటాణి, మల్క(లక), ముస్లిము, మెంచ, మ్లేచ్ఛుడు, యవనుడు.

2442. **ముస్లిం స్త్రీ:** బీబీ (బ్బీ).

2443. **మేదరి:** కటకారుడు, దబ్బవాడు, బురుడుడు, వేణులావకుడు.

2444. **రెడ్డి:** కాపు, రట్టగుడి, రట్టడి, రట్టోడి, రడ్డి(డి).

2445. **వడ్రంగి:** అయోగవుడు, కాష్ఠతక్షుడు, కౌటతక్షుడు, చేది, తక్షకుడు, తక్షుడు, త్వష్ట, ధ్వాంక్షుడు, రథకారుడు, వడ్లగి(వి), వడ్లంగి, వడ్లవాడు, వర్ధకి, సూతుడు, స్థపతి.

2446. **వడ్రంగము:** వడ్ర, వడ్రము, వడ్ల.

2447. **ఱంపము:** కదరము, కరగసము, కరపత్రము, క్రకచము, క్రకరము, పత్రదారకము, భాలాంకము.

2448. **చీల:** అణి, కీలము, కీలు, గశికము, గసి, గూటము, జంజడ, పుష్యలము, మేకు, మొల, శంకువు, శల్యము, శివకము, సీల.

2449. **ఉలి:** ఖటము, వృక్షాదనము, శంకుల, సేనము.

2450. **రాళ్లుచెక్కెడి ఉలి:** కాసెయులి, టంకము, పాషాణదారణము, శైలభిత్తి.

2451. **పిడిసాన:** ఆస్ఫోటని, బర(రు)మా, లాస్ఫోటని, వైధనిక, స్ఫోటని.

2452. **బాడిస:** తక్షణి, బాడాసువు, వాశి.

2453. **వైశ్యకులము:** వయిజాతి, వానె, వైజాతి.

2454. **వైశ్యుడు:** అర్యుడు, ఉరుజుడు, ఊరుజుడు, ఊరవ్యుడు, కార్పటికుడు, కిరాటుడు, కోమటి, కోమటీడు, తొడకొడుకు, తొడపుట్టువు, ద్విజన్ముడు, జ్యీజుడు, బచ్చు, బేరి, భూమిస్పృక్కు, భూమిస్పృశుడు, భూస్పృక్కు, భూస్పృశుడు, వార్తావృత్తి, విశుడు, సంపాసారి, సాహు, సెట్టి.

2455. **వైశ్యస్త్రీ:** వానెత.

2456. **శూద్రకులము:** అవరవర్ణము, చతుర్థకులము, నాలవకులము.

2457. **శూద్రుడు:** అంత్యజుడు, అడుగు(వు) పుట్టువు, అబ్రాహ్మణుడు, అవరవర్ణుడు, ఏకజన్ముడు, ఏకజాతి, ఓకుడు, కాపువాడు, కాలిపుట్టువు, గ్రామకూటుడు, జఘన్యజుడు, జఘన్యుడు, దాసుడు, నాలవజాతివాడు, పజ్జుడు, పద్యుడు, పాదజుడు, వృషలుడు.

2458. **శూద్రస్త్రీ:** వృషలి.

2459. **సాలె:** కువిందుడు, జేంద్ర, తంతువాయుడు, తంత్రవాయుడు, దేంద్ర, దేవాంగ, నేతకాడు, నేతరి, పటకారుడు, భరతుడు, మగ్గరి, వాయకుడు, శాలికుడు, సాలీడు, సౌత్రికుడు, స్థవి.

2460. **కదురు:** తంతుకాష్ఠము, తర్కువు, తిక్కడి, సంపాటము.

2461. **నూలు:** తంతువు, పోగు.

2462. **నిడుపునూలు:** పడుగు.

2463. అడ్డనూలు: పేక.

2464. నూలుచుట్ట: కండె(డియ), త్రసరము, పింజిక, సూత్రవేష్టనము.

2465. నేత: అల్లిక, పటకర్మము, పయనము, ప్యూతి.

2466. సుగాలి: బంజారి, లంబాడి.

2467. స్వర్ణకారుడు: అగసాలె, కంసాలి, కమసాలవాడు, కమ్మటీడు, కల్ద, కళాదుడు, కొమ్ముకాడు, తట్రవాడు, నాడింధముడు, పశ్యతోహరుడు, పారసి, బత్తుడు, ముష్టికుడు, రుక్మకారకుడు, విశ్వబ్రాహ్మణుడు, వేకటుడు, వెకటికుడు, సువర్ణకారుడు, సొనా(న్నా)రి, సౌవర్ణికుడు, హేమకారుడు, హేమలుడు, హైర ణ్యకుడు.

2468. ఒరగల్లు: అకషము, టీకము, నికశ(ష)ము.

2469. సానఱాయి: గీటురాయి, చక్రభ్రమము, నికషము, మెరుగుఱాయి, శాణ(న)ము, శాణి, సాన.

2470. పరుసవేది: పరుసము, పర్సవేది, రసవాదము, స్పర్శమణి, స్పర్శవేది.

2471. మూస: కరుగు(వు), క్రోవి, గండ రువు, తైజసావర్తిని, పడియచ్చు, పొయిగారము, బుష, ముష, మూష, శిలాత్మిక.

2472. లక్క: కృమిజ, క్రిమిజ, క్రిమి జాతము, గంధమాదిని, గరాధిక, జతుక, జతువు, ద్రవరస, ద్రుమామయము, పిత్తారి, రక్త, రక్ష, లాక్ష, వరవర్ణిని, ప్రోకువు.

2473. మైనము: క్షౌద్రజము, క్షౌద్రే యము, పుష్కరప్రియము, మాధూచ్ఛిష్టము, మయినము, మైదము, సిక్థకము, సిక్థము.

2474. మొలాము: పట్టు, పూత, బచ్చెన, వరకు.

2475. మెఱుగు: జళుకు, జిడ్డు, జిను(లు)గు, తళుకు, నిగనిగ, నిగారము, నిగ్గు, నైగనిగ్యము, బెళుకు.

2476. పైపైమెఱుగులు: పీకవన్నియలు.

2477. తాపించు (స.క్రి): కదించు, కది యించు, ఖచించు, ఖచియించు, తాపు, పొదుగు.

20.వృత్తులు,వ్యవసాయం, ఇతర వృత్తులు

2478. వృత్తి: అజీవనము, అజీవము, ఉపజీవిక, ఉపాధి, కాయకము, జరుగుబడి, జరుగుబాటు, జీవనము, జీవిక, జీవనో పాధి, జీవనోపాయము, ననుపు, పిండము, పొట్టకూడు, బ్రతుకుతెరువు, సాగుపాటు.

2479. పని: అగవు, ఒంజలి, కజ్జము, కరణము, కరుమము, కర్జము, కర్మము, కర్మువు, కారము, కార్యము, కృత్యము, కెలసము, క్రియ, చక్కటి, చర్య, చెయివు. చెయ్ద(యిద)ము, చెయ్ది(యిది), చేత, చేష్ట, చైవు, జోలి, ప్రయోజనము, విజ్ఞానము, వెంట, వ్యాపారము, వ్యాసంగము, సమారంభము.

2480. చేయు (స.క్రి): అడరించు, మరించు, అలరించు, ఆచరించు, అవర్తించు, ఒనరించు, ఒనర్చు, కావించు, ఘటించు, చక్కబెట్టు, చరించు, చలుపు, చిత్రించు, తనరించు, దిద్దు, నడపు, నిగ్గించు, నిర్వహించు, పన్ను, పరిఘటించు, పరిఢవించు, పఱచు, పఱపు, పాటించు, పొదపెట్టు, పొదలించు, పొనరించు, పొనరుచు, వెలయించు, వేగించు, సమకట్టు, సమాచరించు, సవరించు.

2481.నిర్వహించు (స.క్రి): జరుపు, నడ పించు, నడపు, నిర్వర్తించు, నెఱవేర్చు, పూరగించు, సాగించు, స్పృశించు.

2482. పాటించు (స.క్రి): అవలంబించు, ఆచరించు, చూచు, నడపు, పట్టు.

2483. ప్రయోగించు (స.క్రి): మడపు, నించు, నిగిడించు, నినుచు.

2484. పనిముట్టు: ఉపకరణము, ఎత్తలి, కొఱ(ర)ముట్టు, పరికరము, ముట్టు, యాత్ర, విధానము, సవరణ, సాధనము, సారభాం డము, హేతుకము, హేతువు.

2485. యంత్రము: జంత్ర(తర)ము, బిస.

2486. కార్యకర్త: ఉత్కలుడు, కర్మరుడు, కారయిత. కార్యకాడు, కార్యదక్షుడు, కార్య దర్శి, కార్యశీలుడు, కార్యసాధకుడు, తాళీకుడు, దాళీకుడు, ధురీణుడు, నిర్వర్తకుడు, నిర్వాహ కుడు, నైర్వాహికుడు, పాలమరి, ప్రయోజకుడు,

ుదిసెలి, వితమరి, సంప్రసారుడు.

2487. సేవ: అడియరితనము, అడిమె, అనుగమము, అనువృత్తి, అన్వాసనము, ఆరాధన, ఉడిగము, ఉపచర్య, ఉపచారము, ఉపసత్తి, ఉపసదనము, ఉపస్థానము, ఉపస్థితి, ఉపాసన, ఉపాసనము, ఉపాస్తి, ఉలిగము, ఊడిగ(గె)ము, ఊడె(డియ)ము, ఊళిగము, ఒలగము, కెలసము, కైంకర్యము, కొల్నము, కొలుపు, కొలువు, చాకిరి, తొత్తుటికము, దాసము, దాస్యము, దేవన, దోస్తము, నిషేవణము, నౌకరి, పనిపాటలు, పరిచరము, పరిచర్య, పరిచారము, పరీష్టి, పర్యుపాసనము, పర్యుషణము, పర్యేషణ, ప్రైష్యము, బంటరికము, బడవవాటు, బానిసము, భిక్ష, వరవుడము, వరవుడుపని, వరవుడనము, వరివస్య, వర్పుపని, వేల, శుశ్రూష, శుశ్రూషణము, శ్లాఘ, స్వవృత్తి, సంసేవ, సపర్య, సవరణ, సిసువరకము, పెస, సేవిత.

2488. సేవించు (స.క్రి): ఆరాధించు, ఉపచరించు, ఉపాశ్రయించు, ఉపాసించు, ఓలగించు, కుస్తరించు, కొల్చు(లుచు), తెలచు, పనిగొను, పరిభజించు, భజించు, సంసేవించు.

2489. సేవకుడు: అడియ, అడియడు, అడయరి, అనుచరుడు, అనుచారకుడు, అనుజీవి, అనుయోజ్యుడు, అనుసరుడు, అభిసరుడు, ఆరాధయిత, ఆరాలికుడు, ఆలెకాడు, ఆళులు(బ.వ), ఆసన్నుడు, ఉపజీవకుడు, ఉపజీవి, ఉపసత్త, ఉపస్థాత, ఉపాసకుడు, ఊడిగీడు, ఐకాహికుడు, ఔజు, ఔపస్థానికుడు, ఔపస్థానుడు, కడవాడు, కడారుడు, కరోటుడు, కర్మకరుడు, కింకరుడు, కుర్వాణుడు, కొలువుకాడు, గర్భదాసుడు, గుండడు, గుల్లా(లా)ము, చేటకుడు, చేటుడు, జీతగాడు, డింగరీడు, డింగరుడు, తొత్తు, దత్తి, దాసమయ్య, దాసుడు, దోస్సుడు, నియోగజనుడు, నియోజ్యుడు, నైదేశికుడు, నైర్దిశికుడు, నౌకరు, పడిగాపు, పడిహారి, పనివాడు, పన్న, పరజాతుడు, పరప్రేష్యుడు, పరాచితుడు, పరికర్మి, పరికర్ముడు, పరిచరుడు, పరిచార(రి)కుడు, పరిచారి, పరిచారుడు, పరిజనము, పరిధిస్థుడు, పరిప్రేష్యుడు, పరిష్కం(స్కం)దుడు, పగ్గెధితుడు, పల్లాయనంబువాడు, పారికాపు, పారివాడు, పారుపత్తెగాడు, పాలూకుడు, పోటకుడు, ప్రాత, ప్రేంఖుడు, ప్రేష్యుడు, ప్రైష్యుడు, బంటు, బంటువాడు, బంట్రోతు, బానిస, బానిసీడు, బోడిక, భండిలుడు, భటుడు, భడిలుడు, భాజీ, భావదర్శి, భుజిష్యుడు, భూటుడు, భృతకుడు, భృతుడు, భృత్యుడు, మానిసి, మేటి, మౌలుడు, లెంక, లెంకకాడు, లెంగి, లేక, వంరుడు, వరవుడు, వైతనికుడు, వైనాశికుడు, శుశ్రూషకుడు, శ్లికువు, శ్లిక్యువు, సంశ్రితుడు, సహచారుడు, సాలకరి, సువిదుడు, సేని, సేవిత.

2490. దాసి: అనునాయిక, అయా, ఇంటిపాప, ఊడిగపుగత్తె, కుటహారిక, కొట్టి(ట్ట)కత్తె, కొలువకత్తె, చారిక, చేటి, చేటిక, చేతకత్తె, తొత్తడి, తొత్తు, పనికత్తె, పరిచారిక, పారిక, ప్రేష్య, ప్రైష్య, బడబ(వ), బానిస, భుజిష్య, వరవు, సేవావిలాసిని, సేవిక, హంజ, హంజిక.

2491. చెలికత్తె: అనుగుగత్తె(త్తియ), అలి, గెడకత్తియ, చెలిమికత్తియ, చెలియ, జోటికత్తె(త్తియ), బోటి, బోటికత్తె(త్తియ), బోటికొమ్మ, భుజిష్య, వయస్య(స), వయస్య, సంగడికత్తె, సంగడిచేడియ, సకి, సకియ, సఖి, సవయస్క.

2492. దాది: అంకపాలి(ళి), ఉపమాత, దాదిలి, దాయి, పపువు, మాతృక.

2493. జీతము: అవక్రయము, కూలి, కైజీతము, జీవితము, నాతము, నిర్దేశము, నిర్వేశము, నిష్క్రియము, పరిక్రయము, బరణము, భృతి, విష్టి, వేచ, వేతనము, హస్తసిద్ధి, హోత్రము.

2494. జీతగాడు: భరటుడు, భృతకుడు, భృతుడు, బైతనికుడు, మంబళ(డ)కాడు.

2495. బత్తెము: దినగోరు, దినబత్తెము, దినభృతి, దినభృత్యము, దినరోజు, దైనిక, బత్తా.

2496. దారిబత్తెము: పాథేయము, శంబలము, సంబళ(డ)ము.

2497. ఓడకూలి: అనుతరము, కేవు, తరపణ్యము, తార్యము.

2498. పాలు: అవదోహము, ఊధస్యము, క్షీరము, గోరసము, దుగ్ధము, దోహజము, దోహనయము, దోహము, దోహ్యము, పయస్సు,

పవిత్రము, పాయి, పీథము, పుంసవనము, పృశ్ని, పేయము, పోసనము, బాలసాత్మ్యము, రసోత్తమము, శ్రేష్ఠము, సూమము, సోమజము.

2499. జున్నుపాలు: పంకము, పీయూషము, పేయూషము.

2500. ముఱ్ఱుపాలు: మోరటము.

2501. పాలుపిదుకు (స.క్రి): పాలుపిండు, పాలుపితుకు.

2502. పాలనురుగు: కార్ధరకము, శార్కరము.

2503. జున్ను: కుఱుజు, కూర్చిక.

2504. పెరుగు: తయిరు, తైరు, దధి, దధి బుసము, పిచ్ఛిలము, మంగల్యము, విజిలము, విరళము, శిఖరిణి, శ్రీఘనము, సిగర(రి).

2505. పెరుగు భేదములు: అఘనము, అర్కోఘ్నము, ప్రాగ్రాటము.

2506. మీగడ: మండము, మస్తువు, మింగడ, మీవడ, శరము.

2507. మజ్జిగ: అరిష్టము, ఉదశ్విత్తు, కాలశేయము, ఘలము, ఘోలము, చల్ల, తక్రము, దండాహతము, దధిస్వేదము, భగ్న సంధికము, మథితము, మోరటము, మోపు, రసాయనము.

2508. పులిమజ్జిగ: మెట్టు, మెడుద.

2509. మజ్జిగపులుసు: తిమ్మనము, తేవనము, నిష్ఠానము.

2510. చేమిరి: ఆతంకము, ఆతంచనము, తోడంటు, తోడు, తోడుచల్ల.

2511. పాలవిఱుగుడు: ఆమిక్ష, కూకు, క్షీరశరము, తక్రకూర్చిక, పయస్య.

2512. వెన్న: తక్రసారము, దధిజము, దధిసారము, దధిస్నేహము, నవని, నవనీతకము, నవనీతము, మంథజము, మిసిమి, వెన్నపూస, సరజము, హైయంగనము, హైయంగవీనము, హొమ్యము.

2513. నెయ్యి: అభిఘారము, అఘారము, ఆజ్యము, ఆయుర్ద్రవ్యము, కాంతిదము, ఖజపము, ఘృతము, తనూపము, తేటి, తోయదము, పీథము, వాజము, హవిష్యము, హవిస్సు, హవ్యము, హోమ్యము,

2514. సేద్యము: కమతము, కరిసనము, కర్మ(ర్స)నము, కర్షణము, కిసుక, కృషి, కృష్టి, క్లేషము, జిరాయతి, త్యిట్టు, పొలం పని, వెవసాయము, వ్యవసాయము, సాగుబడి, హలభూతి.

2515. కౌలు: ఇజ(జా)రా, ఇజారా, గుత్త.

2516. రైతు: అదువకాపు, అదేష్టి, అద్దెకాపు, అడుగు(వు)బుట్టువు, అరకాడు, కమతకాడు, కమ(మ్మ)తీడు, కర్షకుడు, కాపు, కార్ష(ర్షి)కుడు, కార్షుడు, కుటుంబి, కృష(షి) కుడు, కృషాణుడు, కృషీవలుడు, క్షేత్రకరుడు, క్షేత్రకృత్తు, క్షేత్రజీవి, క్షేత్రాజీవుడు, క్షేత్రి, గోవికర్తుడు, తలమనిషి, దుక్కిముచ్చు, పంట కాపు, పాలేరు, పొలమరి, పొలముదోకరి, ఫాలుడు, వ్యవసాయదారుడు, వ్యవసాయి, సీరవాహకుడు, సేద్యకాడు, సైరికుడు, హాల జీవి, హాలికుడు, హోలికుడు.

2517. పొలము: అశ్మంతము, ఇడ(ళ), ఇర, క్షేత్రము, గుడ్డము, చేను, జమీను, నట్టు, నేల, పంపు, పన్నస, పుడమి, బలజము, మన్నెము, మాత, రాజిక, వప్రి, వారటము, వేవిలి, శాకినము.

2518. తొలిదుక్కి: ఏరువాక, మున్నరక.

2519. మూడుచాళ్లదున్నినపొలము: త్రిసీత్యము, త్రిహల్యము.

2520. వరిమడి: కయ్య, కేద(దా)రము, క్రయ్య, పాంశు(సు)మర్దనము, మడి, వప్రము, వరిపొలము, సీమ.

2521. ఊటునేల: అనూపము, ఊటనేల, చెమ్మనేల, జవుకునేల.

2522. ఎఱ్ఱనేల: జేగురుమట్టి, తొగరిమన్ను, మంజరి, మణిసిల, మనశ్శిల, మనోగుప్త, మనోహ్వా, మృతా(త్రా)లకము, సురాష్ట్రజము.

2523. చౌటినేల: ఇరిణము, ఈరిణము, ఉప్పళ(ల)ము, ఉప్పునేల, ఉప్పుబఱ్ఱ, ఊసరము, కారపుమన్ను, కారము, చగు(వు)డు, పఱ్ఱ, రుమ.

2524. రేగడి: నల్లరేగడ, రేగ(వ)డ.

2525. మాగాణి: తరి, సంజ, మాగిలి.

2526. మెట్టనేల: మిట్ట, మిఱ్ఱు, మిఱ్ఱు

ాామి, మెండు, మెరక, వెలిగడ, స్థలము,
).

527. బీడుభూమి: కంచెల, కొఅకు(ను), బ్బ, చెలిక, నెత్తము, పాండవబీడు, పొరం ీకు, బంజరు, బిగాడు, బీటినేల, బీడు.

528. మన్ను: అథకి, పారి, మట్టి, ుట్టియ, మను, మిత్తిక, మృత్తిక, మృత్తు, ృత్స, మృత్స్న, మృదిని.

529. మట్టిగడ్డ: అండ, గడ్డ, పిట్ట, పెడ్డ, ెల్ల(ళ), బెత్తిక, బెత్తు, బేటు, మట్టిపెల్ల, ుట్టిబెడ్డ, లోష్టము, లోష్టువు.

2530. దుమ్ము: గుండకము, తువ్వ, ుమాధూళి, దుమారము, దుమ్మరము, ువ్వ, ధూళి, పరాగము, పాంశు(సు)వు, ార్థటము, బుగ్గి, భూపరాగము, మయిల, మేదినీద్రవము, రంభము, రేణువు.

2531. పాదధూళి: పదారము.

2532. గనిమ: కురిమిడి, గట్టు, గెనెము, పరుజ.

2533. నెఱ్ఱి: పగులు, పొక్కిడి, బీట, బీటిక, వంగుడు, వదులుడి, వఱ్ఱె(ఱ్ఱియ).

2534. బొఱియ: ఒడపి, కలుగు, గండి, బిలము, బెలము, బొంద, బొక్క, బొఱక, బొఱ్ఱె, రంధ్రము, లాగ, లొటారము.

2535. మాన్యము: కట్టుబడి, శ్రోత్రియము.

2536. ఎరువు: కరీషము, గత్త, గత్తము, గొబ్బరము, పాంశువు,

2537. ఏతము: అరఘట్టము, ఉద్ఘాట నము, ఏతాము, ఘటీయంత్రము, తలము, పాదవర్తము, బుఱ్ఱతలము, సిడి.

2538. కపిల: మోట.

2539. బొక్కెన: అంబువాహిని, కూపయం త్రఘటి, చేద, బొక్కెనియ, బొక్కాణము, సేకపాత్రము, సేక్త్రము, సేచనము, సేచని.

2540. దోనె: అంబువాహిని, అరిణ, దోని(నె), ద్రుణి, ద్రోణి.

2541. కొడవలి: క్షురప్రము, ఖడ్గికము, దాత్రము, లవిత్రము, లిక్కి, స్తంబఘనము, స్తంబఘ్నము.

2542. గునపము: అభ్రి, అఖనికము, అఖము, అఖరము, అఖానము, కుద్దాలము, ఖనిత్రము, ఖాత్రము, గడారు, గడ్డపాఱ, గుద్దలి, గుద్దాలము, త్రవ్వుకోల, బొరిగ.

2543. త్రవ్వు (స.క్రి): గుద్దలించు, గుద్దలిగొను, త్రవ్వు, త్రవ్వటించు, దిద్దు.

2544. పెల్లగించు (స.క్రి): అగలింతు, అగల్చు, ఉచ్చాటించు, ఉన్మూలించు, కుళ్ళ గించు, కెల్లగించు. కోటరించు, కోరాడు, గ్రుచ్చు, పెకలించు, బుడ్డగించు, మట్టగించు, లోడు, సముత్పాటించు, స్ఫోటించు.

2545. గొట్టము: క్రోవి, నాళము, సానిక.

2546. చిమ్మనగ్రోవి: అనువాసనము, ఉత్తరవస్తి, కొమ్ము, నాళము, పింజనగ్రోలు, పింజనగ్రోవి.

2547. గొడ్డలి: కుఠాటంకము, కుఠా రము, గండ్రగొడ్డలి, చిప్పగొడ్డలి, ద్రుఘణము, పరశ్వథము, పర్శు(రశు)వు, సుధితి, స్వధితి.

2548. జత్తిగె: జడి(డ్డి)గము.

2549. నాగలి: అరక, ఏరు, కలప, కుంత లము, కూటకము, కృంతము, కొండ్రకైదువు, ఖటము, గొడగ, గోకి(కీ)లము, గోదారణము, దుక్కికైదువు, దుక్కివాలు, నాగెలి, నాగేలు, పరీరము, పవీరము, మడక, లాంగలము, లాంగలి., సీకరము, సీరము, సీరాసనము, సీలము, హలము, హలి, హోలము.

2550. మేడితోక: ఈష, ఏడికోల, పిడికోల, మేడి, మేడిసోగ, హలకత్తు.

2551. నాగటికఱ్ఱు: కఱ్ఱు, కృషీ(ష) కము, నిరీషము, పరీరము, పలుగు, ఫాలము, హలముఖము, హలసీరము.

2552. నొగ: కూబరము, యుగంధరము.

2553. పాఱ: ఖనిత్రి, విశిఖ.

2554. మునికోల: కశ, తోత్రము; ప్రాజనము, ముల్లుకట్టె, ముల్లుకఱ్ఱ.

